నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 2 ఫిబ్రవరి 2019 | విజయవాడ
సంపుటి 12 | సంచిక 94
| పేజీలు 12+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : త్రయోదశి రా.9.37, నక్షత్రం. పూర్వాషాఢ రా.12.27, వర్జ్యం ఉ.8.45 నుంచి 10.29 వరకు
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.36 గం; సూర్యాస్తమయం: సా.5.57



ఎలక్షణ బడ్జెట్

రైతన్నకు రొక్కం | పన్ను పరిమితి పెంపు

ఇది బ్యాలట్ బడ్జెట్ - ఓట్లను కొల్లగొట్టే వ్యూహం

మూడు రంగాలకు వరాలు - ఆప్తవాక్యంలా సాగిన గోయల్ ప్రసంగం

• ప్రణాళికా వ్యయం రూ. 3.36 లక్షల కోట్లు • పన్ను మినహాయింపు పరిమితి రెట్టింపు • ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ. 6 వేలు • 8 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు • ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి రూ. 76 వేల కోట్లు • సినిమా పరిశ్రమ 12 శాతం జీఎస్టీ పరిధిలోకి • కార్మికుల ప్రమాద బీమా రూ. 1.50 లక్షల నుంచి రూ. 6 లక్షలకు పెంపు

ఆర్థిక వ్యవహారాలలో ఇంతవరకూ కఠినంగా వ్యవహరిస్తూ వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మనసు మెత్తబడింది. ప్రజలపై కరుణ చూపింది. ప్రధానంగా రైతులు, మధ్య తరగతి ప్రజలు, అసంఘటిత రంగ కార్మికలోకంపై చల్లని చూపులను ప్రసరించింది. ఫక్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఆర్థిక ప్రణాళికను ఆవిష్కృతం చేసింది. నరేంద్రమోడీ తరచూ కఠిన నిర్ణయాలుంటాయి అని తరచూ అంటుంటారు. ఈసారి ఆయన వాటి జోలికి పోలేదు. గతంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించినప్పటికీ బడ్జెట్ ప్రసంగాన్ని చేయలేకపోయిన ఆయన ఈసారి ఆ కోరికను నెరవేర్చుకున్నారు. సకల జన సమ్మోహనంగా రూపొందిన బడ్జెట్ ప్రజలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో?

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రధానంగా మూడు రంగాలను లక్ష్యంగా చేసుకుంది. రానున్న ఎన్నికల్లో గెలుపునకు సహకరించే రైతులు, వ్యవసాయ కూలీలు, మధ్య తరగతి ప్రజలు, అసంఘటిత రంగ కార్మికులకు మేలు చేకూర్చే పథకాలను ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అనారోగ్యంతో అమెరికాలో చికిత్స పొందుతున్న క్రమంలో బడ్జెట్ ప్రసంగ బాధ్యతను రైల్వే మంత్రి పీయుష్ గోయల్‌పై పడింది. ఓట్లు కురిపించే ఈ తరగతులను బడ్జెట్‌లో గురిచూసి కొట్టారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం రైతులకు పెట్టుబడి సాయాన్ని సమ కూర్చేది. 5 ఎకరాల లోపు పొలమున్న రైతులకు ఏడాదికి ఆరువేల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోనే మూడు విడతలుగా జమచేస్తారు. కేంద్ర ప్రభుత్వమే దీనికి పూర్తిగా నిధులను సమకూరుస్తుంది. ఏటా దీనికి 75వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. పన్ను రేట్లలో మార్పులు చేయకుండానే, ఆదాయ పన్ను పరిమితిని 5 లక్షల రూపా యలకు పెంచారు. ఏడాదికి ఆరున్నర లక్షల రూపాయలు సంపాదించేవారికి ఒక్క పైసా ఆదాయ

మిగతా 6లో



గోయల్ ప్రసంగం స్టైల్ ఇది

11లో

మధ్యంతర బడ్జెట్ కేవలం ట్రయిలరే



కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ట్రయిలర్ మాత్రమే. ఎన్నికల తరువాత అభివృద్ధి పథంలో దూసుకెళ్తాం. మధ్య తరగతి నుంచి కార్మికులు, రైతులు, వ్యాపారుల అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకున్నాం.

రోజుకు 17 రూపాయలు ఇస్తానంటారా?



మోడీ అసమర్థత కారణంగా రైతుల జీవితాలు దుర్భరమయ్యాయి. రైతులకు రూ. 6 వేల సాయం అందిస్తామనడం వారిని అవమానపరచడమే. రోజుకు 17 రూపాయలు ఇస్తామనడం ఎంత ఘరమో ఒక్కసారి ఊహించండి.

ఈ బడ్జెట్ కేవలం ఎన్నికల తాయిలం



లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ఎన్నికల సమాయత్తాన్ని తలపించింది. గ్రామాల్లో ఇళ్లకు విద్యుదీకరణ పూర్తి స్థాయిలో జరగలేదు. పేదలకు గ్యాస్ భారమైంది. ఇది కేవలం కాగితాలపై కనిపించే ఎన్నికల తాయిలపు బడ్జెట్ మాత్రమే.

రైతు సాయం మాకు వద్దు : మమత



మా రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలనే కేంద్రం కాపీ కొట్టింది. వాటి పేర్లనే మార్చి కొత్తగా ప్రకటించారు. కేంద్రం ఇస్తామన్న రైతు సాయం మాకు వద్దు. సమాఖ్య వ్యవస్థను బీజేపీ పూర్తిగా నిర్వీర్యం చేస్తోంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

బడుగుల ఊసెక్కడ?

• సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కొందరికేనా • దేశానికి స్వాతంత్రం వచ్చి 71 ఏళ్లు • బీసీ సబ్-ప్లాన్ ఏర్పాటుకై ఏళ్ల తరబడి బీసీల పోరాటం • జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీల డిమాండ్ • విద్య, ఉద్యోగ రంగాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్లు 27శాతమే • చట్ట సభలలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం దాటని వైనం • 56 శాతం గల బీసీల డిమాండ్లను పట్టించుకోని కేంద్రం • పార్లమెంట్‌లో బీసీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టడం లేదు • అడగకుండానే అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు • ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న కేంద్రం • కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌పై బడుగు నేతల విమర్శలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: కేంద్ర ంలో నరేంద్ర మోదీ సర్కారు ప్రవేశ పెట్టిన చివరి బడ్జెట్ లో ఓట్లు దండు కునే జిమ్మిక్కులకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్టుగా ఉందని బడుగు నేతలు విమర్శిస్తున్నారు. అడగకుండానే అగ్రకుల పేదలకు విద్యా ఉద్యోగ రంగాలలో పదిశాతం రిజర్వేషన్లను అమలు చేసిన కేంద్రప్రభుత్వం ఈ చివరి బడ్జెట్‌లో కూడా బడుగుల ఊసెత్తకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ జనాభాలో 56శాతం గల బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27శాతం రిజర్వేషన్లను మాత్రమే అమలు చేస్తోంది. పార్లమెంట్‌లో బీసీ

మిగతా 6లో



కేంద్రం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో బీసీల ఊసేలేదు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని చేస్తున్న పోరాటాలను పట్టించుకోవడం లేదు. జనాభాలో అధికశాతమున్నా అభివృద్ధిలో అట్టడుగునే. బీసీలకు అన్ని రంగాలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే. - ఆర్ కృష్ణయ్య



కేంద్రప్రభుత్వం ప్రవేశపెటిన తాత్కాలిక బడ్జెట్ ఎన్నికల జిమ్మిక్కే. బీసీల సంక్షేమాన్ని విస్మరించిన నరేంద్రమోడీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలల్లో గుణపాఠం తప్పదు. బీసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం. - వీహెచ్



సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో అన్ని వర్గాలకు అభివృద్ధిని చేస్తూ, ప్రధాని ముందుకు సాగుతున్నారు. అవినీతి లేని పాలనతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. వచ్చే ఎన్నికలల్లో బీజేపీని ప్రజలు ఆశీర్వదించడం ఖాయం. - డాక్టర్ కే లక్ష్మణ్

నష్టపోతుంటే ఆవేదన ఉండదా?

• దక్షిణాదిలో ఏం అభివృద్ధి చేశారు?
• రాష్ట్రంలో ఎవరికి ఊడిగం చేస్తారు?
• తెలుగువాళ్లకి పౌరుషం లేదనుకుంటున్నారా?
• రక్తం పొంగిపోతోంది
• రాష్ట్రానికి చేసిన సాయమేంటో చెప్పండి
• వెంకయ్యకు పనిష్మెంటా? ప్రమోషనా?
• కేంద్రాన్ని ప్రశ్నించిన సీఎం చంద్రబాబు



వివరాలు 6లో

అంతే ఇంతే!



రైతుబంధు కాపీ కొట్టి మనక్కూడా మోడీ బంధువు అయిపోయారు సార్



జాతిని కాపాడుదాం

• అన్నిరంగాల్లో మోడీ ప్రభుత్వం విఫలం • రైతులకు ఏడాదికి రూ.6 వేలు ఇస్తాననడం అవమానించడమే • ఈవీఎంలపై పలు సందేహాలున్నాయి • మోడీ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం • ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున అవినీతి • రూ. 30 వేల కోట్లు అనిల్ అంబానీకి నేరుగా లబ్ధి • ఢిల్లీలో ఎన్డీయేతర పక్షాల సమావేశం • హాజరైన పలువురు నేతలు

న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో అన్ని రంగాల్లో విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా విమర్శలు గుప్పించారు. ఏడాదికి రూ.6వేలు చొప్పున ఇస్తానన్న సొమ్ము రోజుకు రూ.17 వస్తుందన్నారు. ఈ చర్య రైతులను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈవీఎంలపై సందేహాలున్నాయని, ఈ మేరకు

మిగతా 6లో

తెలుగు రాష్ట్రాలకు ఝలక్



• 'రైతు బంధు'కు ఊరట లభిస్తుందని ఆశ • ఆశలపై 'మోడీ'నీళ్లు • రెండు రాష్ట్రాలకు పెను భారం తప్పదు • తెలంగాణకు మరోసారి నామమాత్రపు కేటాయింపులే • సింగరేణికి రూ.1850 కోట్లు కేటాయింపు • ట్రైబల్ యూనివర్సిటీకి రూ. 4 కోట్లు • ఐఐటీ హైదరాబాద్‌కు రూ. 80 కోట్లు • సాగునీటి ప్రాజెక్టులకు నిధులు నిల్ • కేటాయింపుల్లో మిషన్ కాకతీయ, భగీరథను విస్మరించిన కేంద్రం • మండిపడిన ఏపీ, టీఎస్ నాయకులు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించలేదు. రాష్ట్ర విభజనచట్టంలోని హామీలను అమలు చేయాలంటూ అధికార టీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పలుమార్లు కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే రాష్ట్రానికి వివిధ పథకాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలంటూ పలు మార్లు ప్రతిపాదనలు చేశారు. అయినా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత నాలుగు సాధారణ బడ్జెట్లలో మాదిరిగానే, మధ్యంతర బడ్జెట్‌లోను అంతగా ప్రాధాన్యం ఇవ్వకుండా మొండిచెయ్యి చూపించింది. కాళేశ్వరం సాగు, తాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, నిర్మాణానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు, అధికారపార్టీ ఎంపీలు ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. అయినా కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడంతోపాటు, కనీసం మధ్యంతర బడ్జెట్‌లోనైన నిధులు కేటాయించేందుకు కేంద్రం సుముఖత ప్రదర్శించలేదు. కేంద్ర వైఖరిపై అధికారపార్టీ నేతలతోపాటు, తెలంగాణ రైతు, ప్రజాసంఘాల నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకే కాకుండా, నిర్మాణంలో ఉన్న ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సైతం నిధులు కేటాయించకపోవడాన్ని పరిశీలిస్తే, తెలంగాణ పట్ల కేంద్రం సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తోందని స్పష్టమవుతోందంటున్నారు. విభజనహామీల్లో భాగంగా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇంతవరకు నిధులు కేటాయించని కేంద్రం, ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోను మొండిచెయ్యి

మిగతా 6లో

సీఎం చంద్రబాబు తోనే రాష్ట్రానికి తీరని అన్యాయం

- ప్రత్యేక హెూదాకు బదులు ప్యాకేజిని అంగీకరించింది చంద్రబాబే
- అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాలేదు
- బీజేపీ ఎమ్మెల్యే మాణిక్యాలరావు



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారణంగానే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని బీజేపీ ఎమ్మెల్యే పైడికొండల మాణిక్యాలరావు విమర్శించారు. ప్రత్యేక హెూదాకు బదులుగా ప్యాకేజిని అంగీకరించింది చంద్రబాబేనని, దాని అమలుచేయటం రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాలేదని మండిపడ్డారు. ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తుకు టీడీపీ ఎందుకు భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం మాణిక్యాలరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరిపైనా అయినా సీబీఐ సోదాలు జరిపితే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిధులు మంజూరు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు గల నియోజకవర్గాలకు నిధులు నిలుపుదల చేస్తోందని అన్నారు. దేశంలో రాష్ట్రంగా అభివృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. చంద్రబాబు కారణంగా ఏపీకి ఇంత అన్యాయం జరుగుతుంటే తాము చాలా బాధపడుతున్నామని విచారం వ్యక్తం చేశారు. తమకు కూడా రోషం ఉందని, కానీ అది రాజకీయ రోషం మాత్రం కాదని, నిజమైన రోషమని మాణిక్యాలరావు పేర్కొన్నారు.

మధ్యంతర బడ్జెట్ ముఖ్యాంశాలు



- నరేంద్ర మోదీ సారథ్యంలో సుస్థిర పాలన అందించాం.
- రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.



- అందరికీ ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.
- ఆర్థిక వృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న ఇండియా.
- ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం.
- 2018-19 ద్రవ్య లోటు అంచనా 3.4 శాతం.
- కరెంట్ అకౌంట్ లోటును 5.6 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించాం.



- మా ప్రభుత్వంలోనే పెరుగుతున్న . దరల నడ్డి విరిచాం.
- ద్రవ్యోల్బణాన్ని కిందకు తెచ్చేందుకు ఎన్డీయే కృషి ఫలించింది.



- మా పాలనలో దేశం మళ్లీ అభివృద్ధి పట్టాలు ఎక్కింది.
- నిర్ణయాలు తీసుకోలేని దశ నుంచి ఆత్మవిశ్వాసం దిశగా పరుగులు పెడుతున్నాం.
- రూ. 3 లక్షల కోట్ల విలువైన మొండి బకాయిలను రికవరీ చేశాం.
- బ్యాంకులకు రూ. 2.60 లక్షల కోట్ల మూలధన నిధులను అందించాం.
- ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ ఇబ్బందులను అధిగమిస్తున్నాయి.
- అవినీతిరహిత ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీదే.
- 'స్వచ్ఛ భారత్'ను అత్యంత



విజయవంతం చేశాం.
- అగ్ర వర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం.
- ఉపాధి హామీ పథకానికి ఈ సంవత్సరం రూ. 60 వేల కోట్ల కేటాయింపులు.
- గ్రామ సడక్ యోజనకు రూ. 19 వేల కోట్లు.
- గడచిన నాలుగేళ్లలో 1.53 కోట్ల ఇళ్లను నిర్మించి ఇచ్చాం.
- మార్చి నాటికి దేశంలోని అన్ని ఇళ్లకూ విద్యుత్ సరఫరా.
- ఎల్ఈడీ బల్బులతో దేశంలో రూ. 50 వేల కోట్లను ఆదా చేశాం.
- ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంతో పేద,



మధ్య తరగతికి రూ.3 వేల కోట్ల ఆదా.
- కొత్తగా ఏడు ఎయిమ్స్ ఆసుపత్రులను తీసుకువచ్చాం.
- హర్యానాలో కొత్త ఎయిమ్స్ రాబోతోంది.
- 22 రకాల పంటలకు మద్దతు ధర పెంచాం.
- ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు రూ. 6 వేల ధనసాయం.
- ప్రతి ఏడాదీ రైతులకు ఈ సాయం అందిస్తాం.
- మూడు ఇన్‌స్టాల్‌మెంట్ల ద్వారా డబ్బు అందుతుంది.

పీయూష్ వరాల మూట

- అన్ని వర్గాలను అకట్టుకునే ప్రయత్నం
- ముఖ్యంగా రైతులు, కార్మికులు, ఉద్యోగులకు వరాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కేంద్రంలోని బీజేపీ (ఎన్డీయే) సర్కార్ అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా 2019-20 ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. తిరిగి కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వీలుగా అన్ని వర్గాల మన్ననలను పొందే విధంగా బడ్జెట్‌ను ప్రకటించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు. మళ్లీ ప్రజలందరినీ ఆకట్టుకోవాలంటే.. అందరికీ ప్రయోజనం కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండాలి. సరిగ్గా దీనినే ప్రధాని మోదీ అనుసరించారు. ఈ ఎన్నికల బడ్జెట్‌ను పీయుష్ గోయల్ ద్వారా ప్రవేశపెట్టారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే, వరుసగా వరాల జల్లును కురిపించారు. ఎన్డీయే హయాంలో ఈ స్థాయిలో నజరానాలెప్పుడూ అందించలేదనే చెప్పాలి. అన్ని అస్త్రాలను ఎన్నికల కోసమే ఆపి, ఒక్కసారిగా ప్రయోగించారా అన్నట్లు సాగింది. ఆ అస్త్రాలతో విపక్షపార్టీలు గింగిరాలు కొట్టుకునేందుకు పూర్వాత్మకంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆర్థిక నిపుణులు సైతం పేర్కొంటుండటం గమనార్హం. ఈ బడ్జెట్. ముఖ్యంగా రైతులకు బలమైన ఊరట, వేతన జీవికి పన్ను మినహాయింపులు భారీగా లభించాయి. అసంఘటిత కార్మికులు, కేంద్ర పథకాలలో పనిచేస్తున్న వారికి గౌరవవేతనం పెంపు, బీమా సౌకర్యం కల్పించారు. పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేసి, పంటలు పండక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగానికి కొద్దిలో కొద్దిగా ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించారు. ఇందుకుగాను ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ కింద 5 ఏకరాల లోపు రైతులకు ఏటా రూ.6,000 చెల్లిస్తారు. దీనిని రూ.2,000 చొప్పున మూడు విడతలుగా అందిస్తారు. ఈ మొత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయకుండా కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో వేయనుంది. మొత్తం 12 కోట్ల మంది చిన్న రైతులు దీని నుంచి లబ్ధి పొందుతారని అంచనా. దీనికోసం మొత్తం రూ.75,000 కోట్లను కేటాయించారు.

ఇక ఉద్యోగులకు ఊరట కలిగించారు. ఆదాయ పన్ను పరిమితి రూ.5 లక్షలకు పెంపు. రూ.6.5లక్షల వరకు ఆదాయం ఉండి ప్రావిడెంట్‌ఫండ్, ప్రతిపాదిత పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టే వారు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.2లక్షల వరకు గృహరుణాలు, ఆరోగ్య బీమా, జాతీయ పింఛను పథకానికి చెల్లించే వారికి మినహాయింపు లభించనుంది. దీంతో మూడు కోట్ల మంది ప్రజలకు రూ.18,500 కోట్ల మేరకు లబ్ధి చేకూరనుంది. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.10 లక్షల నుంచి రూ.20లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ ప్రకటించారు. రూ. 40 వేల నుంచి రూ.50 వేలకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచారు. రెండో గృహానికి కూడా అద్దె చెల్లించే వారికి ఆ పోస్టాఫీస్ పొదుపు పథకాలపై వచ్చే వడ్డీపై టీడీఎస్ రూ.10 వేల నుంచి రూ.40 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇంటి అద్దెలపై టీడీఎస్ రూ.1.80 లక్షల నుంచి రూ.2లక్షలకు పెంచారు. ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 54 కింద రెండు ఇళ్లపై పెట్టుబడులు పెట్టవచ్చు. దీనికి సంబంధించి రూ.2 కోట్ల వరకు మూలధన లబ్ధి (కేపిటల్ గెయిన్స్) నుంచి మినహాయింపు ప్రకటించారు. జీవిత కాలంలో ఇది ఒక్కసారి మాత్రమే వర్తిస్తుంది. అలాగే పేదలకు ఇళ్ల పథకం కింద 2020లోపు రిజిస్టర్ చేసుకొన్న గృహ ప్రాజెక్టులకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చారు.

పన్ను చెల్లింపుదారులు, పన్ను అధికారులకు మధ్య ఎటువంటి సంబంధం లేకుండా చేస్తామని పీయూష్ గోయల్ చెప్పారు. పన్ను వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరిస్తాం అని వెల్లడించారు.

ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి రూ.76,800కోట్లు:

ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధిని రూ.62,574 కోట్ల నుంచి రూ.76,800 కోట్లకు పెంచారు. కేటాయింపుల్లో 35శాతానికి పైగా ఉంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కు రూ.750 కోట్ల కేటాయింపు. దీంతో పాటు పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమకు చెందిన రైతులు తీసుకొన్న కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలపై 2శాతం వడ్డీ రాయితీ.

ప్రకృతి విపత్తులకు గురైన ప్రాంతాల్లోని రైతులు తీసుకొన్న రుణాలపై 2 శాతం వడ్డీ రాయితీ, దీంతోపాటు సకాలంలో చెల్లింపులు చేసిన వారికి 3శాతం వడ్డీ రాయితీని ప్రకటించారు. ప్రధాన మంత్రి శ్రమ్ యోజన కింద నెలకు రూ.3,000 పింఛను చెల్లిస్తారు. దీనికోసం సంఘటిత రంగ కార్మికులు నెలకు రూ.100 చెల్లించాలి.



ఈ పథకం కింద ఐదేళ్లలో 10కోట్ల మంది లబ్ధి పొందే అవకాశం ఉందని పీయూష్ తెలిపారు. దేశంలోని రక్షణ రంగానికి గతంలో లేని విధంగా ఈ సారి భారీ ఎత్తున కేటాయింపులు జరిపారు. రక్షణ బలగాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు. అవసరమైతే అదనపు నిధులు కేటాయించనున్నట్లు ప్రకటించారు.

సైనిక దళాల వేతనాల పెంపు. వన్ ర్యాంక్ వన్ పింఛన్‌కు రూ.35,000 కోట్ల కేటాయిస్తున్నట్లు తెలిపారు. నీతి ఆయోగ్ గుర్తించిన తొమ్మిది విభాగాల్లో కృత్రిమ మేధకు సంబంధించిన పోర్టల్ అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

మారుమూల గ్రామాలకు అద్దంలా రోడ్లు

దేశంలోని మారుమూల గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం ఉండాలని, ఇందుకోసం మారుమూల ప్రాంతాల్లో పక్కా రోడ్ల నిర్మాణానికి రూ.19,000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. హైడ్రోకార్బన్ల దిగుమతులు తగ్గించుకోవడానికి చర్యలు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన సిఫార్సులు అమలుకు ప్రయత్నాలు. ఈశాన్య భారత దేశానికి కేటాయింపులు రూ.58,166 కోట్లకు పెంచుతున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 21శాతం అదనం. భారతీయ సినీ నిర్మాణ సంస్థలకు సింగిల్ విండో క్లియరెన్స్. ఇది ఇప్పటి వరకు విదేశీ సంస్థలకు మాత్రమే ఉంది. సినీ పైరసీ అరికట్టడానికి సినిమాటోగ్రఫీ చట్టం. చిన్న వ్యాపారులకు కొంత ఊరట కలిగించారు. రూ.5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ ఉన్న వారు మూడు నెలలకోసారి జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయవచ్చు. వచ్చే ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. వచ్చే ఎనిమిదేళ్లలో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందని పీయూష్‌గోయల్ ప్రకటించారు. .

గత నాలుగేళ్లుగా ఏపీకి అన్యాయం

విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : గత నాలుగేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయి రెడ్డి ఆరోపించారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంలో సీఎం చంద్రబాబు నాయుడు పాపం కూడా ఉందని విమర్శించారు. శుక్రవారం పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు ప్రత్యేక హోదా కోసం నినదించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడారు. నాలుగేళ్లుగా బీజేపీతో అంటకాగి ఏపీకి చంద్రబాబు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏపీకి చేసిన అన్యాయానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

ఎన్నికల వేళ చంద్రబాబు కొత్త పాట

బందేల వల్ల రాష్ట్ర అభివృద్ధి ఆగిపోతుందని గతంలో చంద్రబాబు ప్రకటనలు చేశారని, ఆయన బందుకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఈవీఎంలు వద్దని చంద్రబాబు కొత్త పాట పాడుతున్నారని విమర్శించారు. గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఏ పార్టీ కూడా తిరిగి బ్యాలెట్లు కావాలని కోరలేదని, ఓటింగ్ శాతం తక్కువగా ఉన్నప్పుడు, ఏమైనా అనుమానాలు కలిగినప్పుడు మాత్రమే వీవీప్యాట్ల స్లిప్పులను లెక్కించాలని కోరారని తెలిపారు. 2014లో చంద్రబాబు ఈవీఎంలపై ఎందుకు పోరాటం చేయలేదని ప్రశ్నించారు.



చంద్రబాబు తిరోగమనంలో ప్రయాణిస్తున్నారని, అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని విజయసాయి రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఏపీ ఆశలు తీరేది ఎన్నడు?

- చివరి బడ్జెట్‌లో అన్యాయం
- కేంద్రం 4 బడ్జెట్‌లో మొండి చేయే
- విభజన చట్టం ప్రకారం నిధులు,ప్రత్యేక హోదా అమలు చేయాలి : ప్రజా సంఘాలు డిమాండ్

అమరావతి,సూర్యబ్యూరో: 2014 సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకొచ్చిన మోదీ ప్రభుత్వం చివరి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సిద్ధమైంది. విభజనతో నష్టపోయిన ఏపీని ఆదుకొంటామని నాడు హామీ ఇచ్చిన బీజేపీ ఇప్పటి వరకూ ప్రవేశపెట్టిన 4 బడ్జెట్లలో రాష్ట్రానికి మొండి చేయే చూపింది. చివరి బడ్జెట్‌లో అయినా కేంద్రం న్యాయం చేస్తుందా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ ఎదురు చూశారు. విభజన చట్టం ప్రకారం, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులను ఇవ్వాలని సీఎం అడుగుతున్నారు. ఇందులో అత్యంత ప్రధానమైంది ఏపీకి ప్రత్యేక హోదా, రెండోది 2014-15కి సంబంధించిన రెవెన్యూ లోటు. ప్రత్యేక హోదా కింద ఏపీకి పారిశ్రామిక ప్రోత్సాహకాలు, ఏపీ రుణాల్లో 90శాతం భారం కేంద్రం భరించడం, కేంద్ర ప్రాయోజిత పథకాల్లోనూ 90 శాతం నిధులను కేంద్రమే భరించాల్సి ఉంది. కానీ, ఇందులో ఏ ఒక్క విధానాన్నీ కేంద్రం అమలుచేయడం లేదు. 2014-15కి సంబంధించి ఏపీ రెవెన్యూలోటు రూ.16,000 కోట్లు ఉంది. ఇందులో ఇప్పటి వరకు రూ.3979 కోట్లు మాత్రమే రాష్ట్రానికి వచ్చింది. మిగిలిన రూ.12,000 కోట్లను ఇవ్వకుండా తప్పించుకోవడానికి కేంద్రం రకరకాల సాకులు చెప్తోంది. విశాఖ రైల్వేజోన్‌కు ఒడిసా అభ్యంతర పెడుతోందంటూ కేంద్రం కారణం చూపిస్తోంది. కానీ, విశాఖ రైల్వేజోన్‌పై తమకెలాంటి అభ్యంతరమూ లేదని ఒడిసా ఇప్పటికే స్పష్టం చేసింది. పోలవరం నిర్మాణం కోసం రాష్ట్రం ఖర్చుపెట్టిన నిధుల్లో ఇంకా రూ.4,000 కోట్లను కేంద్రం రీయింబర్స్ చేయాల్సి ఉంది. వెనుకబడిన జిల్లాలకు ఇస్తున్న రూ.350 కోట్లను గత ఫిబ్రవరిలో రాష్ట్రానికి ఇచ్చినట్లే ఇచ్చి కేంద్రం వెనక్కు తీసేసుకుంది. ఆ నిధులను, ప్రస్తుత సంవత్సరానికి ఇవ్వాల్సిన మరో రూ.350 కోట్ల నిధులను ఇవ్వాల్సి ఉంది. వీటిపై చివరి బడ్జెట్‌లో అయినా కనికరిస్తుందని ఏపీ అధికార పార్టీ తో సహా ప్రధాన రాజకీయ పార్టీలు అనుకున్న నిరాశే మిగిలింది.కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ఎన్నికల బడ్జెట్ లాగానే ఉందని ప్రజలు అభిప్రాయం.



రాష్ట్రానికి అత్తెసరు నిధులు

- ప్రభుత్వ ప్రతిపాదనలు పక్కకు
- మిషన్ భగీరథ, కాకతీయకు నిధులు నిల్

న్యూఢిల్లీ సూర్యప్రధానప్రతినిధి: సార్వత్రిక ఎన్నికలకు ముందు మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన ఆఖరి బడ్జెట్‌లోనూ తెలంగాణరాష్ట్రానికి నిరాశే ఎదురైంది. తెలంగాణకు పెద్దగా ప్రయోజనం జరగలేదు. కేంద్రం అరకొరగానే నిధులు కేటాయించింది. టీఆర్ఎస్ ఎంపీలు ఎన్నోసార్లు పలు ప్రతిపాదనలు సమర్పించినా బడ్జెట్‌లో వాటి ప్రాధాన్యం ఇవ్వలేదు. కనీసం నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కూడా కేటాయించలేదు. అలాగే మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయకు సైతం నిధులు కేటాయిస్తారని ప్రభుత్వం ఆశించింది. కేంద్రం పథకాలకు మినహా మిగతా పథకాలకు నిధులు కేటాయించలేదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులు మినహా ప్రత్యేకంగా కేటాయించిందేమీ లేదు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదు. . ఆయా సంస్థలకు కేటాయించే నిధులు సైతం అరకొరగానే ఉండటం విశేషం. సింగరేణికి రూ.1,850 కోట్లు కేటాయించగా.. గిరిజన యూనివర్సిటీకి రూ.4 కోట్లు బడ్జెట్ లో కేటాయించింది కేంద్ర ప్రభుత్వం.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించిన నిధులు:

- ఐఐటీ హైదరాబాద్ - రూ. 80కోట్లు
- గిరిజన యూనివర్సిటీ - రూ. 4కోట్లు
- సింగరేణి - రూ. 1850 కోట్లు

తెలంగాణకు రావాల్సింది?

- తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు కేంద్రం నుంచి నిధులు ఆశించింది. ఈ పథకాలకు కేంద్రం నిధులివ్వాలని నీతి ఆయోగ్ కూడా సిఫార్సు చేసింది.
- పోలవరం తరహాలో కాళేశ్వరం ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని, నిధులు ఇవ్వాలని డిమాండ్.



- విభజన హామీల్లో భాగంగా ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు కర్మాగారం, భూపాలపల్లి జిల్లా ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, ఒక ఉద్యాన విశ్వవిద్యాలయం రావాల్సి ఉంది.
- 2018 బడ్జెట్‌లో హైదరాబాద్ ఐఐటీకి రూ.75 కోట్లు ఇవ్వగా.. గిరిజన వర్సిటీకి రూ.10 కోట్లు మాత్రమే ఇచ్చారు.
- తెలంగాణలో 9 వెనుకబడిన జిల్లాలకు నిధులు ఆశించారు.

సంక్షేమంలో దేశానికి తెలంగాణ దిక్సూచి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని టీఆర్ఎస్ ఎంపీ వినోద్ అన్నారు . రైతుబంధు పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టినందుకు సంతోషంగా ఉందని, కానీ ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తే రైతులు సంతోషిస్తారన్నారు. శుక్రవారం కేంద్రం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్, కేవలం ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ఉందంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలకు ఎన్నికైన ప్రభుత్వం, ఐదు సాధారణ బడ్జెట్‌లు ప్రవేశపెట్టడం జరిగిందంటూ వినోద్ అపహాస్యం చేశారు. మూడు మాసాల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టాల్సిన కేంద్రం, ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టకుండా, సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లుందన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పరిమితిని అతిక్రమించి పీయూష్ గోయల్, బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం ఎన్నికల ప్రసంగంలా ఉందని విమర్శించారు. మోదీ రైతుబంధు కంటే తెలంగాణ రైతుబంధే మెరుగైందని వినోద్ పేర్కొన్నారు. మోదీ రైతుబంధు పథకం విధివిధానాలు ప్రకటించలేదంటూ ఆయన డిమాండ్ చేశారు. . ఈ పథకాన్ని అమలు చేసే సమయానికి ఎన్నికల కోడ్ వస్తుంది కాబట్టి, ఈ పథకం అమలు చేయడం సాధ్యం కాదని ఎంపీ వినోద్ అన్నారు.

తెలుగు విద్యార్థులను విడిపించండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నకిలీ పత్రాలతో అమెరికాకు వెళ్లి చదువు పేరుతో అక్కడ ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేయడం వారి తల్లిదండ్రులను ఆందోళనలకు గురిచేస్తోంది. అమెరికాలో ఈ తరహాలో అరెస్టయిన వారిలో తెలుగు విద్యార్థులు కూడా ఎంతోమంది ఉన్నారు. దీంతో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులను విడిపించేలా కృషి చేయాలని యూఎస్ కాన్సులేట్ జనరల్ కేథరిన్ హడ్డాను కలిసి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేథరిన్ హడ్డాతో భేటీ అయిన ఆయన, తెలంగాణ, యూఎస్ సంబంధాల గురించి చర్చించారు. ఈనేపథ్యంలో ఫేక్ యూనివర్సిటీ ఫ్రాడ్‌లో చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థుల గురించి కేథరిన్‌కు కేటీఆర్ వివరించారు. వారిని విడిపించేందుకు యూఎస్ ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

మహానేత పాలన ఓ స్వర్ణయుగం




రాయచోటి, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన ఓ స్వర్ణయుగమని వైసీపీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన తనయుడిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అలాంటి పాలనను మరింత అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం వైఎస్సార్ కడప జిల్లా రాయచోటిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్ నవరత్నాల పోస్టర్లను శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని అన్నారు. సుదీర్ఘ పాదయాత్రలో ప్రజాసమస్యలు తెలుసుకుని, నవరత్నాలను పొందుపరిచారని తెలిపారు. నవరత్నాలను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చని చంద్రబాబును ప్రజలెవ్వరూ నమ్మబోరని మండిపడ్డారు.

తిరుపతిలో బీసీ సన్నాహక సదస్సు



తిరుపతి, మేజర్‌న్యూస్: తుమ్మలగుంటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం బీసీ గర్జనపై రాయలసీమ రీజియన్ సన్నాహక సదస్సు జరిగింది. బీసీల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 17న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో నిర్వహిస్తున్న బీసీ గర్జన మహా సదస్సును విజయవంతం చేయాలని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందకుండా చంద్రబాబు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫిబ్రవరి 17వ తేదీన ఏలూరులో బీసీ గర్జనను నిర్వహించి వారి సంక్షేమం కోసం డిక్లరేషన్ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వరప్రసాద్, మేడపాటి రాజమోహన్ రెడ్డి, మిథున్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్రాధ్యక్షుడు జంగా కృష్ణామూర్తి, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, నారాయణ స్వామి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సంజీవయ్య, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, కుప్పం ఇంచార్జి చంద్రమౌళి, రాయలసీమ, నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జనసేన సిద్ధాంతాలు



గుంటూరు,సూర్యబ్యూరో: ప్రతి ఇంటికి జనసేన సిద్ధాంతాలను జనసేన కార్యకర్తలు తీసుకెళ్లాలని జనసేన నాయకులు, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు తెలిపారు. శుక్రవారం జిల్లాలో జనంలోకి జనసేన పేరుతో ఓ కార్యక్రమాన్ని జనసేన పార్టీ చేపట్టింది. లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని రావెల కిషోర్ బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 45 రోజుల పాటు ఈ కార్యక్రమం గ్రామ గ్రామాన జరుగనుందని, ఇందులో భాగంగా ప్రతి ఇంటికి జనసేన సిద్ధాంతాలను జనసైనికులు వివరించనున్నారు.ప్రతి గ్రామానికి జనసేన కార్యకర్తలు ప్రజల్లోకి జనసేన మెనిఫెస్టోను వివరించాలని సూచించారు.

వైసీపీ యూనివర్సిటీ ఇన్‌చార్జ్‌ల నియామకం

విజయవాడ, మేజర్‌న్యూస్: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీలోని యూనివర్సిటీలకు వైఎస్సార్ విద్యార్థి విభాగం ఇంఛార్జ్‌లను నియమించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ వైఎస్సార్ విద్యార్థి విభాగం ఇంఛార్జ్‌గా బీ. మోహన్, నాగార్జున వర్సిటీ ఇంఛార్జ్‌గా కిరణ్, కాకినాడ జేఎన్‌టీయూ, కేఎల్ వర్సిటీల బాధ్యతలను కే రాజశేఖర్‌కు అప్పగించారు. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థి విభాగం ఇంఛార్జ్‌గా పీ. మురళీ, ఎస్‌కేయూ, రాయలసీమ, విక్రమసింహపురి వర్సిటీలకు జే లింగారెడ్డిని నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.



రాష్ట్రాల హక్కులు హాంఫట్..

కేంద్ర బడ్జెట్‌పై టీటీడీపీ నేత రావుల విసుర్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కేంద్ర బడ్జెట్‌పై టీ టీడీపీ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి విసుర్లు విసిరారు. రాష్ట్రాల హక్కులు హరించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ అని జోస్యం చెప్పారు. దిగిపోయే ముందు కూడా తెలుగు రాష్ట్రాలను కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభిస్తే రాష్ట్ర ప్రభుత్వాల ఆదీనంలో ఆ పథకాలు కొనసాగాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అలాంటిదే అమలు చేస్తున్నారని, అయితే ప్రధాని మోడీ మాత్రం రాష్ట్రాలను పక్కన పెట్టి ఇక నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం రాష్ట్రాల హక్కులను హరించడమేనన్నారు. అనేక వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఈ బడ్జెట్ ఉందన్నారు. నోట్ల రద్దు వల్ల ఏం జరిగిందో ఆర్థిక మంత్రి చెప్పలేదన్నారు. నోట్ల రద్దుతో దేశ ప్రజల మనసులను గాయపరిచారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ చేయలేకపోయారని వ్యాఖ్యానించారు నదుల అనుసంధానం, పెరిగిన ఎరువుల ధరలపై ప్రస్తావన లేదని చెప్పారు. నదుల అనుసంధానం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు లేవన్నారు. జగన్, కేసీఆర్‌ల వెనుక బీజేపీ ఉందని రావుల చెప్పుకొచ్చారు.

మధ్యంతర బడ్జెట్ ముఖ్యాంశాలు



- చిన్న, సన్నకారు రైతుల బ్యాంక్ అకౌంట్లలోకి నేరుగా డబ్బు.
- 12 కోట్ల మంది రైతులకు లబ్ధి కలిగించేలా సరికొత్త సంక్షేమ పథకం.
- పూర్తి పారదర్శకంగా ఏడాదికి రూ.6 వేలను పంట సాయంగా చెల్లిస్తాం.



- 2018 డిసెంబర్ నుంచి కార్యక్రమం అమలులోకి వచ్చినట్టు.
- గోకుల్ మిషన్‌కు ఈ సంవత్సరం రూ.750 కోట్ల కేటాయింపులు.
- గో ఉత్పాదకత పెంచడం కోసం సరికొత్త 'రాష్ట్రీయ కామ్ ధేన్ ఆయోగ్'



- పెన్షన్ విధానానికి మార్పులు.
- పెన్షన్‌లో ప్రభుత్వ వాటా 14 శాతానికి పెంపు
- ప్రధాన్ మంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ పేరిట మరో సరికొత్త స్కీమ్.
- నెలకు రూ. 100 చెల్లిస్తే సరిపోతుంది.
- రూ. 15 వేల నెల జీతం ఉండే వేతన జీవులకు కొత్త పథకం.



- కొత్త పెన్షన్ విధానంలో నెలకు రూ. 3 వేలు అందిస్తాం.
- కొత్త పెన్షన్ విధానానికి రూ. 500 కోట్లు కేటాయింపు.
- 10 కోట్ల మంది కార్మికులకు పెన్షన్ స్కీమ్‌తో లాభం.
- గ్రాట్యుటీ లిమిట్ రూ. 10 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంపు.
- బ్యాంకుల రుణాలు రూ. 35984 కోట్లకు పెరుగుదల.
- కిసాన్ క్రెడిట్ కార్డులపై 2 శాతం వడ్డీ రాయితీ.
- ఉజ్వల యోజన కింద 8 కోట్ల ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు.



- ముద్ర యోజనలో రూ. 7.23 లక్షల కోట్ల రుణాలు.
- రక్షణ రంగానికి రూ. 3 లక్షల కోట్ల కేటాయింపు.
- అవసరమనిపిస్తే అదనపు నిధుల కేటాయింపునకు సిద్ధం.
- కార్మికుల ప్రమాద బీమా రూ. 1.50 లక్షల నుంచి రూ. 6 లక్షలకు పెంపు.
- 60 ఏళ్లు దాటిన కార్మికులంతా పెన్షన్ స్కీమ్‌లో భాగస్తులే.



- కొత్తగా 10 కోట్ల మంది వృద్ధులకు లబ్ధి.
- వన్ ర్యాంక్-వన్ పెన్షన్ కోసం రూ.35 వేల కోట్లు.
- త్వరలోనే 'వందే భారత్' ఎక్స్ ప్రెస్ రైలు పరుగులు.
- కేంద్ర స్థాయిలో ప్రత్యేక మత్స్య శాఖ ఏర్పాటు.
- పశు సంవర్ధక, మత్స్య పరిశ్రమలకు 2 శాతం వడ్డీ రాయితీ.
- ప్రధాన్ మంత్రి కౌసల్ యోజన ద్వారా కోటి మంది యువతకు లబ్ధి.

రాష్ట్రాల పథకాలను కేంద్రం కాపీ

రైతుబంధు వలె కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో అమలు

- ఇప్పటికే ఎకరానికి ఏడాదికి రూ. 4 వేలు అందించిన తెలంగాణ ప్రభుత్వం
- వచ్చే ఏడాది నుంచి ఎకరానికి రూ. 5 వేలు ఇస్తామని కేసీఆర్ హామీ
- ఐదెకరాల్లోపు రైతులకు ఏడాదికి రూ. 6 వేలు ఇవ్వనున్న కేంద్రం
- మూడు దఫాలుగా రూ. 2 వేల చొప్పున అందజేసేలా ప్రణాళిక
- రాష్ట్రాలతో సంబంధం లేకుండా ఏడాదికి రూ. 75 వేలు కోట్లు కేటాయించనున్న కేంద్రం
- కేసీఆర్ రైతుబంధుతో 58 లక్షల మంది రైతులకు లబ్ధి
- కిసాన్ సమ్మాన్ నిధి పథకంతో దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది రైతులకు లాభం
- కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌పై మమతా బెనర్జీ, కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. దేశంలోని పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలను కేంద్రం కాపీ కొట్టిందని పలువురు నేతలు విమర్శిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రధాని మోడీ మనసును ఎంతలా ప్రభావితం చేసిందో తాజా బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. కేసీఆర్ విజయంలో కరెంటు.. రైతుబంధు కీలకపాత్ర పోషించిన వైనం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతుబంధు తరహాలోనే కేంద్రం తన పథకాన్ని తాజా బడ్జెట్ లో ప్రవేశ పెట్టింది. కాపీ కొట్టేటప్పుడు మాతృకను మించి ఉండాలే కానీ.. దాని కంటే తక్కువగా ఉంటే విమర్శలు వెల్లువెత్తడం షరా మామూలే. తాజాగా మోడీ పరిస్థితి ఇంచుమించు ఇదే రీతిలో ఉంది. కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని అడ్డంగా కాపీ కొట్టేసిన మోడీ.. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో పథకాన్ని అనౌన్స్ చేశారు. కేసీఆర్ రైతుబంధు పథకంలో ప్రతి ఏటా రెండుసార్లు చొప్పున ఎకరానికి రూ.4వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు.

ఇప్పుడు దాన్ని కాస్తా ఎకరానికి రూ.5వేలు చొప్పున ఇవ్వాలని నిర్ణయించటం తెలిసిందే. కేసీఆర్ ఇంత భారీగా పథకాన్ని ప్రకటిస్తే.. దాన్ని కాపీ చేసిన మోడీ మాత్రం అందుకు భిన్నంగా ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు ఏడాదికి రూ.6వేల చొప్పున సాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అది కూడా మూడు దఫాల్లో రూ.2వేలు చొప్పున ఇస్తామని ప్రకటించారు. అంటే.. తెలంగాణలోని రైతు ఎకరానికి ఏడాదిలో అందే సాయంతో పోలిస్తే.. మోడీ సర్కారు ప్రకటించిన ఐదు ఎకరాల్లోపు సాయం చాలా.. చాలా తక్కువని చెప్పాలి. తాజాగా తాము ప్రకటించిన పథకం కోసం ఏడాదికి రూ.75వేల కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేకుండా తాము ప్రకటించిన మొత్తం నేరుగా రైతు ఖాతాలోకి పంపుతామని గోయల్ తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రకటించిన ఈ రైతు సాయం కేసీఆర్ రైతుబంధుతో పోలిస్తే ఏ మాత్రం సూట్ కాదన్న విషయం



ఇట్టే అర్థమవుతుంది.

కేసీఆర్ రైతుబంధుతో 58 లక్షల మంది లబ్ధి పొందుతుండగా.. తమ పథకంతో దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది రైతులు లాభం పొందుతారని చెబుతున్నారు. రైతుబంధు కోసం వార్షిక బడ్జెట్ లో కేసీఆర్ రూ.15వేల కోట్లు కేటాయించగా.. మోడీ సర్కారు రూ.75వేల కోట్లు కేటాయించింది. ఒక రాష్ట్ర బడ్జెట్‌లో కేసీఆర్ ఖర్చు చేస్తున్న మొత్తంతో పోలిస్తే.. మోడీ సర్కారు ఖర్చు చేస్తున్న మొత్తం స్వల్పంగా ఉంటుందని చెప్పాలి. బడ్జెట్‌లో ప్రకటించిన ఈ సాయం కారణంగా.. ఈ పథకానికి మూలమైన కేసీఆర్ దేశ వ్యాప్తంగా హీరో కావటం ఖాయం. మొత్తానికి కాపీ కొట్టుడేమో కానీ.. మోడీ కంటే కేసీఆర్ కే మైలేజీ ఎక్కువ వచ్చిందని చెప్పక తప్పదు.

ఓట్ల కోసమే 'కేంద్ర' బడ్జెట్

- నాలుగున్నరేళ్లు కానరాని పేదలు, రైతులు
- ఎన్నికలవేళ బీజేపీకి గుర్తుకు వచ్చిందా?
- ఏఐసీసీ కార్యదర్శి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కేంద్రంలోని నరేంద్రమోడీకి నాలుగున్నరేళ్లపాటు పేదలు, రైతులు గుర్తుకురాలేదని, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే గుర్తుకు వచ్చాయని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మోడీ ప్రధానిగా పదవి చేపట్టిన తర్వాత ముఖ్యంగా నిరుపేదలు, రైతులను నట్టేటముంచారని, కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సొమ్ముధారాదత్తం చేశారని ఆరోపించారు. శుక్ర వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ 'కేంద్ర ప్రభుత్వ బడ్జెట్'పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు నరేంద్రమోడీకి రైతులు, పేదలపై ప్రేమ ఒలకబోశార న్నారు. సాంప్రదాయాలకు విరుద్ధంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాకుండా ప్రజాకర్షకంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది కేవలం ఓట్ల కోసం మాత్రమే ప్రవేశపెట్టిన బడ్జెట్‌గా తాము భావిస్తున్నా మని తెలిపారు. 'ఐదు లక్షల ఆదాయపన్ను పరిమితి పెంపు గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవాచేశారు. 2014లోనే రూ.2 లక్షల 50 వేలకు అప్పటి యుపీఏ ప్రభుత్వం పెంచిందని గుర్తుచేశారు. చిత్తశుద్ధి ఉంటే నాలుగేళ్లలో ఏటేటా పెంచాల్సి ఉండేదన్నారు. అలా కాకుండా ఇప్పుడు పెంచి అదికూడా 2019-20 నుంచి అమలు అంటున్నారన్నారు. నాలుగేళ్లుగా జీఎస్టీ, నోట్లరద్దు, అంతర్జాతీయ ఇంధన ధరల హెచ్చుతగ్గులు ప్రజలకు మేలు చేసేలా జరగలేదదన్నారు. కొండను తవ్వి ఎలకను పట్టినట్టుంది, తప్ప మరేం లేదని ఆయన పెదవి విరిచారు.

టీఆర్ఎస్ ఎంపీల మౌనం ఎందుకు?

మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. 15 మంది ఎంపీలున్నా ఐదేళ్లుగా విభజన హామీల అమలు జరగకున్నా టీఆర్ఎస్ ఎందుకు పార్లమెంట్‌లో కొట్లాడ టంలేదని ప్రశ్నించారు. మోదీ పాలనతో దేశ ప్రజలకు ఒరిగింది సున్నా అని అన్నారు. రైతులు, చిన్న వ్యాపారు లకు ఒరిగింది ఏం లేదు' అని అన్నారు. బీజేపీ అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని ధ్వజమెత్తారు. దేశంలో ఏ స్కీమ్ వచ్చినా తామే ఆదర్శం అన్నట్టు కేటీఆర్, కవితలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మా స్కీమ్‌ని మోడీ కాపీ కొట్టారని కేటీఆర్ అంటుంటే.. కవితేమో కాపీ కూడా సరిగ్గా కొట్టలేకపోయారని అంటుందన్నారు. బీజేపీతో దోస్తీ చేయాలన్నదే టీఆర్ఎస్ ఆలోచన అని చెప్పుకొచ్చారు. మోడీ వల్ల దేశానికి ఒరిగిందేమీలేద న్నారు. మోదీ సర్కార్‌ను గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

దేశానికి కేసీఆర్ రోల్‌మోడల్

ఎంపీ జితేందర్‌రెడ్డి



న్యూ ఢిల్లీ, మేజర్‌న్యూస్ః తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు పథకాన్ని కేంద్రం మధ్యంతర బడ్జెట్‌లో అనుసరించడం చాల సంతోషంగా ఉందని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రోల్ మాడల్ ఆఫ్ కంట్రీ అనడానికి ఈ బడ్జెటేలో ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మన్ నిధి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యలను అరికట్టెలా రైతు బంధు పథకాన్ని కేసీఆర్ ప్రవేశ పెట్టారన్న ఆయన, బడ్జెట్‌లో రైతులకు 6 వేల రూ.ల పంటసాయం అందించాలని కేంద్ర మంత్రి ప్రకటించినప్పుడు టీఆర్ఎస్ ఎంపీలుగా చాలా గర్వపడ్డామన్నారు. పలు పార్టీల నేతలు కేసీఆర్ అమలు చేస్తోన్న రైతు బంధు పథకాన్ని అభినందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదాయ పన్ను పరిమితిని 5 లక్షలకు పెంచడం స్వాగతించ దగ్గదేనని అన్నారు. ఇది రాజకీయ బడ్జెట్‌గా మేం భావిస్తున్నామని చెప్పారు గతంలో లాగా ప్రజలను మభ్యపెట్టే విధంగా కాకుండా బడ్జెట్‌లో పేర్కొన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తే ప్రజలు హర్షిస్తారని జితేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

సానుకూలంగా స్పందించిన రక్షణ మంత్రి

బైసన్ పోలో రక్షణ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని పార్టీ ఎంపీలంతా కలిశామని తెలిపారు. రక్షణ శాఖ భూముల బదలాయింపుపై ఇప్పటికే అనేక మార్లు ప్రధాని మోడిని కలిశామన్న ఆయన, బైసన్ పోలో స్థల వివాదం కేసు హైకోర్టు లో ఉందని గతంలో ప్రధాని చెప్పారన్నారు. తాజాగా హైకోర్టు బైసన్ పోలో స్థలం కేంద్రానిదేనని స్పష్టత నిచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మరిసారి కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కలిసి ఈ అంశంపై చర్చించామన్నారు. బైసన్ పోలో స్థలానికి బదులు స్థలం, కొంత శాతం పరిహారం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నవిషయాన్ని కేంద్ర మంత్రికి వివరించామని తెలిపారు. తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని జితేందర్‌రెడ్డి తెలిపారు.

నీటి వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛమైన నీటితో రోగాలకు చెక్
- సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఎన్నో వ్యయప్ర యాసలకోర్చి ఇంటి గుమ్మం ముందుకే తాగునీటిని తీసుకొస్తున్నామని, జాగ్రత్తగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సీఎం కార్యదర్శి స్మితా సభ ర్వాల్ తెలిపారు. మిషన్ భగీరథతో వెలకట్టలేని ఆరోగ్యని దిని తెలంగాణ భావితరాలకు ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. మిషన్ భగీరథ పాలసీ, గైడ్ లైన్స్‌పై నిర్వహిస్తు న్న రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ రెండో రోజు హాజరైన స్మితా సభర్వాల్... తాగునీటి ప్రాముఖ్యతను గుర్తించి పొదుపు గా వాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నిరంతర పర్యవేక్షణ, ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావంతో ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి భగీరథతో శుద్ధిచేసిన తాగునీరు సరాఫరా అవుతోంద న్నారు. ప్రస్తుతం ప్రతీ మనిషికి గ్రామాల్లో రోజుకు వంద లీటర్లు, పట్టణాల్లో రోజుకు 135 లీటర్లు, నగరాల్లో 150 లీటర్లు సరాఫరా అవుతున్నాయన్నారు. అంతకుముందు మిషన్ భగీరథ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్, స్థిరమైన తాగునీటి సరాఫరా అంశాలపై చీఫ్ ఇంజనీర్ విజయ్ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మిషన్ భగీరథతో ఎలాంటి ఆటంకాలు లేని తాగునీటి సరాఫరా కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆ క్రమంలో తలెత్తే సమస్యలను విజయ్ ప్రకాష్ వివరించారు. ఆ తరువాత స్కాడా పనితీరు, సమస్యలపై డి. రఘునందన్ మాట్లా డారు. ఇక మిషన్ భగీరథతో 24 గంటలు తాగునీటిని సరాఫరా చేయడంలో ఉన్న సాధ్యాసా ద్యాలు, ఆటంకాలపై అస్కీ డైరెక్టర్ శ్రీనివాస చారీ ప్రజేంటేషన్ ఇచ్చారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయో గించి లోపాలు లేకుండా తాగునీటిని సరాఫరా ఎలా చేయవచ్చో స్మార్ట్ టెర్రా స్టార్టప్ ప్రతినిధి గోకుల్ కృష్ణ వివరించారు. తాగునీటి సరాఫరాలో తలెత్తే సమస్యలను ఆర్టిఫిషియల్ ఇంటలిజె న్స్‌తో పరిష్కరించవచ్చని తెలిపారు. రోజువారీ నీటి విని యోగం, లీకేజీలను ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో సమర్థ వంతంగా లెక్కగట్టచ్చన్నారు. ఆ తర్వాత యునిసెఫ్ ప్రతిని ధులు తమ బేస్ లైన్ సర్వేపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తు తం తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రమైన మంచినీరు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు, నీటి సంబంధిత వ్యాధులపై తాము సర్వే చేశామని చెప్పారు. తాము గమనించిన సమస్యలన్నీ మిషన్ భగీరథతో పరిష్కారం అవుతాయన్న నమ్మకం తమకు ఉందన్నారు. యునిసెఫ్ లాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థ మిషన్ భగీరథతో భాగం కావడం తమకు గర్వకారణమని స్మితా సభర్వాల్ అన్నారు. ఇప్పుడు రాష్ట్రమంతటా మిషన్ భగీరథతో స్వచ్ఛమైన శుద్ధిచేసిన తాగునీటిని అందిస్తున్నామని, ఈ నీటి వినియోగం తర్వాత ప్రజల సామాజిక, ఆర్థిక స్థితుల్లో వచ్చిన మార్పులను తెలుసుకునేందుకు ఎదురుచూస్తున్నా మన్నారు. ఆ తర్వాత మిషన్ భగీరథ ఎలక్ట్రో మెకానికల్ పరికరాల నిర్వహణపై చీఫ్ ఇంజనీర్ జగన్మోహనర్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. కచ్చితమైన మార్గదర్శకాలు, జాగ్రత్తలతో ఎలక్ట్రో, మెకానికల్ యంత్రాలు ఎక్కువ రోజులు పనిచేస్తాయన్నారు. వాటర్ ఆడిట్, ఎనర్జీ ఆడిట్, నిర్వహణ పద్ధతులపై ఈ రోజు వర్క్ షాప్‌లో చర్చలు జరిగాయి. ఈరోజు వర్క్ షాప్‌లో ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, వినోభాదేవి, చిన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, కన్సల్టెంట్లు నర్సింగరావు, జగన్, మనోహర్ బాబుతో పాటు ఎస్.ఈ,ఈఈ, డీ.ఈ.ఈలు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన జీహెచ్‌ఎంసీ ఏఈ



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధిః కంచన్‌బాగ్ బాబాన గర్‌లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాబానగర్‌లోని వార్డు కార్యా లయంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకట్రాములు లంచం తీసు కుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. గుత్తేదారు నుంచి రూ. 40 వేలు లంచం తీసుకుంటూ వెంక్రటాములు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సీసీ రోడ్డు పనుల బిల్లులకు గుత్తేదారు నుంచి జీహెచ్‌ఎంసీ ఏఈ లంచం డిమాండ్ చేసినట్లు అధికారుల విచారణలో తేలింది.

శంషాబాద్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః శంషాబాద్‌లోని ఓ కూలర్ల తయారీ కంపెనీలో 2019, ఫిబ్రవరి 1వ తేదీ శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. నాంపల్లి ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాద ఘటన మరువక ముందే శంషాబాద్‌లోని సాతంరాయిలో అగ్ని ప్రమాదం జరగడం ఆందోళనకు గురి చేసింది. వరుస అగ్నిప్రమాదాలతో నగరవాసులు హడలిపోతున్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ శివారులో సాతన్‌రాయిలో ఒక అపార్ట్‌మెంట్‌ను అద్దెకు తీసుకుని అందులో కూలర్లు తయారు చేస్తున్నారు. దీనికి ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ పని చేసేవారంతా బయటకు వచ్చేయటంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం.

'బంద్‌కు అన్ని పార్టీలు కలసి రావడం సంతోషకరం'



విజయవాడ,సూర్యబ్యూరో : ఏపీకి ప్రత్యేక హోదా, హక్కుల సాధనే లక్ష్యంగా చేపట్టిన బంద్‌లో సినీ పరిశ్రమ కూడా పాల్గొనాలని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రత్యేక హోదా ఉద్యమం కోసం అన్ని పార్టీలు కలిసిరావడం హర్షణీయమన్నారు. స్వచ్ఛందంగా అందరూ బంద్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఉద్యోగులు కూడా బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. మధ్యాహ్నం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చలసాని శ్రీనివాస్‌రావు వెల్లడించారు. బంద్‌లో భాగంగా విజయవాడలోని నెహ్రూ బస్టాండ్ ఎదుట పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి, చలసాని శ్రీనివాస్, సీపీఐ నేతలు నిరసన చేపట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా ఉద్యమంలో అన్ని పార్టీలు కలసి రావడం సంతోషకరమని చెప్పారు. సినీ పరిశ్రమ కూడా ఈ బంద్ లో పాల్గొనాలని కోరారు. ఉద్యోగులు కూడా బంద్ కు సంఘీభావం ప్రకటించారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదాను ఇవ్వడంతో పాటు, విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

'ఇది దేశానికి ఉపయోగపడే బడ్జెట్‌లా లేదు'



ఢిల్లీ,సూర్యబ్యూరో : ప్రభుత్వ సొమ్ము తో ఓట్లు కొనుక్కునేలా కేంద్రం ప్రవేశ పెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లా ఇది ఉందని టీడీపీ నేత సుజనా చౌదరి విమర్శించారు. ఇది దేశానికి ఉపయోగపడే బడ్జెట్‌లా లేదని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లా లేదని, బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలా ఉందని, ఐదేళ్లుగా పట్టించుకోకుండా, ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇదని, దీనిపై కోర్టుకు వెళ్లి అనేక అంశాలను సవాల్ చేయొచ్చని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో ఏపీ అంశాలేవీ ప్రస్తావించలేదని, అలాగే, నిరుద్యోగం గురించిన ప్రస్తావన లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించారని విమర్శించారు. ఏపీకి కేంద్ర బడ్జెట్‌లో న్యాయం చేయరని తమకు తెలుసని వ్యాఖ్యానించారు.

దళితుల సొమ్మును దోచుకుంటున్నారు

వైసీపీ నేత మేరుగ

విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దళిత సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగర్జున మండిపడ్డారు. దళితుల సొమ్ము ను చంద్రబాబు పూర్తిగాదోచు కుంటున్నారని నిప్పులు చెరి గారు. విజయవాడలోని వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో మేరుగ నాగార్జున మాట్లాడుతూ 'మా పార్టీ దళితులకు, పేదలకు ఆసరాగా ఉంటుంది. దళితు లుగా ఎవరు పుడతారు అన్న సీఎంకి పాలించే అర్హత ఉందా, సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారు. దళితుల పాఠశా లలు, హాస్టళ్లు మూసేస్తే మా పిల్లలు ఎక్కడ చదవాలి, ఎక్కడ ఉండాలి, దళిత ఉద్యోగులు భయపడుతూ బతుకుతున్నారు. దళితుల భూములు లాక్కుంటు న్నారు. దళితులకి నిలువ నీడ లేకుండా చేసిన చరిత్ర చంద్ర బాబుది. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ఒక దొంగ, కార్పొరేషన్ నిధులు కోట్లు దోచుకుతిన్నాడు. దళితులంతా ఏకమై ప్రతి ఊరు వెళ్లి చంద్ర బాబుని తరిమి కొడదాము. చంద్రబాబు అంతం దళితుల పంతం' అని అన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
2 ఫిబ్రవరి 2019

సంపాదకీయం

editpage@suryaa.com

స్కూలులోకి ఆవులను తోలినందుకు అరెస్ట్

లక్నో : పాఠశాలకు విద్యార్థులు వెళ్లకూడదనో, మరో కారణంతోనో కొందరు వ్యక్తులు స్కూలు భవనంలోకి ఆవులను తోలారు. ఈ విషయాన్ని పాఠశాల సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఇందుకు కారకులైన పలువురిని పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో చోటు చేసుకుంది. యూపీలోని ఉస్రాహర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి కొందరు ఆవులను తోలారు. దీంతో విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ఈ విషయాన్ని పాఠశాల సిబ్బంది జిల్లా అదనపు మెజిస్ట్రేట్ జితేంద్ర కుమార్ కుష్వాహ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు 80 మందిపై కేసు నమోదు చేశారు. పాఠశాలల్లోకి ఆవులను తోలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మధ్యంతర బడ్జెట్..సాధారణ ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌లో ఏముంటుందా అని ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూశారు. ఏముందోనన్న విషయం శుక్రవారం మధ్యాహ్నం 12.30గంటలకు తేలిపోయింది. అధికార పార్టీ ఎంపీల హర్షధ్వానాల నడుమ ఆర్థిక శాఖ ఇన్చార్జి మంత్రి పీయుష్ గోయెల్ జనాకర్షక నిర్ణయాలను ఒక్కొక్కటిగా ప్రకటించారు. మధ్యతరగతికీ, సన్నకారు రైతులకూ, అసంఘటిత రంగ కార్మికలోకానికీ ఈ బడ్జెట్ ఊపిరిపోసింది. ఆశలు రేపింది. పూర్తిస్థాయి బడ్జెట్ కాకపోవడంతో ఏం చేయాలనుకుంటున్నామో చెబుతూ, దేనికి ఎంత కేటాయింపులో వెల్లడించి మిన్నకుంది. అయినప్పటికీ పైన పేర్కొన్న మూడు వర్గాలకూ ఇది చిమ్మ చీకట్లో వెలుగు రేఖలా గోచరించింది. డీ మానిటైజేషన్, జీఎస్టీ వంటి మెరుపు దాడులకు గిలగిలలాడి, ఇప్పుడిప్పుడే తెరిపిన పడుతున్న దేశ ప్రజకు ఈ బడ్జెట్ కచ్చితంగా ఊరటనిచ్చేదే. ఆర్థిక రంగ నిపుణులు, విశ్లేషకుల పరిశీలన, విశ్లేషణ ఎలా ఉన్నప్పటికీ మొత్తం మీద ఇది జనాకర్షక బడ్జెటే. ఆదాయ పన్ను రాయితీలపై విశ్లేషకులు పెదవి విరిచారు. అందరి విశ్లేషణ ఒకలాగానూ, డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ విశ్లేషణ మరొక విధంగానూ ఉంది. బడ్జెట్ రూపొందించడంలో చాలా తెలివిగా వ్యవహరించారని జయప్రకాశ్ అనడం, కేంద్రానికి ప్రశంసే. కేటాయింపులు చేస్తూ ఎక్కడా గతి తప్పలేదన్న ఆయన వ్యాఖ్య అక్షర సత్యం. రాయితీలు ఇవ్వడంలో ఎక్కడ అతి ప్రదర్శించినా అది మొదటికే మోసం తెస్తుందనడంలో సందేహం లేదు. రైతులకు ఆదాయ మద్దతుపై ఎల్లెడలా హర్షం వ్యక్తమవుతోంది. 5ఎకరాల లోపు పొలం ఉన్న సన్నకారు రైతుకు ఏడాదికి 6వేల రూపాయలను మూడు విడతలుగా నేరుగా సంబంధితుల బ్యాంకు ఖాతాలలో జమచేస్తామని చేసిన ప్రకటన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఇప్పటికే అమలు చేస్తున్న రైతు బంధు పథకాన్ని పోలి ఉంది. అసంఘటిత రంగ కార్మికులకు 60ఏళ్లు దాటిన తరవాత నెలకు మూడు వేల రూపాయలు పింఛను వచ్చేలా తీసుకున్న నిర్ణయం కార్మికులలో హర్షాన్ని నింపుతోంది. ఆదాయ పన్ను పరిమితిని 5లక్షల రూపాయలకు పెంచడం, రెండో ఇంటి అద్దెపై కూడా పన్ను మినహాయింపునివ్వడం, వంటి నిర్ణయాలు మధ్య తరగతికి చెప్పలేని ఊరటనిచ్చాయి. సినిమా టికెట్లపై జీఎస్టీని 12శాతం శ్లాబులోకి

ఎవరికి మేలు.. ఎవరికి చేటు!

మార్చడం సినిమా వీక్షకులకు ఆనందాన్నిస్తుంది. పీయుష్ గోయెల్ ప్రసంగిస్తున్నంత సేపూ అధికార పక్షం హర్షాతిరేకాలనూ, ప్రతిపక్షం నిరసనలతోనూ స్పందించాయి. దేశానికి వెన్నెముకయిన రైతు, పన్నును సకాలంలో చెల్లించే మధ్య తరగతి వారికి ఈ బడ్జెట్ విజయోత్సహాన్ని కలిగించింది. ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక లోటుపై భారాన్ని పెంచుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. రైతుకు ఆర్థిక సాయాన్ని అందించాలనే నిర్ణయం 12 కోట్లమందికి లబ్ధిని చేకూరుస్తుంది. కొన్ని వ్యవసాయాధారిత కంపెనీలకు సైతం ప్రయోజనం ఒనగూరుతుంది. గృహ నిర్మాణ రంగానికి ఊతమిచ్చే చర్యలను బడ్జెట్‌లో చేర్చడం బోంబే స్టాక్ ఎక్స్ఛేంజిలోని రియల్ ఎస్టేట్ సూచిని ఎగబాకేలా చేసింది. మూల ఆదాయం నుంచి 20మిలియన్ రూపాయలను వెచ్చించేందుకు ప్రతిపాదించడం ఉత్సాహాన్ని నింపింది. ఇది పెద్దపెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలకు లాభాలను పంచిపెడుతుంది. రైతుకు మద్దతుగా ఇచ్చే నగదు, పింఛను పథకాలకు ప్రధాన్ మంత్రి రైతు సమ్మాన్ యోజనగా పేరు పెట్టారు. ఇక్కడ గమనించాల్సిన కీలక అంశం నామకరణం. గతంలో ఎవరు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినా వారి పేరును దానికి తగిలించేవారు. ఈసారి అలా కాకుండా సర్వజనామోదంగా ఉండేలా, పదవి పేరును పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. రైతుకు నగదు మద్దతు పథకాన్ని ప్రకటిస్తారని అంతా అనుకుంటూనే ఉన్నారు. పింఛను పథకం ఊహాతీతంగా ప్రకటించారు. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచింది.

ఆర్థిక లోటును అధిగమించే అంశంలో మోడీ ప్రభుత్వం వరుసగా రెండోసారి లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. బడ్జెట్‌కూ, లోటుకూ ఇప్పుడు 3.4శాతం వ్యత్యాసముంటుందని అంచనా వేస్తున్నారు. తాజా బడ్జెట్ ప్రతిపక్షాలను షాక్‌కు గురిచేసింది. ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్న తరుణంలో దేశంలో కీలకమైన వ్యవసాయ రంగానికి ప్రకటించిన తాయిలాలు వాటికి మింగుడుపడటం లేదు. ప్రజల్లోకి వెళ్లి ఏం చెప్పాలని ఆలోచించుకుంటున్నాయి. అందుకు తగ్గట్టుగా ఎన్నికల ప్రణాళికలకు వ్యూహ రచనలు చేసుకోవాల్సిందే. అలాంటి అంశాలలో వారు వ్యవసాయ కార్మికులను పరిగణనలోకి తీసుకోవచ్చు. పొలాలపై ఆధారపడి జీవనం సాగించే ఈ కార్మికులకు వాస్తవానికి ప్రధాన మంత్రి కిసాన్ పథకం నుంచి ఎటువంటి ప్రయోజనమూ లేదు. పొలం లేని వారిని కేంద్రం విస్మరించింది. వారికి వార్షిక నగదు అందదు. ఇక రక్షణ శాఖకు వస్తే.. ఆ శాఖకు కేటాయించే నిధులలో అధిక భాగం కొత్త ఆయుధాల కొనుగోలుకే సరిపోతుంది. 2017-18 సంవత్సరానికి 2.85 లక్షల కోట్లను కేటాయిస్తే, ఈసారి దానిని మూడు లక్షల కోట్లకు పెంచారు. ప్రపంచంలో ఆయుధాలను దిగుమతి చేసుకునే అతిపెద్ద దేశం. తాజా బడ్జెట్ రక్షణ రంగానికి ఊపునిచ్చేదే. పొరుగున ఉన్న పాకిస్థాన్, చైనాల రక్షణ రంగ బడ్జెట్ పెంపునకు సరితూగనప్పటికీ, సమంజసంగానే కనిపిస్తోంది.

ఓటు (ఆన్ అకౌంట్) బడ్జెట్

ప్రధాని ఒకే దేశం ఒకే ఎన్నికలు మంచివని చెప్తారు. భాజపా అధ్యక్షులు మాట్లాడుతూ స్థిరమైన పార్టీని ఎన్నుకోండి.సంకీర్ణాల్ని వద్దు.రోజుకో ప్రధాని వుంటే కష్టం అన్నారు.కానీ ఆలోచిస్తే ఏటేటా ఎన్నికలొస్తేనే మంచిదేమోననిపిస్తుంది ఈ సారి బడ్జెట్ చూశాక. విధానాలూ, ప్రణాళికలూ నిధులూ అంటూ వచ్చే పూర్తి బడ్జెట్ కన్నా, ఎన్నికల ముందొచ్చే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కే మెరుపులెక్కువ. అంతోఇంతో ప్రజలు ఊరట పొందే ఊసులు, ఊరింపులు ఎక్కువ. ఎన్డీయే హయాంలోని నాలుగేళ్ల పూర్తి బడ్జెట్లు ఇచ్చిన అభయం కన్నా, నాలుగు నెలల ఖర్చులనుద్దేశిస్తూ వచ్చిన తాత్కాలిక బడ్జెట్ ఎక్కువ ఆశలు రేపుతోంది. ముఖ్యంగా వేతన జీవులు 2014 నుండి ఎదురుచూస్తూ వచ్చిన పన్ను మినహాయింపులు ఈసారి రెట్టింపు చేశారు. పన్ను మినహాయింపు పరిమితిని ఐదు లక్షల రూపాయలకు పెంచడం మంచి నిర్ణయం. పెరుగుతున్న జీవన వ్యయం నేపథ్యంలో అవసరం. అసంఘటిత కార్మికులకు పింఛను సదుపాయం కల్పించడం మరో మంచి నిర్ణయం. మన దేశంలో అసంఘటిత కార్మికులే ఎక్కువ కనుక. ఐదెకరాల లోబడి భూమి కలిగిన చిన్న రైతులకు ఏటేటా ఆరువేల రూపాయల నగదు ప్రత్యక్షంగా చేతికే అందిస్తామన్నది ఒక చిన్న సానుకూల చర్య. అది భూమిలేని వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు కూడా అందించాల్సిన అవసరం ఉంది. అంతకు మించి చేయాల్సినవి కనీస మద్దతు ధర పెట్టుబడి కన్నా యాభై శాతం ఎక్కువగా నిర్ణయించడం, మార్కెట్ అనుసంధానం, గోదాముల నిర్మాణం ఇంకా ఎన్నో. అయితే ఇది తాత్కాలిక బడ్జెట్ కనుక ప్రభుత్వం ఆ మాత్రం రైతు గురించి ఆలోచించడమే మహద్భాగ్యం అనుకొందాం. దేశంలో నిరుద్యోగిత గత నలభై ఐదేళ్ల రికార్డుని అధిగమించి ఆరుశాతంగా నమోదైందని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. యువత ఎక్కువగా ఉన్న దేశం నిరుద్యోగ దేశంగా మిగిలితే సామాజిక, ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుంది. ఉద్యోగ కల్పనలో తన పరాజయాన్ని అంగీకరించి ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సింది. నిర్మాణ రంగానికి చేయూతనివ్వాల్సింది. ఆ దిశగా చర్యలు లేవు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీల అమలులో ఐదేళ్ల పిమ్మట కేంద్రం ఏ స్థానంలో వుందో ఈ ఆఖరు బడ్జెట్లోనైనా తెలియజెబితే బాగుండేది. ఏది ఏమైనా ఎన్నికల హామీల పూర్తి సినిమాకు ముందు ఈ బడ్జెట్ అధికారిక ట్రైలర్. ఆకర్షించింది.

నీతి : అసలు బడ్జెట్ కి వడ్డింపులెక్కువ– కొసరు బడ్జెట్ కి ఊరింపులెక్కువ.

డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం

బడ్జెట్‌లోనూ బడుగు మంత్రమే !



ఇస్మా రాజేష్‌బాబు
96520 39780

- వచ్చే ఎన్నికలే లక్ష్యంగా తుది మెరుగులు
- చివరి బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్దపీట
- సాగునీటి ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు
- అన్నదాతల కోసం ఎకరాకు రూ.10వేలు
- 5న సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- రూ.2లక్షల కోట్లు దాటనున్న బడ్జెట్

'నవ్యాంధ్ర ఏర్పాటైన తరువాత జరగనున్న చివరి బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం బడుగు మంత్రం జపించనుంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవాలని తహతహలాడుతున్న అధికార పార్టీ బీసీల పక్షమని నిరూపించుకునే వరాల జల్లులు కురిపించేందుకు సన్నద్ధమైంది. బుధవారం నుంచి ఫిబ్రవరి 8వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ప్రధానంగా బీసీల సంక్షేమంతో పాటు రైతాంగానికి వెన్ను, దన్నుగా ఉండేలా సాగునీటి ప్రాజెక్టులకు భారీ కేటాయింపులు ఉంటాయని తెలుస్తోంది. ఫిబ్రవరి 5వ తేదీన ఓటాన్ అకౌంట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు.

వచ్చే 2019-2020 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూ. 2లక్షల కోట్లు దాటనుంది. గత ఏడాది బడ్జెట్‌ను రూ. 1,93,000కోట్లతో ప్రతిపాదించారు. కేవలం ఒక్క నిర్వహణ వ్యయమే ప్రతి ఏటా 5 శాతం అదనంగా ఉంటోంది. ఈసారి వృద్ధులు, వికలాంగులు ఇతరుకు పింఛన్ల పెంపుతోపాటు ఉద్యోగులకు డిఏ కోసం అదనంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం రైతన్నల కోసం ప్రవేశపెట్టనున్న రైతురక్ష పథకానికి కూడా ఈ సారి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేసే అవకాశం ఉంది. ఇవి కాకుండా ఇతరత్రా కేటాయింపులు కూడా ఎన్నికల దృష్ట్యా పెంచాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా బడ్జెట్ స్వరూపం మారుతూ వస్తోంది. అంచనా, ఆదాయమూ పెరుగుతోంది. అదే సమయంలో అభివృద్ధి తదితరాలకు చేసే ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. ఎప్పటికప్పుడు ఆదాయం పెంచుకుంటూ వెళుతున్నప్పటికీ రాష్ట్ర అవసరాలకు, బడ్జెట్ అంచనాలకు ఇది సరిపోవడంలేదు. మరోవైపు విద్య, వైద్యరంగాలకు ఈసారి కేటాయింపులు పెంచాలన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ ఏడాది ఇంతవరకు రెవెన్యూ వసూళ్లు రూ. 40వేల కోట్ల వరకు ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు 18 శాతం వరకు ఉందని అధికారులు అంటున్నారు. నాలుగు సంవత్సరాల పాలనలో ఆర్థిక అసమానతలను పరిగణనలోకి తీసుకుని దానికి అనుగుణంగా జనాకర్షక బడ్జెట్‌ను రాష్ట్రప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అలాగే డ్వాక్రా సంఘాల మహిళలకు మూడువిడతలుగా పసుపు కుంకుమ పథకం కింద చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఫిబ్రవరి 1న రూ. 2500, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 3,500, ఏప్రిల్ 5న రూ. 4వేలు వారి ఖాతాల నుంచి తీసుకోవచ్చు. తొలి విడత ప్రతి సభ్యురాలికీ రూ. 10వేల చొప్పున రూ. 8604 కోట్లు, వడ్డీ రాయితీ కింద రూ. 2514 కోట్లు, ప్రస్తుతం ఇస్తున్న రూ. 10వేలకు రూ. 9,400కోట్లు కలిపి రూ. 21 వేల కోట్లు ఇవ్వనున్నారు.

బీసీ సబ్‌ప్లాన్‌కు ప్రత్యేక నిధులు.

బీసీ సబ్‌ప్లాన్ కోసం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించనున్నారు. ఖచ్చితంగా సబ్‌ప్లాన్ కింద బీసీ జనాభాకు, వారు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధికి ఆ నిధులను కేటాయించాల్సిందే. ఇది చట్టం. ధిక్కారించడానికి వీలులేదు. ఇది బీసీలకు మరో భద్రత కల్పించే అంశమని చెప్పవచ్చు. అత్యంత వెనుకబడిన బీసీలకు ఉచిత విద్యుత్ కూడా ప్రకటించారు. రాష్ట్రంలో 2లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశారు. వీరికి రూ. 120 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీరికి రూ. 40కోట్లు ఖర్చు చేయనున్నారు. స్వయం ఉపాధి పథకాల వయో పరిమితిని కూడా 50 నుంచి 60 సంవత్సరాలకు పెంచారు. దీని వల్ల 60 సంవత్సరాల వయసు ఉన్న వారు కూడా స్వయం ఉపాధి లబ్ధిని పొందవచ్చు. విదేశీ విద్యలో ఆర్థిక సాయాన్ని రూ. 10లక్షల నుంచి రూ. 15లక్షలకు పెంచారు. ఉప్పర, మందుల, పాముల, మొండిబండ వంటి పర్లతో ఆయా కులాలను కించపరచడాన్ని నిషేధించారు. ఎవరైనా వీరిని కించపరిస్తే శిక్షార్హులవుతారు. ఇది ఆయా వర్గాల ఆత్మగౌరవాన్ని పెంచే అంశమేనని చెప్పవచ్చు. సంచార జాతిగా ఉన్న ఉప్పర కులస్థుల కోరిక మేరకు భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవచ్చు. ఇలా బీసీ వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుండడంతో వారు సంతోషంగా ఉన్నారు.

రైతుల కోసం భారీ పథకం


అన్నదాతల కోసం ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పేరుతో భారీ పథకాన్ని ఈ బడ్జెట్‌లో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఎకరాలకు రూ. 10వేలు చేయూత ఇచ్చేలా ఏటా రూ. 20వేల కోట్ల పెట్టుబడి సాయం అందించే పథకానికి శ్రీకారం చుట్టనుంది. అలాగే కౌలు రైతులకు కూడా మేలు జరిగేలా నిబంధనలను పటిష్టంగా రూపొందిస్తున్నారు. ఒక్కో ఎకరాలకు ఒక్కో సీజన్‌లో రూ. 5వేల చొప్పున, రెండు సీజన్లకు కలిపి రూ. 10వేలు ఇవ్వాలన్నది ప్రతిపాదన. దీనిని ఎలా అమలు చేయాలన్న అంశంపై కసరత్తు పూర్తయినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యానపంటలు సాగు చేస్తున్న భూ విస్తీర్ణం రెండు కోట్ల ఎకరాలకు పైగా ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా. ఆ లెక్కన ఈ పథకంపై ఒక్కో సీజన్‌లో రూ. 10,000కోట్లు చొప్పున సంవత్సరానికి రూ. 20వేల కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. ఈ పథకం వల్ల 96లక్షల మందికి పైగా రైతులు, కౌలు రైతులకు మేలు చేకూరనుంది. జూన్ 1 వతేదీ నుంచి ఈ అన్నదాత సుఖీభవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.

సమాఖ్యల స్థానంలో కార్పొరేషన్ల ఏర్పాటు

రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు మరింత సాయం అందించేందుకు 11 బీసీ సమాఖ్యలను కార్పొరేషన్లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు బీసీల్లోని కొన్ని వర్గాల సంక్షేమానికి కొత్తగా యాదవ, కురుమల, శెట్టి బలిజ, చేనేత కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న ఫెడరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయం చేస్తున్నా వాటి ఫలాలు కొంతమందికి మాత్రమే అందుతున్నాయి. ఫెడరేషన్లకు ఉన్న పరిమితి దృష్ట్యా ప్రభుత్వ సాయం ఎక్కువమందికి చేరడంలేదన్న నేపథ్యంలో ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 11 ఫెడరేషన్ల ద్వారా ఆయా వర్గాల వారికి వ్యక్తిగత రుణాలు ఇచ్చే వెసులుబాటు ఉండదు. కనీసం 10 నుంచి గరిష్టంగా 15 మంది సభ్యులు కలిసి ప్రాథమిక సంఘంగా ఏర్పడి సహకార చట్టం కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ సంఘం ఫెడరేషన్‌కు అనుబంధంగా ఉండాలి. కేవలం స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ఆర్థిక సాయం అందించేందుకు మాత్రమే ప్రభుత్వం ఫెడరేషన్లకు నిధులను ఇస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఎక్కువగా అవగాహన ఉండడంలేదు. నమోదు చేసుకోవడంలో ఉన్న క్లిష్టత దృష్ట్యా ఎక్కువ మంది ఫెడరేషన్ల సాయానికి దూరంగానే ఉండిపోతున్నారు. స్వయం ఉపాధి కోసం వ్యక్తిగత, బృంద రుణాలు ఇచ్చే అధికారం కార్పొరేషన్లకు ఉంటుంది. ప్రభుత్వ కార్యక్రమాలను కార్పొరేషన్ల ద్వారా నేరుగా అమలు చేయవచ్చు. ఆయా వర్గాల సంక్షేమం కోసం కొత్త పథకాలకు రూపకల్పన చేసే అధికారం ఉంటుంది. కార్పొరేషన్లను కంపెనీల చట్ట ప్రకారం ఏర్పాటు చేస్తారు. 11 బీసీ ఫెడరేషన్లకు సంబంధించిన సామాజిక వర్గాల జనాభా సుమారు 70లక్షలకు పైగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సాధికార సర్వే ద్వారా గుర్తించింది. కానీ ఫెడరేషన్లకు అనుబంధంగా ప్రాథమిక సంఘాలుగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు కేవలం 4.24లక్షల మంది (25,496 ప్రాథమిక సంఘాలు) మాత్రమే ఉన్నారు. వీరికి మాత్రమే సాయమందుతోంది. ప్రస్తుం రజక, నాయిబ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర), కృష్ణ బలిజ, శాలివాహన, మేదర, బట్రాజ, కల్లుగీత కార్మికులు, విశ్వబ్రాహ్మణ, వాల్మీకి (బోయ) ఫెడరేషన్లు ఉన్నాయి. ఇలా బీసీల కోసం ప్రభుత్వం మరిని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడానికి సమాయత్తమవుతోంది.



బ్యాలట్ బడ్జెట్



పులవర్తి ప్రభు విజయవాడ

- అన్నదాతలపై కరుణ
- అసంఘటిత కార్మిక రంగంపై చల్లని చూపు
- మధ్య తరగతిని ఆకట్టుకున్న పీయుష్
- ఎన్డీయే హయాంలో ఈస్థాయి నజరానాలు లేవు
- సాధారణ ఎన్నికలే లక్ష్యంగా ఆర్థిక ప్రణాళిక రూపకల్పన

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి, మరోసారి కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బీజేపీ పావులు కదుపుతోంది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు. మళ్లీ ప్రజలందరినీ ఆకట్టు కోవాలంటే.. అందరికీ ప్రయోజనం కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండాలి. సరిగ్గా దీనినే అనుసరించారు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బడ్జెట్‌ను పీయుష్ గోయల్ ద్వారా ప్రవేశపెట్టారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే, వరుసగా వరాల జల్లును కురిపించారు. ఎన్డీఏ హయాంలో ఈ స్థాయిలో నజరానాలెప్పుడూ అందించలేదనే చెప్పాలి. ఊహించినట్టుగానే ఎన్నికల వేళ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో నరేంద్రమోడీ సర్కారు పలు ప్రజాకార్షక పథకాలకు పెద్దపీట వేసింది. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేలా సంచలనాత్మక రీతిలో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఓటర్ల మనోభావాలను సంతృప్తి పరిచేలా బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు.. ఇలా అన్ని వర్గాలను ఆకర్షించేవిధంగా.. గోయల్ తన బడ్జెట్‌లో తాయిలాలు కురిపించారు. వేతన జీవులకు మోడీ సర్కారు భారీ ఊరటనిచ్చింది. ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని ఏకంగా రెట్టింపు చేస్తూ.. మధ్యతరగతి ఉద్యోగులపై వరాల జల్లు కురిపించింది. ఇప్పటివరకు వార్షికాదాయం రెండున్నర లక్షలు దాటితే ఉద్యోగులు పన్ను కట్టాల్సి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని ఏకంగా 5 లక్షలకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక, గృహ రుణాలు, ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్ కలిపి ఆరున్నర లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను ఉండబోదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న మూడు కోట్ల మంది మధ్యతరగతి ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. స్టాండర్డ్ డిడక్షన్ 50 వేలకు పెంచినట్టు ప్రకటించిన గోయల్.. పొదుపు ఖాతాలపై వచ్చే వడ్డీ 10 వేల నుంచి 40 వేలకు పెంచుతున్నట్టు తెలిపారు. నెలకు 50 వేల జీతం వరకు టీడీఎస్ వర్తించబోదని, సొంతిల్లు అద్దెకు ఇస్తే వచ్చే ఆదాయంపై రెండున్నర లక్షల వరకు పన్ను ఉండదని స్పష్టం చేశారు. ఇవన్నీ మధ్యతరగతి ఓటర్లను సంతృప్తిపరిచే నిర్ణయాలే కావడం గమనార్హం. వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు మోడీ సర్కారు ముందుకొచ్చింది. ఎన్నికల నేపథ్యంలో అన్నదాతలను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ఒక కొత్త పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం ద్వారా చిన్నసన్నకారు రైతులకు ఏడాదికి 6వేల నగదు సాయం నేరుగా అందజేస్తామని, ఐదెకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాలకు ఈ నగదును మళ్లిస్తామని గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు తాయిలాలు ప్రకటించింది. వేతన జీవులకు పన్ను మినహాయింపు పరిమితిని రెట్టింపు చేసింది. ఆదాయ పన్ను పరిమితిని రూ. 5లక్షల వరకు పెంచింది. ప్రస్తుతం పన్ను మినహాయింపు పరిమితి రూ. 2.5 లక్షలుగా ఉన్న విషయం తెలిసిందే. పన్ను మినహాయింపు పరిమితి రెట్టింపు వల్ల ఉద్యోగులకు రూ. 12,500 వరకు భారం తగ్గుతుంది. సెక్షన్ 80 సీ కింద రూ. 1.5 లక్షల ఇన్వెస్ట్‌మెంట్లు, రూ. 5 లక్షల పన్ను మినహాయింపు కలుపుకుంటే మొత్తంగా రూ. 6.5 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. దీని వల్ల 3 కోట్ల ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. 60 ఏళ్ల వయసు పైనున్న వారు (80 ఏళ్ల లోపు) రూ. 3 లక్షల వరకు మినహాయింపు ఉంది. 80 ఏళ్లు, ఆపైన వయసు ఉన్నవారు రూ. 5 లక్షల వరకు పన్నుమినహాయింపు ఉంది. 2017 బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రూ. 2,50,001 లక్షల నుంచి రూ. 5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారి పన్ను శ్లాబ్‌పై రేటును 10 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. దీని వల్ల పన్ను చెల్లింపుదారుడికి ప్రతి ఏడాది రూ. 12,500 ఆదా అయ్యింది. వాస్తవానికి 1984 తర్వాత ఒకే పార్టీ సంపూర్ణ ఆధిక్యంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు 2014లోనే సాధ్యమైందని, తమ పనితీరును చూసి మళ్లీ బీజేపీ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం లేదు అని ఆ పార్టీ బీజేపీ నేత అనురాగ్ ఠాకుర్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తమ పనితీరు తెలియకుండానే, మోదీని నమ్మి 282 సీట్లను కట్టబెట్టారని, ప్రస్తుతం ప్రధాని చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. అందుకే ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ తన అబద్ధపు వాగ్దానాలతో రికార్డు నెలకొల్పితే, గతం కంటే ఎక్కువ సీట్లలో గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించనున్నామని ఉద్ఘాటించారు. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో 400కి ఎంపీ సీట్లలో విజయాన్ని టార్గెట్‌గా నిర్ణయించుకుంది. ఈ అర్థం వచ్చే రీతిలో హిందీలో అబ్‌కీ బార్... 400 కే పార్ అనే నినాదాన్ని తెరపైకి తీసుకొచ్చింది.

> నరేంద్రమోడీ సర్కారు పలు ప్రజాకర్షక పథకాలకు పెద్దపీట వేసింది. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేలా సంచలనాత్మక రీతిలో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఓటర్ల మనోభావాలను సంతృప్తి పరిచేలా బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు.. ఇలా అన్ని వర్గాలను ఆకర్షించే విధంగా.. గోయల్ తన బడ్జెట్‌లో తాయిలాలు కురిపించారు. వేతన జీవులకు మోడీ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఆదాయపన్ను మిన హాయింపు పరిమితిని ఏకంగా రెట్టింపు చేస్తూ.. మధ్యతరగతి ఉద్యోగులపై వరాల జల్లు కురిపించింది. ఇప్పటివరకు వార్షికాదాయం రెండున్నర లక్షలు దాటితే ఉద్యోగులు పన్ను కట్టాల్సి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని ఏకంగా 5 లక్షలకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక, గృహ రుణాలు, ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్ కలిపి ఆరున్నర లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను ఉండబోదని స్పష్టం చేసింది.





ఇది కాస్తంతైనా న్యాయమేనా?: విజయ్‌మాల్యా

న్యూఢిల్లీ: భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా దర్యాప్తు సంస్థలను ఉద్దేశిస్తూ.. న్యాయం ఎక్కడుంది అంటూ ట్వీట్ చేశారు. తనకు సంబంధించిన దాదావు రూ.13వేల కోట్ల ఆస్తులను దర్యాప్తు సంస్థలు జప్తు చేశాయని ఆయన వెల్లడించారు. తాను చెల్లించాల్సిన రుణాలు రూ.9వేల కోట్లు కాగా, ఇప్పటికే రూ.13వేల కోట్ల ఆస్తులను జప్తు చేశారని, ఇంకా ఇది ఎంత దూరం వెళ్తుందని ప్రశ్నించారు. ప్రతి రోజు ఉదయం తన ఆస్తులను అధికారులు జప్తు చేశారనే వార్తతోనే నిద్ర లేస్తున్నాను. వాటి విలువ ఇప్పటికే రూ.13వేల కోట్లు దాటిపోయింది. తాను చెల్లించాల్సిన రుణం వడ్డీతో సహా రూ.9వేల కోట్లు అని బ్యాంకులు చెప్తున్నాయి. ఇంకా ఈ జప్తు ఎంత దూరం వెళ్తుంది? ఇది న్యాయమేనా? అని మాల్యా ట్వీట్ చేశారు. బ్యాంకుల కన్సార్టియం తరవున అప్పు రికవరీ ట్రిబ్యునల్‌కు చెందిన అధికారులు ఇటీవల మాల్యా ఆస్తులను జప్తు చేశారు. దీంతో మాల్యా ఈ విధంగా ట్వీట్ చేశారు. భారత్‌లోని అప్పులు సెటిల్ చేసేందుకు బ్యాంకులు ఇంగ్లండ్‌లోని నా డబ్బు కావాలనుకుంటున్నాయని ఆరోపిస్తూ మాల్యా పలు ట్వీట్లు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్థిక నేరగాళ్ల చట్టం కింద పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించిన తొలి భారతీయ వ్యాపారి మాల్యా. ఇటీవల ముంబయిలోని ప్రత్యేక న్యాయస్థానం మాల్యాను ఈ విధంగా ప్రకటించింది.



1-2-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		&	నిఫ్టీ
ఆరంభం	36,146.55	ఆరంభం	10,851.35
గరిష్ఠం	36,258.28	గరిష్ఠం	10,980.25
కనిష్ఠం	35,996.68	కనిష్ఠం	10,819.60
ముగింపు	**36,469.43**	ముగింపు	**10,893.65**
మార్పు (పా)	212.74	మార్పు (పా)	62.70
మార్పు (శా)	0.59	మార్పు (శా)	0.58

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,389.55	+62.97	+0.56
S&P BSE SENSEX Next 50	31,780.20	+271.22	+0.86
S&P BSE 100	11,120.92	+66.10	+0.60
S&P BSE Bharat 22 Index	3,399.73	-5.55	-0.16

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
CENTRUM	36.25	+4.15	+12.93
KRBL	360.05	+26.35	+7.90
JETAIRWAYS	255.90	+18.50	+7.79
JUBLFOOD	1,354.85	+95.20	+7.56
HEROMOTOCO	2,807.35	+195.30	+7.48

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DHFL	111.45	-24.40	-17.96
VEDL	162.30	-35.20	-17.82
STRTECH	222.55	-23.50	-9.55
BANKINDIA	94.85	-7.80	-7.60
ZEEL	356.50	-23.95	-6.30

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
XISBANK	716.40	234.52	3253300
MARUTI	6956.55	166.53	240469
SBIN	284.30	131.38	4499756
YESBANK	185.65	128.15	6748777
VEDL	162.30	116.38	7114432

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**71.2442**	యూరో	**81.5380**
యన్	**65.20**	పౌండ్	**93.2867**

వేతన జీవికి నూతన కానుకలు

- ఐదు లక్షల వరకు పన్ను లేదు
- రెండు ఇళ్లకు అద్దె మినహాయింపు
- సొంత ఇంటి కల సాకారం సులువు
- 24 గంటల్లోనే రిఫండ్లు
- రూ. 8 లక్షలలోపు ఆదాయం ఉంటే పేదలే
- సేవింగ్స్, పెట్టుబడులపై వడ్డీ రాయితీలు
- గ్రాట్యుటీపై పన్ను మినహాయింపులు





న్యూఢిల్లీ: బడ్జెట్ వేతన జీవికి భారీ ఊరటనిచ్చింది. గత కొన్ని బడ్జెట్లలో మధ్యతరగతికి, ఉద్యోగులకు అనుకున్న స్థాయిలో లబ్ధి లభించలేదు. దాదావు ప్రతిసారి నిరాశే మిగిలింది. ఈసారి మాత్రం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆదాయవు పన్ను కలలను మోదీ ప్రభుత్వం సాకారం చేసింది. దాదావు మూడు కోట్ల మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా దీన్నుంచి లబ్ధి పొందనున్నారు.

ఈసారి బడ్జెట్‌లో ఆదాయ పన్ను మినహాయింవు ఖాయమని చాలామంది నివుణులు భావించారు. దీనికొక కారణం ఉంది. ఇటీవల మోదీ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి 10శాతం రిజర్వేషన్లను కల్పించింది. ఈ క్రమంలో రూ.8 లక్షల లోవు ఆదాయం ఉన్నవారిని పేదలుగా పేర్కొంది. అటువంటప్పుడు అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న వారి నుంచి పన్ను వసూలు చేయడం ఎంతవరకు సబబు అనే విమర్శలను ఎదుర్కొంది. మరోపక్క ఎన్నికలూ ఉండటంతో ప్రభుత్వం ఆదాయ పన్ను మినహాయింవు పరిధిని మధ్యస్తంగా రూ.5 లక్షలకు పెంచింది. దీనికి అదనంగా రూ.6.5లక్షల ఆదాయం ఉండి కొన్ని రకాల పెట్టుబడులు పెట్టిన వారికి కూడా వూర్తి పన్ను మినహాయింవును ఇచ్చింది. ఆదాయవు పన్ను స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.40 వేల నుంచి రూ. 50 వేలకు పెంచింది. దీంతోపాటు పోస్టల్, బ్యాంక్ డిపాజిట్లపై వచ్చే వడ్డీపైనా రూ.40 వేల వరకు రాయితీని ఇచ్చింది. అంతేకాదు, రూ.10 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని గ్రాట్యూటీగా అందుకొనే వారికి కూడా ఉపశమనం కల్పించారు. రూ.20లక్షల వరకు గ్రాట్యూటీపై పన్ను మినహాయించారు.

ఇంటి కలలు సాకారం ఇలా: ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 54 కింద, ఒక ఇంటికి సంబంధించి వర్తించే మూలధన పన్ను మినహాయింవుని ఇప్పుడు రెండు ఇళ్లకు పెంచారు. ఈ క్రమంలో ఆ మొత్తం రూ.2కోట్లకు మించకూడదు. అయితే ఒక వ్యక్తికి ఈ మినహాయింవు జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే వర్తిస్తుంది.

రెండు అద్దెలకు మినహాయింవు: పిల్లల చదువు రీత్యా కుటుంబం ఒక చోట.. తాను మరో చోట ఉండే ఉద్యోగులకు పీయూష్ గోయల్ భారీ ఊరటనిచ్చారు. అటువంటి వారు రెండు చోట్ల ఇళ్లపై చెల్లించే అద్దెలకు మినహాయింవునకు క్లెయిమ్ చేసుకోవచ్చు. దీంతో పాటు ఉద్యోగులు చెల్లించిన అద్దెకు పన్ను మినహాయింవును రూ.2.4లక్షలకు పెంచారు. ద్రవ్యోల్బణాన్ని ఆర్థిక మంత్రి మరో పన్నుగా అభివర్ణించారు. మధ్యతరగతి, వేతన జీవులు గృహరుణాల చెల్లింవుల్లో రూ.2లక్షల వరకు పన్ను మినహాయింవును ఇచ్చారు.

పన్ను చెల్లింవుదారులు దాదావు రెట్టింవు: ప్రత్యక్ష పన్ను ఆదాయం 2013–14తో పోలిస్తే దాదావు రెండింతలైంది. అప్పట్లో రూ.6.38 లక్షల కోట్లు ఉండగా.. ఇప్పుడది రూ. 12లక్షల కోట్లను దాటింది. ముఖ్యంగా పెద్ద నోట్ల రద్దు, నల్లధనం కట్టడికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఫలితాన్నిచ్చాయని పీయూష్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. పన్ను చెల్లింవుదారుల సంఖ్య కూడా 3.79 కోట్ల నుంచి 6.85 కోట్లకు చేరింది.

24 గంటల్లో రీఫండ్లు: ఆదాయవు పన్ను రీఫండ్లు వేగవంతం కానున్నాయి. వీటిని 24 గంటల్లో పరిష్కరించి నిధులను విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో అన్ని పన్ను రిటర్నుల అంచనాలను కంప్యూటరీకరిస్తామన్నారు. పన్ను చెల్లింవుదారులకు, అధికారులకు ఎటువంటి సంబంధం లేకుండా చేస్తామన్నారు. ఇది వాస్తవ రూపంలోకి వస్తే అవినీతి మరింత తగ్గే అవకాశం ఉంది.

బడ్జెట్‌తో మార్కెట్లలో జోష్

- ఒకానొక సమయంలో 665 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- లాభాల స్వీకరణతో చివరకు 213 పాయింట్లతో ముగిసిన సెన్సెక్స్
- 63 పాయింట్లు పెరిగిన నిఫ్టీ




ముంబై: ప్రజాకర్షక మధ్యంతర బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేపథ్యంలో, మార్కెట్లలో జోష్ కనిపించింది. దీనికి తోడు కీలమైన వడ్డీ రేట్లను పెంచబోమని అమెరికా ఫెడ్ రిజర్వ్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లతో పాటు, దేశీయ మార్కెట్లపై కూడా ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో, గురువారం నాటి ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 213 పాయింట్లు లాభపడి 36,469కి పెరిగింది. నిఫ్టీ 63 పాయింట్లు ఎగబాకి 10,894 వద్ద స్థిరపడింది. ఒకానొక సమయంలో సెన్సెక్స్ 665 పాయింట్లు లాభపడింది. అయితే, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో లాభాలు తగ్గిపోయాయి. ట్రేడింగ్ లో ఆటో, ఎనర్జీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా, ఐటీ, ఇన్ఫ్రా స్టాకులు లాభపడ్డాయి. మెటల్, బ్యాంకింగ్ స్టాకులు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ లో హీరో మోటో కార్ప్, మారుతి సుజుకి, హెచ్సీఎల్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ లు టాప్ గెయినర్స్ గా నిలిచాయి. టాప్ లూజర్స్ లో వేదాంత, యస్ బ్యాంక్, కోల్ ఇండియా, ఎస్బీఐ, ఐసీఐసీఐ సంస్థలు ఉన్నాయి.

పడిపోయిన రూపాయి విలువ: బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొద్దిసేపటి ముందు రూపాయి విలువ పతనమైంది. శుక్రవారం ఉదయం ట్రేడింగ్ ఆరంభమయ్యాక నిలకడగా ఉన్న రూపాయి విలువ ఆ తర్వాత 9 పైసలు పతనమైంది. దీంతో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.71.17కు చేరింది. మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనుండటం, ముడి చమురు ధరలు పెరగడం వంటివి ప్రధాన కారణాలుగా నిలిచాయి. బడ్జెట్‌లో భారీ పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందనే అంచనాలతో రూపాయి బలహీనపడింది.

గురువారం రూపాయి డాలర్‌తో పోలిస్తే 4పైసలు బలపడి రూ.71.08 వద్ద ముగిసింది. గురువారం మార్కెట్లలో ఎఫ్ఐఐలు భారీ ఎత్తున కొనుగోళ్లు జరిపారు. రూ.3వేల కోట్లకు పైగా విదేశీ పెట్టుబడిదారులు కొనుగోళ్లు జరిపారు.

జనవరిలో పెరిగిన వాహన విక్రయాలు

- టాటామోటార్స్ రికార్డు స్థాయి సేల్స్
- 12,067 వాహనాలను విక్రయించిన టయోటా కిర్లోస్కర్
- హుందాయ్ 45,803 వాహనాల విక్రయం



ముంబై: నూతన సంవత్సరం సెంటిమెంట్ కారణంగా జనవరి, 2019లో టాటా మోటార్స్ వాహనాలు రికార్డు స్థాయిలో విక్రయమైనట్లు సంస్థ పేర్కొంది. అయితే దేశీయంగా టాటామోటార్స్‌కు చెందిన కమర్షియల్, పాసింజర్ వెహికిల్స్ సేల్స్ గత సంవత్సరంలో పోలిస్తే విక్రయాల విషయంలో 8 శాతం అభివృద్ధి మందగించింది. గత ఏడాది 59,441 వాహనాలు విక్రయమవగా, ఈ ఏడాది 54,919 వాహనాలు విక్రయమయ్యాయి. అయితే ఏప్రిల్ 2018, జనవరి 2019 మధ్యకాలంలో దేశీయమార్కెట్‌లో 21 శాతం అభివృద్ధి చోటుచేసుకుని 552,887 వాహనాలు విక్రయమవగా, గత ఏడాది ఇదే సమయంలో మొత్తం 458,205 వాహనాలు విక్రయమయ్యాయని సంస్థ తెలిపింది.

12,067 వాహనాలను విక్రయించిన టయోటా కిర్లోస్కర్: ప్రముఖ టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశీయ మార్కెట్‌లో జనవరి 2019లో మొత్తం 11,221 వాహనాలను విక్రయించినట్లు తెలిపింది. ఇదే సమయంలో ఎటియోస్ వాహనాలు 846 విక్రయించినట్లు పేర్కొంది. మొత్తంగా 12,067 వాహనాలు విక్రయించినట్లు టయోటా సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా టయోటా కిర్లోస్కర్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ రాజా మాట్లాడుతూ జనవరి సెంటిమెంట్ ఉన్నప్పటికీ దేశీయ మార్కెట్‌లో విక్రయాలు మందగించాయి. నూతన సంవత్సరంలో కామ్రీ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ వెహికిల్ డీలర్‌షిప్‌ను ఇండియా మర్కెట్‌లో ప్రవేశపెట్టిందని తెలిపారు.

హుందాయ్ 45,803 వాహనాల విక్రయం: దేశంలో కార్ల రూపకల్పనలో రెండవ అతిపెద్ద సంస్థగా పేరొందిన హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్(హెచ్ఎంఐఎల్) జనవరి 2019లో దేశీయంగా మొత్తం 45,803 వాహనాలను విక్రయించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ నేషనల్ సేల్స్ హెడ్ వికాస్ జైన్ మాట్లాడుతూ జనవరి 2019లో హుందాయ్ మోటార్స్ సేల్స్ విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన సంస్థగా నిలిచింది. ఈ సమయంలో ఆల్ న్యూ సాంత్రో, గ్రాండ్ ఐ 10, ఎలైట్ ఐ 20, క్రెటా, నెక్స్‌ట్ జెన్ వెర్నా మొదలైన వాహనాలు విక్రయమయ్యాయి. కాగా తాజాగా ప్రకటించిన బడ్జెట్ వాహన విక్రయాలకు అనువుగా ఉంటుందని భావిస్తున్నామన్నారు.

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..!

ఎన్నికల సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రియల్ ఎస్టేట్‌రంగానికి ఉపశమనం కలిగించేలావుంది. ఫలితంగా స్థిరాస్థిరంగం మరింత వృద్ధిచెంది, మరింతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయి. గృహ కొనుగోలుదారులకు ఆశాజనకంగా ఉంది.

– ప్రశాంత్ సోలమాన్, మేనేజింగ్ డైరెక్టర్, ఛింటెల్స్ ఇండియా

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కారణంగా ఈ ఆర్థిక సంవత్సరం అంతానికి మరిన్ని హౌసింగ్ ప్రాజెక్టులు అనుమతులు పొందనున్నాయి. అదేవిధంగా బినామీ ప్రాపర్టీ యాక్ట్ ప్రవేశపెట్టడం వలన రియల్ ఎస్టేట్‌రంగంలో పారదర్శకత మరింత పెరుగుతుంది.

–శివం సిన్హా, వ్యవస్థాపకుడు, సీఈఓ, ఇండియాసెట్జ్ ఇన్ఫ్రా సర్వీసెస్




నవభారతానికి నాంది పలికేలా ఈ బడ్జెట్ ఉంది. అన్నివర్గాల అభివృద్ధికి దోహదపడేదిగా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. దేశప్రజలకు సంక్షేమంలో బలమైన హామీని ఈ బడ్జెట్ అందిస్తోంది. ప్రభుత్వ ధ్యేయమైన సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ త్వరలోనే సాధ్యంకానుంది

–రితేస్ అగర్వాల్, వ్యవస్థాపకులు, ఓయో హోటల్స్ అండ్ హోమ్స్



కేంద్రం తాజాగా ప్రకటించిన బడ్జెట్ టెక్నాలజీ రంగానికి ఊతమిచ్చేదిగావుంది. ఇది డిజిటల్ ఇండియా విస్తృతికి దోహదం చేస్తుంది. దేశంలోని ప్రతీ పౌరునికి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. లక్ష గ్రామాలు డిజిటల్ గ్రామాలుగా మారనున్నాయి.

–సుమన్ రెడ్డి, ఎండీ, పెగాసిస్టమ్స్ ఇండియా



మధ్యంతర బడ్జెట్ కారణంగా ఉత్పాదక, నిర్మాణ రంగాలకు అత్యధిక ప్రయోజనం చేకూరనుంది. తద్వారా గ్రామీణ ప్రాంతాలలో అత్యంతవేగంగా అభివృద్ధి జరిగేందుకు అవకాశముంది. గ్రామీణాభివృద్ధికి రూ. 19 వేల కోట్లు కేటాయించడం అభినందనీయం.

– అశ్విన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్



యూనియన్ బడ్జెట్–2019 ఉత్పాదక, రియల్ ఎస్టేట్‌రంగానికి ఊతమిచ్చేదిగావుంది. అదేవిధంగా ప్రజాసంక్షేమానికి, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలావుంది. అయితే ఉత్పాదకరంగానికి మరింత చేయూత అవసరం.

– రాకేష్ రెడ్డి, డైరెక్టర్ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్



ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ హెల్త్ ఇండియాకు అంకితమైనదిగా కనిపిస్తోంది. ఈ బడ్జెట్ ఇటు పట్టణ, అటు గ్రామీణ ప్రజల సంక్షేమానికి దోహదపడేలావుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం నేషనల్ సెంటర్ ఏర్పాటు అభినందించదగినది.

–సంగీతారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్ గ్రూప్

బడ్జెట్ అన్నిరంగాలవారికి ఆశాజనకంగా ఉంది. సంఘటిత, అసంఘటిత కార్మికులకు మేలు చేసేదిగా ఈ బడ్జెట్ ఉంది. సామాన్యులకు సాయమందించేదిగా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారికి మేలు చేకూర్చనుంది.

–మహేంద్ర సింఘీ, ప్రెసిడెంట్, దాల్మియా సిమెంట్



నిర్మాణ, ఉత్పాదకరంగాలు కునారిల్లుతున్న ప్రస్తుత తరుణంలో వెలువడిన ఈ బడ్జెట్ ఆయారంగాలకు ఆశాజనకంగా మారింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు ఉత్పత్తికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ రూపొందించడం అభినందనీయం.

–అమిత్ గుప్తా, డైరెక్టర్, విక్రమ్ సోలార్

ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతివారికి, రైతులకు ప్రాధాన్యత కల్పించారు. అలాగే రూ. 5 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించడం వారికి మేలు చేసేదిగావుంది.

– ఫరాన్ పెట్టీవాలా, ఈడీ, అఖండ్ జ్యోతి ఐ హాస్పిటల్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నేషనల్ ఎడ్యుకేషన్ మిషన్‌కు రూ. 38,572 కోట్ల కేటాయించడం కారణంగా విద్యార్థులు, యువత ఎంతో లబ్ధి పొందనున్నారు. అదేవిధంగా విద్యారుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా అభినందనీయం

– ప్రశాంత్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శారద యూనివర్శిటీ

మొత్తంమీద ఈ బడ్జెట్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా రూపొందించినట్టు కనిపిస్తోంది. ఇది 2022 నాటికి నవభారతాన్ని సృష్టిస్తుంది. అదేవిధంగా ఎన్నికలను ఉద్దేశించిన ప్రవేశపెట్టిన బడ్జెట్‌గాఉంది. విద్యారంగంపై మరింత దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

– సంజయ్ గుప్తా, వైస్ చాన్సలర్, వరల్డ్ యూనివర్శిటీ ఆఫ్ డిజైన్

ఈ మధ్యంతర బడ్జెట్ ఎంఎస్ఎంఈల వ్యాపారాభివృద్ధికి ఊతమిచ్చేలావుంది. అలాగే మధ్యతరగతి వర్గానికి ఆదాయపు పన్నుపరంగా ఎంతో లబ్ధిచేకూరనుంది. పర్యాటకరంగంపై కూడా దృష్టి సారించినందుకు ఆర్థిక మంత్రికి అభినందనలు.

– వినీత్ బుధ్కీ, సీఈఓ, ఫౌండర్, గైడ్తో వరల్డ్ ట్రావెల్ ప్రైవేట్ లిమిటెడ్

పీయూష్ గోయల్‌పై జైట్లీ ప్రశంసలు



న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రిగా తాత్కాలిక బాధ్యతలు చేపట్టిన పీయూష్ గోయల్ రైతులు, పేదల అనుకూల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రశంసలు గుప్పించారు. వైద్య చికిత్స కోసం జైట్లీ అమెరికా వెళ్లడంతో ఆయన స్థానంలో తాత్కాలికంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించిన పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో శుక్రవారం 2019–20 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. బడ్జెట్‌ను వృద్ధికి ఊతమిచ్చేలా, ద్రవ్యపరంగా కచ్చితత్వంతో కూడుకుని పేదలు, రైతుల అనుకూలమైనదిగా మలచడంలో అద్భుతంగా కృషిచేశారని పీయూష్ గోయల్‌ను అరుణ్ జైట్లీ అభినందించారు. దేశంలోని మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు చర్యలు చేపట్టారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరుస్తూ ఆర్థిక వ్యవస్థ ముందున్న సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా బడ్జెట్‌కు రూపకల్పన చేశారని జైట్లీ ట్వీట్ చేశారు.




దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ఈ బడ్జెట్ ఉండనుంది. అన్నిరంగాలకూ సమాన ప్రాధాన్యత ఇచ్చినట్టు వెల్లడవుతోంది. గ్రామీణ ప్రాంతాలతో పాటు వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలుస్తోంది. రవాణా సదుపాయాలకు పెద్దపేట వేశారు.

–అన్షుమన్, చైర్మన్, సీఈఓ, సీబీఆర్ఈ

ప్రధానమంత్రి శ్రమయోగి మన్ ధన్ యోజన అనేది అటల పెన్షన్ యోజన(ఏపీవై)కి పొడిగింపులా ఉంది. ఇపుడు దీనిని అసంఘటిత రంగానికి కూడా వర్తింపజేయడం అభినందనీయం. దీనివలన దేశంలోని చాలామందికి ప్రయోజనం చేకూరనుంది.

– అశోక్ వర్మ, సోషల్ సెక్టార్ లీడర్, పీడబ్ల్యూసీ ఇండియా.



దేశంలోని ప్రతీఒక్కరికీ ప్రయోజనం కలిగేలా కేంద్ర ఆర్థికమంత్రి ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేశారు. అన్నిరంగాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ బడ్జెట్ కారణంగా మార్కెట్ ఆశాజనకంగా పయనించేందుకు అవకాశాలున్నాయి.

–మహేష్ బాలసుబ్రహ్మణ్యన్, ఎండీ, సీఈఓ, కోటక్ జనరల్ ఇన్సూరెన్స్

దేశంలోని రోడ్లు, రవాణా వ్యవస్థ అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట వేయడం ముదావహం. జాతీయ రహదారుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో టూరిజం రంగం వృద్ధి చెంది యువతకి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

– సునీల్ గుప్తా, ఎండీ, సీఈఓ, అవిష్ ఇండియా

విక్రయాల్లో రెడ్‌మీ 6 ఏ టాప్



హైదరాబాద్: ప్రముఖ రెడ్‌మీ 6ఏ సెప్టెంబరు 2018లో విడుదల చేసినప్పటి నుంచి అత్యుత్తమ రీతిలో విక్రయాలు జరుపుకుంటున్న స్మార్ట్ ఫోనుగా ఉందని ఐడీసీ మంత్లీ స్మార్ట్‌ఫోన్ ట్రాకర్ నవబరు 2018లో ప్రకటించింది. దీనిని ఎంఐ సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా షియోమి ఇండియా క్యాటగిరీస్, ఆన్‌లైన్‌సేల్స్ అధికారి రఘు రెడ్డి మాట్లాడుతూ రెడ్‌మీ 6 అత్యుత్తమ స్మార్ట్ ఫోన్ కావడాన్ని ఆనందంగా బావిస్తున్నాం. 2014లో మేము విక్రయాలను ప్రారంభించినప్పటి నుంచి ఇది ప్రతిష్టాత్మకంగా మారింది. అభిమానులు ఇదే తరహా ఆదరణ చూపించాలని కోరుకుంటున్నామని అన్నారు.

నిప్పాన్ పెయింట్ ఎక్స్‌ప్రెస్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: అసియాలో అగ్రగామి పెయింట్ ఉత్పాదక సంస్థగా పేరొందిన నిప్పాన్ పెయింట్ తాజాగా నిప్పాన్ పెయింట్ ఎక్స్‌ప్రెస్‌ను లాంచ్ చేసింది. ఇది భారత్‌లో తొలి వినూత్న కార్‌పెయింటింగ్, కేర్ సెంటర్ కాన్సెప్ట్. ఈ సందర్భంగా నిప్పాన్ పెయింట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ షాయో థో హాక్ మాట్లాడుతూ భారత్‌లో నూతన ఉత్పత్తుల మార్కెట్‌కు అనేక అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలోనే మేము గ్రీన్ ఎఫిషెన్సీని ప్రవేశపెట్టినందుకు ఆనందంగా ఉన్నాం. ఈ నూతన పెయింటింగ్ విధానం ఎకో ఫ్రెండీకి దోహదపడుతుంది. అత్యాధునిక విధానాలను అనుసరించిన ఈ ఉత్పత్తిని తీర్చిదిద్దామని తెలిపారు.

పీయుష్ గోయల్ నోట పదేపదే 'కోట్ల' మాట

న్యూఢిల్లీ : బడ్జెట్ అంటేనే గణాంకాల గారడీ. అంకెలతో కుస్తీ, పద్దులు ఖాతాలపై కసరత్తే అధికంగా కనిపిస్తుంది. పార్లమెంట్‌లో పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ అడుగడుగునా పదాల వల్లెవేత సాగింది. బడ్జెట్ ప్రసంగంలో గోయల్ పలుమార్లు కోట్లు, ప్రభుత్వం, భారత్, పన్ను వంటి పదాలను అధికంగా వాడారు. బడ్జెట్ ప్రసంగంలో ఆయన కోట్లు అనేపదాన్ని ఏకంగా 80 సార్లు ప్రయోగించగా, విల్ అనే మాటను 76 సార్లు, ప్రభుత్వం అనే పదాన్ని 60 సార్లు వాడారు. ఇక పన్నును 46 సార్లు, లక్షలను 32 సార్లు బడ్జెట్ స్పీచ్‌లో ప్రస్తావించారు. ఇక సంవత్సరం అనే పదాన్ని 29 సార్లు, కూడా అంటూ 28 సార్లు మాట్లాడారు. పెంపు అనే పదాన్ని 23 సార్లు ప్రస్తావించారు.

శ్రీచైతన్య విద్యార్థుల మలేషియా, సింగపూర్ టూర్

హైదరాబాద్: భారతదేశంలో పాఠశాల విద్యకు పెట్టిందిపేరుగా నిలిచిని శ్రీచైతన్య స్కూల్ ప్రైమరీ స్థాయి నుంచే ఒలింపియాడ్, హైస్కూల్ నుండే ఐఐటీ, జేఈఈ, నీట్‌లకు శిక్షణను అందిస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రికార్డు విజయాలను సాధిస్తూ అగ్రస్థానంలోకి దూసుకువెళుతోంది. సంస్థ విద్యార్థుల కోసం ఎడ్యుకేషనల్ టూర్స్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 105 మంది విద్యార్థులతో, 10 మంది ఉపాధ్యాయులతో 8 రోజుల పాటు మలేషియా, సింగపూర్, దేశాల్లో టూర్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. విద్యార్థులకు ఇది జీవితాంతం గుర్తుండిపోతుందని స్కూల్ నిర్వాహకులు పేర్కొన్నారు.



గోయల్ బడ్జెట్‌పై ప్రజల స్పందన

- ఏపీకి సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు
- కేవలం ఎన్నికలు కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంది

తిరుపతి ప్రజల అభిప్రాయం

తిరుపతి,సూర్యబ్యూరో: నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులు, మధ్యతరగతి ప్రజలకోసమని చెబుతున్నారని అది వాస్తవం కాదని తిరుపతి స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గోయల్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ స్వామినాథన్ కమిటీ నివేదికను ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పిందని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, గిట్టుబాటు ధరతోపాటు 50శాతం మించితే తప్ప వారికి ఆదాయం చేకూరదని స్వామినాథన్ కమిటీ నివేదికలో ఉందని అన్నారు. ఇవాళ రైతులకు గిట్టుబాటు ధర లేక, తీవ్ర నష్టాలు రావడంతో దేశవ్యాప్తంగా 13 లక్షల మంది రైతలు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్ కంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్ చాలా మెరుగ్గా ఉన్నాయని వారన్నారు. మోదీ బడ్జెట్ అంకెల గారడీగానే కనిపిస్తుందని, సామాన్యులకు కళ్లలో కారం కొట్టే బడ్జెట్ ఉందని తిరుపతి స్థానికులు అన్నారు. ఎన్నికల ముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తానని మోదీ వాగ్ధానం చేశారని, దానికి సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. అలాగే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. మరో వంద రోజుల్లో మోదీ పాలన ముగియనుందని, 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా, నిరుద్యోగులకు కేవలం రూ. 2వేలు నిరుద్యోగ భృతి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. జీఎస్టీ తీసుకువచ్చి ఉన్న పళ్ళు ఊడగొట్టారని, ఇప్పుడు సినిమా టిక్కెట్లపై జీఎస్టీ తగ్గిస్తామని బడ్జెట్‌లో చెప్పారని, నిత్యావసర ధరలపై జీఎస్టీ తగ్గించకుండా సినిమా టిక్కెట్లపై తగ్గిస్తే ఏం ఉపయోగమని వారన్నారు. ఏపీకి సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. కేవలం ఎన్నికలు దగ్గరకొచ్చాయి కాబట్టి ప్రజలను మభ్యపెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.



నష్టపోతే ఆవేదన ఉండదా?

- దక్షిణాదిలో ఏం అభివృద్ధి చేశారు?
- రాష్ట్రంలో ఎవరికి ఊడిగం చేస్తారు?
- తెలుగువాళ్లకి పౌరుషం లేదనుకుంటున్నారా?
- రక్తం పొంగిపోతోంది
- రాష్ట్రానికి చేసిన సాయమేంటో చెప్పండి
- వెంకయ్యకు పనిష్మెంటా? ప్రమోషనా?
- కేంద్రాన్ని ప్రశ్నించిన సీఎం చంద్రబాబు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీలను విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీలో మండిపడ్డారు. ఎప్పుడూ లేని విధంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీవ్ర స్వరంతో మాట్లాడారు. కేంద్రం ఏపీకి అన్ని ఇస్తుందన్న బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణు కుమార్ రాజు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని సీఎం మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన సాయమేంటో చెప్పాలంటూ సభలో అందరి ముందూ ఆయన్ను నిలదీశారు. తెలుగువాళ్లకు పౌరుషం లేదనుకున్నారా? అంటూ విష్ణుకుమార్‌రాజు, బీజేపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో ఎవరికి ఊడిగం చేస్తారు?

రాష్ట్రం నష్టపోతే ఆవేదన ఉండదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఎన్ని నిధులిచ్చారో, వాటిని ఒకసారి ఏపీతో పోల్చి చూడాలని సీఎం హితవు పలికారు. "ఎవరికోసం నిధులిస్తారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, దిల్లీలో ఎన్ని సంస్థలు ఉన్నాయి. ఎవరబ్బ సొమ్ము అనుకుంటున్నారు. వినేవాళ్లు ఉంటే మీ ఇష్టప్రకారం మాట్లాడతారు. సాధారణ పౌరుడుకి ఉండే ఆసక్తి, ప్రజాప్రతినిధిగా ఉండే అర్హత మీకు లేదు. రక్తం పొంగిపోతోంది. రాష్ట్రంలో ఎవరికి ఊడిగం చేస్తారు? అడిగేవారు లేరనుకుంటున్నారు. మమ్మల్ని ఏం చేస్తారు? జైల్లో పెడతారా? మీ ఇష్ట ప్రకారం తమాషాలు ఆడుతున్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడితే సహకరించాల్సిందిపోయి సిగ్గు వదిలిపెట్టి మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ వదిలిపెట్టం. బీజేపీ నేతలను తిరగనివ్వం" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వెంకయ్యకు పనిష్మెంటా? ప్రమోషనా?

బీజేపీ హయాంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏం అభివద్ధి చేశారని చంద్రబాబు నిలదీశారు. దక్షిణాది నుంచి ప్రస్తుతం ఏ ఒక్కరైనా కేంద్ర మంత్రిగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. అన్యాయం చేసింది కాక తిరిగి తమనే విమర్శిస్తారా అని మండిపడ్డారు. "దక్షిణాది నుంచి కేంద్రమంత్రిగా వెంకయ్య నాయుడు ఉండేవారు. వీళ్లు కోపంతో ఆయన్ను కూడా తీసుకెళ్లి ఉపరాష్ట్రపతిని చేసేశారు. అది పనిష్మెంటా, ప్రమోషనా అనేది దేవుడికే తెలియాలి. దేశంలో దక్షిణాది భాగం కాదా? కాంగ్రెస్ హయాంలోనూ ఉత్తరాది వారు ప్రధానిగా ఉంటే దక్షిణాది వ్యక్తిని రాష్ట్రపతిగా ఉంచడం వంటివి చేసేవారు. ఈశాన్య రాష్ట్రాలతో సహా సముచిత స్థానం ఇచ్చి గౌరవించేవారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న దత్తాత్రేయను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక నుంచి ఉన్న అనంతకుమార్ మతిచెందారు.

ఒక్క సదానంద గౌడ మ్త్రామే మిగిలారు. దక్షిణాదిలో ఎంతమంది మన్త్రులకు ఎన్ని ఫోర్ట్‌ఫోలియోలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. మనోభావాలను ఎలా కాపాడతారు? ఉపన్యాసాలు ఎలా ఇస్తారు? దక్షిణాదిలో ఖాతా తెరవలేదు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గెలుస్తాం అని చెబుతారు. ఎలా గెలుస్తారు? అశాస్త్రీయ విభజన జరిగింది. దిల్లీలో కేంద్ర మన్త్రుల ఇంటింటికీ తిరిగాను. ప్రధాని మోదీ ఎక్కడికొస్తే అక్కడ కలిశాను.

న్యాయం చేస్తారనే తిరిగాను.

నాకోసం తిరగలేదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఈ నేలపై వుట్టిన ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయా లని కోరుతున్నా" అని చంద్రబాబు అన్నారు.

హోదా హుష్‌కాకి...రైల్వే జోన్ తూచ్...



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : దేశ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాలను బడ్జెట్‌లో మమఅనిపించే ప్రయత్నం చేసిన నరేంద్రమోదీ సర్కార్ ఏపీపై మాత్రం కరుణించలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మళ్లీ యావత్ ఆంధ్ర ప్రజానీకం మోసపోయిందన్న ఆగ్రహం ఏపీ ప్రజానికంలో వెల్లువెత్తుతోంది. నాలుగున్నరేళ్ళుగా ఏపీ పట్ల జరిగిందే మళ్ళీ పునరా వృతమవుతోందని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పక్షాలు గళమెత్తుతాయి. గత నాలుగు బడ్జెట్‌లతోపాటు ప్రస్తుత మధ్యంతర బడ్జెట్‌లోనూ ఏపీకి మాత్రం ఈసమెత్తు న్యాయం జరగలేదన్న వాస్తవం తేటతెల్లమైంది. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఆర్థికమంత్రి పీయూష్ గోయెల్ ప్రసంగంలో ఎక్కడా ఏపీ ప్రస్తావన లేదు. తెలుగు ఎంపీలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోన్న విభజన హామీలు కానీ, కడప ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు, విశాఖ రైల్వే జోన్, రాష్ట్రానికి పన్నుల్లో రాయితీలు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇలాంటి వాటిలో దేనిని కేంద్రంలోని మోదీ సర్కార్ పట్టించుకోలేదన్న ఆందోళన ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి వస్తోంది. విశాఖకు రైల్వే జోన్ పక్కా అంటూ రెండు, మూడు రోజులుగా కొందరు బీజేపీ నేతలు హడావుడి చేసిన విషయం తెలిసిందే. దేశ సార్వత్రిక ఎన్నికలతోపాటు ఏపీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కాబట్టి ఈ సారి రైల్వే జోన్ ఏర్పాటుకు అనుకూలంగా కేంద్రం నుంచి నిర్ణయం రావచ్చని భావించిన ఏపీ ప్రజలకు మళ్లీ మోడీ సర్కార్ నిరాశే మిగిల్చింది. బీజేపీ నేతలు చంకలు గుద్దుకోని చేసిన ప్రకటనలు కూడా అమలుకు నోచుకోకపోవడంతో ఏపీపై కేంద్రానికి ఉన్న వివక్ష ఏపాటితో అర్థమవుతోందని అన్ని రాజకీయ పక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఏపీ పట్ల కేంద్రం నిర్లక్ష్యంపై ఏపీలో అధికార టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, వామపక్షాలు, ప్రజలు, ప్రజా సంఘాలు కేంద్రం తీరుపై మండ ఎడుతున్నాయి. బడ్జెట్ రోజే ఏపీలో ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపు మేరకు బంద్ జరిగింది. ఈ బంద్‌కు ఉద్యోగ, ప్రజా సంఘాలు మద్దతు పలికా యి. అయితే వైసీపీ, జనసేన, బీజేపీ బంద్‌కు దూరంగా ఉండాలని నిర్ణయిం చాయి. మరోవైపు బంద్‌కు టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలు మద్దతు ప్రకటిం చాయి. అత్యవసరమైతే తప్ప బంద్‌లో పాల్గొనకూడదనేది తమ పార్టీ విధాన మని, ఈ బంద్‌లో తాము పాల్గొనడం లేదని జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఒక పక్క బంద్ మరోవైపు పార్లమెంట్‌లో బడ్జెట్. జనమంతా ఉత్కంఠగా టీవీల ముందు అతుక్కుపోయారు. కానీ మళ్ళీ మామూలే. విభజన హామీల ఊసేలేదు.

రైల్వే జోన్ ఊసేది: విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మళ్లీ హ్యాండిచ్చింది. విభజన హామీ మేరకు విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించాల్సి వుంది. కానీ, శుక్రవారం కేంద్ర తాత్కాలిక ఆర్థిక మంత్రి పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ రైల్వేజోన్ అంశాన్ని ఆయన మాట మాత్రం కూడా ప్రస్తావించలేదు. కానీ ఈ సారి బడ్జెట్‌లోనూ మోదీ సర్కార్ విశాఖ రైల్వే జోన్‌పై నిరాశే మిగిల్చింది.

హోదాకు బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ హామీ ఏమైంది?: ఏపీకి ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని గతంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఏపీ ఎంపీలు హోదా కోసం ఎప్పుడు పార్లమెంటులో ఆందోళన చేసినా దానికి బదులుగా ప్రత్యేక ప్యాకేజీ ఇప్పటికే ప్రకటించామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించేది. 14 వ ఆర్థిక సంఘం నివేదిక ఆధారంగా ప్రత్యేక హోదా అమలులో లేదని పలుమార్లు బీజేపీ సర్కార్ ప్రకటించింది. అయితే హోదా ఇవ్వని కేంద్ర ప్రభుత్వం దానికి ప్రత్యామ్నాయంగా పేర్కొన్న ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ తన ప్రభుత్వ చివరి బడ్జెట్‌లోనూ పెట్టకపోవడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హోదాకు బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ అని ప్రకటించిన కేంద్రం అసలు ఏ మేలు ఏపీకి చేసే ఉద్దేశంలో లేదని అన్ని రాజకీయ పక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నిజంగా ఏపీపై కేంద్రానికి ప్రేమనే ఉంటే హోదా ఇవ్వకపోయినా కనీసంగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి వాటి కింద ఎంతో కొంత నిధులు ప్రకటించిన నాటి నుంచి మంజూరు చేస్తూ వచ్చేదని, కానీ ఏపీకి న్యాయం చేసే ఉద్దేశం కేంద్రానికి లేదని రాజకీయ పక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

మొదటి పేజీ తరువాయి

లోపభూయిష్టమైన తీర్మాన కాపీలు మాత్రమేనని ఆరోపిస్తూ చింపేసినాం



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీకి విభజన హామీలు అమలు చేసి, ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ అసెంబ్లీ, శాసనమండలిలో శుక్రవారం తీర్మానం చేయడం జరిగింది. అయితే ఈ తీర్మాన ప్రతులను బీజేపీ ఎమ్మెల్సీలు చింపేశారు. దీంతో అటు అసెంబ్లీలో.. ఇటు మండలిలో టీడీపీ వర్సెస్ బీజేపీగా పరిస్థితులు మారిపోయాయి. ఈ వ్యవహారంపై బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ స్పందిస్తూ లోపభూయిష్టమైన తీర్మాన కాపీలను మాత్రమేగా ఆరోపిస్తూ చింపేసినట్లు స్పష్టం చేశారు. పోలవరం గూర్చి మాట్లాడే హక్కు ఏపీ చంద్రబాబుకు లేదని మాధవ్ చెప్పుకొచ్చారు. కేంద్రం చొరవతోనే అన్ని ప్రాజెక్టులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులు ఎక్కడ కేంద్ర ప్రభుత్వం తీర్చాల్సిన అవసరం లేదన్నారు. పోలవరం భాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ప్రస్తుతం అంచనాలు పెరిగాయి. దీనిపై మాట్లాడం శోచనీయం. పోలవరం నిర్మాణంలో చంద్రబాబు సొంత నిర్మాణాలుగా వ్యవహరిస్తున్నారు. ఉక్కు పరిశ్రమ విషయంలో రైల్వే జోన్ విషయంలో సహకారం లభించలేదు. మంగళగిరి ఎయిమ్స్‌లో త్వరలో ఓపీ స్టార్ట్ అవుతుంది. ఈ రోజు తీర్మానం మేము బాయ్‌కాట్ చేసాం. టీడీపీ వారు మాపై దాడి చేయడం జరిగింది. తీవ్రమైన పదజాలం వాడారు వాటిని తీవ్రం ఖండిస్తున్నాం. ప్రధాన మంత్రి కిసాన్ ఫండ్ అనేది ఒక వరంగా ప్రజలకు అందిస్తున్నాం. ఎస్సీ ఎస్టీ ఫండ్ పెంచాం. ప్రత్యేక మత్స్యశాఖ ఏర్పాటు చేసాం. బీజేపీ ప్రభుత్వం ప్రజలపై వరాల జల్లు కురిపించింది అని ఈ సందర్భంగా మాధవ్ స్పష్టం చేశారు.

చావగొట్టి చెవ్వులు మూసిన చందంగా కేంద్ర బడ్జెట్

విజయవాడ, మేజర్‌న్యూస్ః గత ఐదు సంవత్సారాల కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు చేసిన వాగ్దానాలు అమలు చేయలేదని ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జంబులయ్య విమర్శించారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర కల్పించకుండా,కౌలు రైతులను పట్టించుకోలేదన్నారు. రుణవిమోచన చట్టం తీసుకురావాలని రైతులు ఉద్యమాలు చేస్తే బడ్జెట్ లో ప్రస్తావనే లేదన్నారు. గతంలో కంటే రైతుల ఆత్మహత్యలు 26 శాతం పెరిగాయని. జి.యస్.టి వల్ల ఇన్ ఫుట్స్ ధరలు పెరిగాయి. పురుగుమందుల మీద 12 శాతం, బయోఉత్పత్తుల మీద 18శాతం ధరలు పెంచారని, ఎరువుల 4శాతం పెంచారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.6 వేలను వాస్తవ సాగుదారలైన కౌలు రైతులకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఈ పెట్టుబడి సాయం సాగు చెయ్యని భూస్వాములు, భూజమానులే కాజేస్తారని ఆయన పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

జాతిని కాపాడుదాం



సోమవారం ఎన్నికల సంఘం అధికారులను కలిసి అభిప్రాయాలు చెబుతామని తెలిపారు. ఈవీఎంలకు సంబంధించిన డాక్యుమెంట్‌ను కూడా ఎన్నికల సంఘానికి అందజేస్తామన్నారు. ఈవీఎంలపై రాజకీయ పక్షాలతో పాటు ప్రజలకు కూడా అనేక అనుమానాలున్నాయని వివరించారు. భవిష్యత్ కార్యాచరణపై ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సేవ్ ది నేషన్-సేవ్ డెమోక్రసీ పేరుతో ఎన్డీయేతర పక్షాలు శుక్రవారం సమావేశమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్, డెరాక్ ఒబ్రెయిన్, కనిమొళి, శరద్ యాదవ్, శరద్ పవార్, ఆంటోని, అహ్మద్ పటేల్, రాంగోపాల్ యాదవ్, కోదండరామ్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

మోడీ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని దుయ్యబట్టారు. ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. రూ.30వేల కోట్లు అనిల్ అంబానీకి నేరుగా లబ్ధి చేకూర్చారన్నారు.

బడుగుల ఊసెక్కడ?

బిల్లు ప్రవేశపెట్టి జనాభా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని ఉద్యమాలు చేస్తోన్న బీసీల డిమాండ్‌ను కూడా పట్టించుకోవకపోడం బాధాకరమని వ్యాఖ్యానిస్తున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 71ఏళ్లు గడుస్తున్నా..బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బీసీ సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని ఎంతో కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచినా పట్టించుకోకపోవడం బాధాకరం. కాగా..అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు కూడా 10 శాతం రిజర్వేషన్లు పెట్టి వ్యవస్థను తప్పుదారి పట్టిస్తున్నారు. కాని ఉద్యోగ, రాజకీయ, పాలన రంగాలలో బి.సిలకు కనీస ప్రాతినిధ్యం లేని బి.సి కులాలను గత 71 సం.రాలుగా పట్టించుకోవడంలేదు. రాజకీయ రంగంలో బి.సి ల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసింది. కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్లో 70 సంవత్సరాల బి.సి ల ప్రాతినిద్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయంజరిగిందో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టవలసిన ఆవశ్యకతను తెలుపుతుంది. అలాగే ఇక ఉన్నత స్థాయి అదికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు దార దత్తం చేయబడినవి. ప్రధానమంత్రి కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు కాబడి ఉన్నవి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్టులలో అగ్రకులా వారే ఉన్నారు. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలే ఉన్నారు. సుప్రీంకోర్టు లో 33 ఉండగా మొత్తం అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంత



వరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి. ఇలా న్యాయవ్యవస్థ రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు.

దేశ జనాభాలో అధిక భాగమైన బీసీల అభివృద్ధిని పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు కోకొల్లలు. జనాభా ప్రకారం అన్ని వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసి, రాజ్యాధికారంలో వాటా ఇచ్చినప్పుడే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని బడుగు నేతలు సూచిస్తున్నారు.

ఎలక్షణ బడ్జెట్

పన్ను పడదు. సెక్షన్ 80సి ఆదాయపన్ను చట్టం కింద ఇచ్చే మినహాయింపు లక్షన్నర కూడా ఇందులో కలిసి ఉంటుంది. స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని 40వేల నుంచి 50వేల రూపాయలకు పెంచారు. ఇది మూడు కోట్ల మంది వేతన జీవులు, పింఛనర్లకు ఇది అదనపు ప్రయోజనం. బ్యాంకులు లేదా పోస్టాఫీసు డిపాజిట్లపై వచ్చే వడ్డీ మినహాయింపును పదివేల నుంచి 40వేల రూపాయలకు పెంచారు. అద్దె రూపేణా వచ్చే మొత్తంపై టాక్సు విధించే మొత్తాన్ని లక్షా 80వేల నుంచి 2లక్షల40వేల రూపాయలకు పెంచారు. రెండో సొంత ఇంటి అద్దెపై పన్నును మినహాయించారు. మధ్య తరగతి వారు కుటుంబ నిర్వహణలో ఎదుర్కొనే పిల్లల ఫీజులు, తల్లితండ్రుల సంరక్షణకు అయ్యే ఖర్చు, ఉద్యోగి వేరొక చోట ఉండాల్సి వస్తే ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మినహాయింపును ఇవ్వాలని నిర్ణయించినట్లు గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. ఆదాయ పన్ను చట్టం 54వ సెక్షన్ కింద క్యాపిటల్ గెయిన్స్ ప్రయోజనాన్ని పెంచాలని నిర్ణయించారు. ఇది రెండు కోట్ల రూపాయల వరకూ పరిగణనలోకి తీసుకుంటారు. దీన్ని జీవిత కాలంలో ఒకేసారి పొందేలా నిబంధన విధించారు.


ప్రధాన్ మంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పథకం

అసంఘటిత రంగ కార్మికుల కోసం గోయల్ ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకంలో 60ఏళ్ళు నిండిన కార్మికులకు నెలకు మూడు వేల రూపాయల పింఛను వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం కార్మికులు నెలకు వంద రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. 29ఏళ్ళ వయసు నుంచి నెలకు వంద రూపాయల చొప్పున చెల్లించాలి. 19ఏటనే ఈ పథకంలో చేరితే నెలకు 55 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. వీరికి 60ఏళ్ళు నిండిన తరవాత మూడువేల రూపాయల చొప్పున పింఛను అందుతుంది. కార్మికుడు చెల్లించినంత మొత్తాన్ని కేంద్రం తన వాటాగా జమచేస్తుంది. ఆర్థిక లోటు లక్ష్యాన్ని అందుకోవడంలో రెండోసారి ప్రభుత్వం విఫలమైంది. ఈ ఏడాదికి 3.3శాతం లక్ష్యం కాగా, 2020-21 నాటికి 3శాతం సాధించాలని లక్ష్యం పెట్టుకుంది. 2019-20లో లక్ష్యాన్ని సాధించలేకపోవడానికి కారణం రైతులకు ఆర్థిక సాయాన్ని అందించేందుకు 20వేల కోట్లను కేటాయించడం.

తెలుగు రాష్ట్రాలకు ఝలక్

చూపించిందని పలువురు విమర్శిస్తున్నారు. మిషన్ కాకతీయ. భగీరథ పథకాలకు నిధులు కేటాయించాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినప్పటికీ, నిధుల కేటాయింపుకు కేంద్ర ఆర్థికమంత్రి ఆసక్తి ప్రదర్శించకపోవడంపై అధికారపార్టీ నేతలు మండిపడుతున్నారు. కేంద్ర మధ్యంతర బడ్జెట్‌పై నిజామాబాద్ ఎంపీ కవిత స్పందిస్తూ ఇది నిస్సందేహంగా ఎన్నికల బడ్జెటేనని అన్నారు. పన్ను సంస్కరణలు మధ్య తరగతి, వేతన జీవులకు ఊరటనిస్తాయన్న ఆమె, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశంలో కేంద్రం విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వ ఘనతలు చెప్పుకున్న పీయూష్ గోయల్ కేంద్రం వైఫల్యాలను ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. మధ్యంతర బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ, రాష్ట్రానికి కేంద్రం అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణలోని సింగరేణికి రూ.1850 కోట్లు, ఐఐటీ హైదరాబాద్‌కు రూ.80కోట్లు, ములుగులో ఏర్పాటు చేయనున్న ట్రైబల్ యూనివర్సిటీ-రూ.4కోట్లు కేటాయించింది. ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజనచట్టంలో హామీనిచ్చినప్పటికీ, అమలులో తీవ్ర జాప్యం జరిగిందన్న విమర్శలుండనే ఉన్నాయి. ఇక వచ్చే విద్యాసంవత్సరం నుంచి ట్రైబల్ యూనివర్సిటీలో కోర్సుల నిర్వాహణకు సన్నాహాలు చేస్తున్న తరుణంలో కేంద్రం అరకొర నిధులు కేటాయించడం ద్వారా మరోసారి వివక్ష ప్రదర్శించినట్లయిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఆశలపై 'మోడీ' నీళ్లు : తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రబుత్వం రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరాకు ఏటా రూ.8వేలు అందచేస్తానని ప్రకటించింది. ఎన్నికల సమయంలో దీన్ని రూ.10వేలకు



పెంచుతున్నట్లు మెనిఫెస్టోలో ప్రకటించింది. అలాగే త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో జరగున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్కడి ప్రభుత్వం రైతులకు వరాల జల్లు కురిపించింది. ఏటా ఎకరాకు రూ.10వేలు అందజేస్తానని ఇటీవల ఆ రాష్ట్ర సీఎం ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రంలో పలు జనాకర్షక పథకాలను ప్రకటించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సైతం జనాకర్షక పథకాలు ప్రారంభిస్తుందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉండదన్న భరోసాతో పథకాలు ప్రారంభించారు. అయితే శుక్రవారంనాడు కేంద్రం ప్రవేశపెట్టిన ఓట్-ఆన్-అకౌంట్' బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ రాష్ట్ర ప్రభుత్వ పాలకుల ఆశలకు ఝలక్ ఇచ్చారు. తెలంగాణా ప్రభుత్వం గత ఏడాది నుంచి రైతు బందు పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద ఏడాదికి సుమారు రూ.15 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా హెక్టారుకు రూ.6వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు కాకుండా నేరుగా అందజేయనున్నట్లు ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల పాలకులు ఆవాక్కయ్యారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే నిధులతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం కొంతైనా తీరనుందని భావించారు. అయితే ఏపీలో మాత్రం ఈ పథకాన్ని ఇంకా అమలు చేయడంలేదు. ఈ ఏడాది నుంచి అమలు చేయనున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

తెలుగు రాష్ట్రాల రైతులకు అదనపు సహాయం...

సార్వత్రిక ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రైతులకు కేంద్రం వరాలుకురిపించింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా పేద రైతులకు ఏడాదికి రూ. 6000 ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఐదు ఎకరాల్లోపు భూమి ఉండే ప్రతి రైతుకు మూడు వాయిదాల్లో ఈ మొత్తం చెల్లించనున్నారు. నేరుగా వారి ఖాతాల్లోకి ఈ సొమ్మును బదిలీ చేయనున్నట్లు ఆర్థికమంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

ఈ పథకంతో 12 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ ఖజానాపై రూ. 75వేల కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. 2018 డిసెంబర్ నుంచి ఈ పథకం అమలులోకి వస్తుందని ప్రకటించారు.

దేశంలోని రైతులతో పోలిస్తే తెలంగాణ రైతులు అదృష్టవంతులు. కేంద్రం ప్రకటించిన ఆర్థిక సహాయం, రైతుబందు.. ఒక రైతుకు సంవత్సరానికి ఎకరాకు రూ.16వేలు అంద నుంది.


రైతుల ఆదాయం ఇక రెట్టింపు?

న్యూఢిల్లీ : దేశంలోని చిన్న, సన్నకారు రైతులను ఆదుకునేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' అనే కొత్త పథకాన్ని శుక్రవారం పార్లమెంట్‌కు సమర్పించిన మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దీని కోసం 75 వేల కోట్ల రూపాయలను కేటాయించారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఏటా ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ పథకం లక్ష్యం. 2022 నాటికి దేశంలోని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం అని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ఈ కొత్త పథకంతో సాకారం అవుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభు వ్యాఖ్యానించారు. అప్పుడు భారతీయులు 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరింత సగౌరవంగా జరుపుకోవచ్చని ఆయన అన్నారు. ఆయన మాటల్లో నిజం ఉందా? ఆయన వ్యాఖ్యలు నిజమవుతాయా?ఐదు ఎకరాల లోవు భూమి ఉన్న రైతులకు ఏడాదికి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం అంటే నెలకు 500 రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం అన్న మాట. ఓ రైతు కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉన్నారను కుంటే వారిలో ఒక్కొక్కరికి రోజుకు 3.3 రూపాయల సహాయం అందుతుందన్న మాట. ప్రస్తుతం దేశంలో వ్యవసాయం వద్ధి రేటు జీడీపీలో 2.5 శాతం ఉంది. అది పన్నెండు శాతానికి పెరిగితే తప్పించి రైతుల ఆదాయం రెట్టింపు కాదని వ్యవసాయ నిపుణులు ఇప్పటికే అంచనా వేశారు. మరి మూడు సంవత్సరాల కాలంలో 2.5 శాతం ఉన్న వృద్ధి రేటు 12 శాతానికి చేరుకోవడం ఎలా సాధ్యం? రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు గత బడ్జెట్‌లో 20 వేల కోట్ల రూపాయలను కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని కొత్త పథకం పేరిట 75 వేల కోట్ల రూపాయలకు పెంచారు. రైతు బడ్జెట్‌ను మూడుంబావు రెట్లు పెంచినంత మాత్రాన 2.5 శాతం ఉన్న వ్యవసాయం వృద్ధి రేటు 12 శాతాన్ని ఎలా తాకుతుంది? నరేంద్ర మోడీ ప్రభుత్వం హయాంలో వివిధ వ్యవసాయ పంటల కనీస మద్దతు ధరలు పడిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డెక్కారు. 2018లో దేశవ్యాప్తంగా రైతులు పలు సార్లు ఆందోళనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారిని మంచి చేసుకోవడం కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులకు తాయిలం ప్రకటించారు.

మధ్యంతర బడ్జెట్ ముఖ్యాంశాలు




- రైల్వేలకు బడ్జెటరీ సపోర్ట్ కింద రూ. 64587 కోట్లు.
- మిజోరం, మేఘాలయా రాష్ట్రాలు రైల్వేతో అనుసంధానం.
- బ్రాడ్ గేజ్ మార్గాల్లో ఇప్పటికే తొలగిపోయిన కాపలాలేని లెవల్ క్రాసింగ్‌లు.



- ఈశాన్య భారతావని కూడా మౌలిక రంగ అభివృద్ధిని చూస్తోంది.
- ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి రూ. 15166 కోట్లు కేటాయింపు.
- గడచిన ఐదేళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తి 10 రెట్లు పెరిగింది.
- గడచిన ఐదేళ్లలో 34 కోట్ల జన్ ధన్ అకౌంట్ల ప్రారంభం.
- ప్రత్యక్ష పన్నుల ద్వారా ఆదాయం రూ.12 లక్షల కోట్లు.
- 80 శాతం పెరిగిన పన్ను చెల్లింపుదారుల సంఖ్య.
- ఆదాయపు పన్ను పరిమితి రూ. 5 లక్షలకు పెంపు.
- ఇప్పటి వరకు ఉన్న పన్ను పరిమితి రూ. 2.50 లక్షలు
- ఇక పేద, మధ్య తరగతి ప్రజలంతా 0 నుంచి 5 శాతం పన్ను పరిధిలో మాత్రమే.
- సినిమా పరిశ్రమ 12 శాతం జీఎస్టీ పరిధిలోకి.



- సినిమా షూటింగ్ అనుమతులకు సింగిల్ విండో.
- రోజుకు 27 కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం.
- దేశం విడిచి పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను వదిలే సమస్యే రాదు.
- అందరినీ ఇండియాకు రప్పించి బకాయిలు వసూలు చేస్తాం.
- బినామీ ఆస్తుల వివరాలన్నీ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వాటిని అటాచ్ చేశాం.
- 3 లక్షలకు పైగా బినామీ కంపెనీలను డీ రిజిస్టర్ చేశాం.
- గడచిన సంవత్సరం కోటి మందికి పైగా పన్ను చెల్లించారు.



- స్వతంత్ర భారతావనిలో ఇంత మంది నుంచి రిటర్న్‌లు దాఖలు కావడం ఇదే తొలిసారి.
- వచ్చే ఐదేళ్లలో ఇండియా 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా రూపాంతరం చెందుతుంది.
- 'ఈజ్ ఆఫ్ బిజినెస్' తో పాటే 'ఈజ్ ఆఫ్ లివింగ్'
- మరిన్ని విమానాశ్రయాలు రానున్నాయి.
- ఇన్‌లాండ్ వాటర్‌వేస్‌కు పెద్ద పీట.
- పట్టణాలను మరింత పరిశుభ్రం చేస్తాం.
- శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు మరిన్ని కేటాయింపులు.



- డిజిటల్ ఇండియా కలను సాకారం చేసి చూపిస్తాం.
- అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, ఆర్థిక లావాదేవీలు డిజిటల్ మాధ్యమంగానే చర్యలు.
- ఇండియాను కాలుష్య రహిత భారతావనిగా మార్చేందుకు చర్యలు.
- ఎలక్ట్రిక్ వాహనాలకు మరిన్ని రాయితీలు.
- ట్రాన్స్‌పోర్ట్ విప్లవంలో ప్రపంచానికే ఆదర్శంగా మారనున్న భారతావని.
- సరుకు రవాణా రంగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహం.

ఇప్పటి వరకు మేము ఏమేమీ చేశామంటే

న్యూఢిల్లీ : ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ మధ్యంతర బడ్జెట్‌ను శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం ప్రారంభంలో ఆయన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో సాధించిన విజయాల గురించి వివరించారు. దాదాపు పదిహేను నిమిషాల పాటు మోడీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రశంసలు కురిపించారు. అవినీతి నిర్మూలన కోసం చేసిన కృషి, పారదర్శకత పెంచడం, ద్రవ్యోల్బణం, ద్రవ్య లోటు తగ్గించడం, జీఎస్టీ, పాలసీలను సక్రమంగా అమలు చేయడం తదితర అంశాలను ప్రస్తావించారు. మోడీ ప్రభుత్వ విజయాల గురించి పీయూష్ వెల్లడించిన పలు వివరాలు...



విజయాల జాబితా వివరించిన పీయూష్

- ★ మోడీ సారథ్యంలో సుస్థిర పాలన అందించాం.
- ★ ద్రవ్యోల్బణం 4.6 శాతానికి తీసుకువచ్చాం.
- ★ సంస్థాగతమైన ఆర్థిక సంస్కరణలలో ముందుకు సాగుతున్నాం. రికార్డు స్థాయిలో ఎఫ్‌డీఐలు భారతదేశానికి వచ్చాయి.
- ★ జీఎస్‌టీ సహా పన్నుల వ్యవస్థల్లో సంస్కరణలు అమలు చేస్తున్నాం. రూ. 3 లక్షల కోట్ల మొండి బకాయిలు వసూలు చేశాం.
- ★ అగ్ర వర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాం.
- ★ మా ప్రభుత్వం అవినీతిరహిత ప్రభుత్వం. రేరా చట్టం ద్వారా బినామీ లావాదేవీలను నిరోధించగలిగాం. మా ప్రభుత్వ పాలన దేశంలో ప్రతి ఒక్కరి ఆత్మ విశ్వాసాన్ని పెంచింది. ప్రతి కార్యక్రమాన్ని నిజాయతీగా అమలు చేస్తోంది.
- ★ పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లను దేశానికి తిరిగి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నాం.
- ★ గ్రామీణ భారతంలో 98 శాతం మరుగుదొడ్లు నిర్మించాం.
- ★ 50 కోట్ల మందికి అండగా ఆయుష్మాన్ భారత్‌ను తీసుకువచ్చాం.
- ★ గ్రామాలు, పట్టణాల మధ్య అంతరాల తొలగింపునకు కృషి చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రహదారుల నిర్మాణం మూడు రెట్లు పెరిగింది.
- ★ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి రూ. 60 వేల కోట్లు ఖర్చు చేశాం.
- ★ మార్చి వరకు దేశంలో అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం.
- ★ 22 రకాల పంటలకు మద్దతు ధర పెంచాం.
- ★ ప్రధాన్ మంత్రి సడక్ యోజనకు రూ. 19 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 3 వేల కోట్ల పేదల ధనం ఆదా అయింది.
- ★ 2014కు ముందు బస్సు సౌకర్యం లేని అన్ని గ్రామాలకు ఆ సౌకర్యం కల్పించాం.

నిరుద్యోగుల ఊసే లేని బడ్జెట్

న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగ సమస్య గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరుకుందని, 2017–2018 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ సమస్య 6.1 శాతానికి చేరుకుందని నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ నివేదిక వివరాలు వెల్లడిస్తున్న విషయం తెల్సిందే. ఈ సమస్య 2019 సంవత్సరానికి ఎనిమిది శాతానికి కూడా తాకవచ్చని సర్వే అంచనా వేసింది. దేశంలో యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ హామీ ఇవ్వడంతో ఎక్కువ మంది నిరుద్యోగ యువత నాడు ఆయన పార్టీకే వోటు వేసింది. ముఖ్యంగా మొదటిసారి వోటు హక్కును వినియోగించుకున్న 15 కోట్ల మందిలో ఎక్కువ శాతం మంది భారతీయ జనతా పార్టీకి వోటు వేయడం వల్ల ఆ పార్టీకి 31 శాతం వోట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో 13 కోట్ల మంది మొదటిసారి వోటు వేయబోతున్నారు. గ్రామీణ ప్రాంతాల కన్నా పట్టణ ప్రాంతాల్లో స్త్రీ, పురుషుల్లో నిరుద్యోగ శాతం గణనీయంగా పెరిగింది. పురుషుల్లో నిరుద్యోగుల సంఖ్య 18.7 శాతానికి చేరుకోగా, మహిళల్లో ఏకంగా 27.2 శాతానికి చేరకుంది. గత ఏడాది రైల్వేలో 63 వేల దిగువ, మధ్య స్థాయి ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా ఏకంగా కోటీ 90 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పీహెచ్‌డీలు కూడా చేసిన నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉండడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సర్వే వివరాలను బహిర్గతం చేసేందుకు అనుమతించలేదు. అనధికారికంగా నివేదికలోని అంశాలు వెలుగు చూశాయి. మోడీ ప్రభుత్వం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతపాదనల్లో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వివిధ వర్గాలను మెప్పించేందుకు ప్రయత్నించడం



కనిపిస్తోంది. అయితే, అలాంటి ప్రతిపాదనల్లో కూడా నిరుద్యోగుల ఊసు లేకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలో 2014లో మొదటిసారి వోటు హక్కు వినియోగించుకున్న వారిలో, 2019లో తొలిసారి వోటు హక్కును వినియోగించుకుంటున్న వారిలో ఎంత మంది బీజేపీకి ఓటు వేస్తారన్నది ప్రశ్నే.

రోజుకు 17 రూపాయలు ఇస్తానంటారా?

ప్రధాని మోడీపై రాహుల్ ధ్వజం

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. నరేంద్ర మోడీ అసమర్థత కారణంగా రైతుల జీవితాలు దుర్భరమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6 వేల ఆర్థిక సాయం అందిస్తామనడం రైతులను అవమానపరచడమే అని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ మేరకు 'డియర్ నమో ! మీ ఐదు సంవత్సరాల అసమర్థ, అహంకారపూరిత పాలన మా రైతుల జీవితాలను నాశనం చేసింది. ఇప్పుడేమో రోజుకు 17 రూపాయలు ఇస్తామనడం రైతులను, వారి శ్రమను అవమానించడమే' అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాగా, శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి (తాత్కాలిక) పీయూష్ గోయల్ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా దేశంలోని చిన్న, సన్నకారు రైతులను ఆదుకునేందుకు మోడీ ప్రభుత్వం 'ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' అనే కొత్త పథకాన్ని ఎన్డీయే ప్రభుత్వం



ప్రతిపాదించింది. తద్వారా ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఏటా 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ పథకం లక్ష్యం.

ఇంకా నయం... గంటకు 70 పైసలని అనలేదు : రాహుల్‌పై బీజేపీ నిప్పులు

న్యూఢిల్లీ : చిన్నకారు రైతులకు సంవత్సరానికి రూ. 6000 చొప్పున రోజుకూ రూ. 17 ఇవ్వజూపుతూ వారిని అవమానపరుస్తారా అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన విమర్శలను భారతీయ జనతా పార్టీ దీటుగా తిప్పికొట్టింది. 'గంటకు 70 పైసలని మీరు ట్వీట్ చేయకపోవడమే మమల్ని ఆశ్చర్యపరుస్తోంది' అని బీజేపీ ట్వీట్ చేసింది. 'మేము అంచనా వేసినట్టే బడ్జెట్ మీకేమీ అర్థం కాలేదని మాకు విదితమైంది. రైతులకు రూ. 6000 అనేది వారి నికర ఆదాయం కాదు. వారి ఆదాయానికి అదనం. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలకు అదనం ' అని ఆ ట్వీట్ పేర్కొంది, కాగా, అంతకు ముందు బడ్జెట్‌పై రాహుల్ ఘాటు విమర్శలు చేస్తూ రైతులపై బీజేపీ సర్కార్‌కు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. 'డియర్ నోమో, ఐదు సంవత్సరాల మీ అసమర్థత, అహంకారం మా రైతుల జీవితాలను నాశనం చేశాయి. వారికి రోజుకు రూ. 17 ఇవ్వడం వారు చేసే పనికి, నిలిచిన లక్ష్యానికి అవమానకరం. ఇది చివరి మాటల గారడీ బడ్జెట్' అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

నవ భారతం కలను నిజం చేసే బడ్జెట్

న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నిలను దృష్టిలో పెట్టుకుని మోడీ సర్కార్ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టింది. శుక్రవారం పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా ఉందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినం దించారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు, రైతులు, కార్మికులు, మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ప్రశంసించారు. ఈ బడ్జెట్ నవ భారతం కలను నిజం చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌ను ఎన్నికల బడ్జెట్‌గా వర్ణిస్తున్నారు. రైతులకు, కార్మికుల కు, మధ్య వయసు వారికి, వేతన జీవులకు ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందిం చడంలో మోడీ ప్రభుత్వం సక్సెస్ అయిందని విశ్లేషిస్తున్నారు. డిమానిటైజేషన్ నష్టాలను పూడ్చుకునేందుకు మోడీ చేసిన ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని అభిప్రాయప డుతున్నారు.

'విద్యోన్నతి పథకం' క్రింద విద్యార్థులకు కోచింగ్

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కావు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్, విజయవాడ వారు 'విద్యోన్నతి పథకం' క్రింద ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారిచే నిర్వహించ బడు గ్రూప్1 పరీక్షలకు కావు విద్యార్థిని, విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నారు. ప్రముఖ శిక్షణా సంస్థలను అనుసంధానం తో జరుగుతుంది. గ్రూప్ 1 పరీక్షల కొరకు శిక్షణ కోరుకునే కావు విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ సర్వీస్ కమీషను వారిచే గ్రూప్ 1 పరీక్షకు నిర్దేశించబడిన అర్హతలు కలిగి ఉండవలెను.

విద్యార్థిని, విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన శిక్షణా సంస్థలలో కోచింగ్ ఇప్పించుటకు కేటాయించబడు దురు. దీని కొరకు ది. 08022019వ తేదిలోవు జ్ఞాన భూమి వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకొనవలసినదిగా మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కావు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఓ ప్రకటన విడుదల చేశారు.

నేటి నుంచి పల్లెల్లో కొత్త పాలన


- బాధ్యతలు చేపట్టనున్న పంచాయతీ కార్యవర్గం
- కొత్త చట్టంపై సర్పంచ్‌లకు ఈ నెలలోనే శిక్షణ
- ఇక ప్రత్యేకాధికారుల పాలనకు చెక్
- పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు వెల్లువ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో శనివారం నుంచి గ్రామ పంచాయితీలలో కొత్త కార్యవర్గం పాలన ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 10,571 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు , అలాగే ఏకగ్రీవమైన 2134 గ్రామ పంచాయితీలలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టి పాలన కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు ప్రభుత్వం కూడా అపాయింటెడ్ డేను ప్రకటించింది. నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు శనివారం కొలువుదీరనున్నాయి.

ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. గతేడాది ఆగస్టులో పంచాయతీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు కొత్త సర్పంచులకు బాధ్యతలు అప్పగించనున్నారు. స్పెషలాఫీసర్లు లేని జీపీల్లో కార్యదర్శులు బాధ్యతలు అప్పగిస్తారని సంబంధిత అధికారులు పేర్కొం టున్నారు. అయితే కొత్త పాలకవర్గం కొలువుదీరన రోజే పంచాయతీ తొలి సమావేశం జరగనుంది. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు..

జిల్లాలోని 12705 గ్రామ పంచాయతీలకు గత నెలలో మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులు ఉత్సాహంతో ఉన్నారు. వీరికి పంచాయతీ బాధ్యతలు అప్పగించేందుకు ప్రభుత్వం అపాయింటెడ్ డేను ఫిబ్రవరి 2గా నిర్ణయించడంతో శనివారం రోజున పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. అదే రోజు సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. అప్పటి నుంచి పదవీ కాలం ఐదేళ్ల పాటు కొనసాగనుంది. కాగా, కాల పరిమితి ముగియని, ఎన్నికలు జరగని పంచాయతీలకు విడిగా ప్రభుత్వం అపాయింటెడ్ డేను ప్రకటిస్తుందని పంచాయతీరాజ్ శాఖ నుంచి వెలువడిన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. కాగా, ఆరు నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో అభివృద్ధి కుంటుపడింది. ప్రస్తుతం పంచాయతీ పాలక వర్గాలు కొలువుదీర నున్నందున ఇక నుంచి అభివృద్ధి పథంలో నడిచే అవకాశం ఉంది.



రైతు సాయం మాకు వద్దు: మమత కీలక నిర్ణయం

మా పథకాలనే కేంద్రం కాపీ కొట్టింది: బెంగాల్ సీఎం

కోల్‌కతా : లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ 2019పై బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందిచారు. తమ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలనే కేంద్రం కాపీ కొట్టిందని, వాటి పేర్లనే మార్చి కొత్తగా ప్రకటించారని ఆమె మండిపడ్డారు. కేంద్రం ఇస్తామన్న రైతు సాయం తమకు వద్దని మమత తేల్చిచెప్పారు. ఐదు ఎకరాలు గల రైతులకు ఏటా ఆరు వేల రూపాయల రైతు సాయంను అందిస్తామని కేంద్రం బడ్జెట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. సమాఖ్య వ్యవస్థను బీజేపీ నేతలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మమత విమర్శించారు.

మధ్యంతర బడ్జెట్ ట్రయిలరే: మోడీ



న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ కేవలం ట్రయిలరేనని, ఎన్నికల తరువాత భారత్‌ను అభివృద్ధి పథంలోకి పయనింపజేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2019–20 సంవత్సరానికి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని స్పందిస్తూ, మధ్య తరగతి వర్గం నుంచి కార్మికుల వరకూ, రైతుల అభివృద్ధి నుంచి వ్యాపారుల అభివృద్ధి వరకూ, ఉత్పత్తి రంగం నుంచి ఎంఎస్‌ఎంఇ రంగం వరకూ, ఆర్థిక వృద్ధి నుంచి న్యూ ఇండియా అభివృద్ధి వరకూ, అందరినీ దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందని చెప్పారు. మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి సంక్షేమానికి బడ్జెట్ పెద్ద పీట వేసిందన్నారు. తమకు పన్ను మినహాయింపు ఇవ్వాలన్న వారి అభిమతాన్ని నెరవేర్చామని, రూ. 5 లక్షల వంకు ఆదాయం పన్ను నుంచి మిన హాయింపుఇచ్చామని చెప్పారు. ఎప్పటికప్పుడు వివిధ ప్రభుత్వాలు రైతుల కోసం పలు పథకాలు ప్రవేశపెడుతూ వచ్చినప్పటికీ 2 నుంచి 3 కోట్ల మంది ం ైతులే ఆ స్కీముల పరిధిలోకి వచ్చారని, అయితే ఇప్పుడు 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం' కింద సొంతంగా 5 ఎకరాలు, అంతకంటే తక్కువ భూమి ఉన్న 12 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ప్రధాని చెప్పారు.

బడ్జెట్‌పై శశి థరూర్ పెదవి విరుపు



న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలకు తగ్గట్టు లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యుడు శ శి థరూర్ అన్నారు. ఊరించి ఉసూరు మనిపించిందని విమర్శించారు. మధ్య తరగతి వారికి ఇచ్చిన ఆదాయం పన్ను మినహాయింపు మాత్రం ఊరట కలిగిస్తుందన్నారు. వ్యవసాయ ఆదాయ మద్దతు పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం నేరుగా రైతుల ఖాతాలో జమ చేసే రూ. 6,000 ఏమూలకు సరిపోతుందని ప్రశ్నించారు. నెలసరి రూ. 500 ఏవిధంగా రైతులకు మేలు చేస్తుందో చెప్పాలన్నారు. అంత చిన్న మొత్తంతో రైతు గౌరవప్రదంగా బతకడం సాధ్యమేనా అని నిలదీశారు. అంతకు ముందు, 2019–20 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో భాగంగా చిన్నకారు రైతుల ప్రయోజనం కోసం బడ్జెట్‌లో పీయూష్ గోయల్ కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద ఏటా రూ. 6000 నేరుగా రైతు ఖాతాల్లోకి జమ చేస్తామని, రూ. 2000 చొప్పున మూడు విడతల్లో ఈ సొమ్మును జత చేస్తామని మంత్రి తెలియజేశారు. దీని వల్ల 12 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఫుడ్‌ప్రాసెసింగ్ లో ఉద్యాన పంటలకు ప్రాధాన్యత : సీఎస్



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఎక్కువ ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనీల్ చంద్ర వునీత చెప్పారు. సచివాల యంలోని సీఎస్ సమావేశ మంది రంలో శుక్రవారం జరిగిన ఫుడ్ ప్రాసెసింగ్ రాష్ట్ర స్థాయి సాధికారిక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫుడ్ల ప్రాసెసింగ్ యూనిట్ల విషయంలో ఉద్యానవన శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపాదించిన ఫుడ్‌పార్కులను, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు. జనవరి 30న జరిగిన రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో 28 ప్రాజెక్టులను సాధికారిక కమిటీకి సిఫారసుల చేసినట్లు అధికారులు సీఎస్ కు తెలిపారు. వాటిలో ఫుడ్ల ప్రాసెసింగ్ యూనిట్లు కొత్తవి 21, ప్రాథమిక ప్రాసెసింగ్ సెంటర్లు రెండు, మోగా పార్క్, ఇంటిగ్రేటెడ్ల ఫుడ్ల పార్క్, వేస్ట్ ప్రాసిసింగ్ యూనిట్, టెక్ అప్ గ్రేడింగ్ యూనిట్, ష్రిప్పింగ్ ప్రాసెసింగ్ కోసం కోల్డ్ చైన్ యూనిట్ ఒక్కొక్కటి ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు స్థాపించే సంస్థలు, ఉత్పత్తులు, ప్రాజెక్ట్ వ్యయం, ఆ ప్రాజెక్టులకు ఇచ్చే గ్రాంట్, ఉపాధి కల్పన, ప్రాజెక్ట్ స్థాపన కాల వ్యవధి తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక, డెయిరీ డెవలప్ మెంట్, ఫిషరీస్ శాఖ ముఖ్య కార్యదర్శి కె.దమయంతి, పరిశ్రమలు, వాణిజ్య శాఖలోని ఫుడ్ల ప్రాసెసింగ్ విభాగం కార్యదర్శి ఎం.గిరిజా శంకర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ వైవీ ప్రసాద్ లు పాల్గొన్నారు.

వాల్మీకి, బోయలను వెంటనే ఎస్.టి. జాబితాలో చేర్చాలి : మంత్రి కాలవ



అమరావతి సూర్య ప్రతినిధి : వాల్మీకి బోయలను ఎస్.టి.ల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి పంపించి 14 నెలలు అయినా నేటికీ ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గ్రామీణ గ హనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విభజన సమస్యలపై రాష్ట్ర శాసనసభలో శుక్రవారం జరిగిన చర్చ సందర్భంగా మంత్రి కాలవ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి, బోయలు భారతదేశంలోని అత్యంత ప్రాచీన 33 గిరిజన తెగల్లో ఒకరని, వారిని ఎస్.టి. జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానించిందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు శాస్త్రీయమైన అధ్యయనాన్ని చేయించారని మంత్రి పేర్కొన్నారు. సుమారు 11 నెలల పాటు ప్రొఫెసర్ సత్యపాల్ అధ్యయనం చేసి సమగ్ర నివేదికను సమర్పించారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. నివేదిక పంపి నేటికి 14 నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి, బోయలను ఎందుకు ఎస్.టి. జాబితాలో చేర్చడం లేదని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపే తీర్మానాలపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే వాల్మీకి, బోయలను ఎస్.టి. జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

నంద్యాల రోడ్డు వెడల్పు బాధితులకు నష్ట పరిహారం

- 150 మంది బాధితులకు 53 కోట్ల నష్టపరిహారం
- భూమా కుటుంబ కృషి ఫలితం

నంద్యాల సూర్య ప్రతినిధి : కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో రోడ్డు విస్తరణ బాధితులకు ఎట్టకేలకు నష్టపరిహారం అందనుంది. పట్టణంలో రోడ్ల వెడల్పు వల్ల నష్టపోయిన 150 మంది బాధితులకు, 53 కోట్ల రూపాయల పరిహారం అందించేందుకు అధికారులుకార్యాచరణ ప్రారంభించారు. నంద్యాల ఉప ఎన్నికల సమయంలో రోడ్లవెడల్పు పనులతో చాలా మందికి ఇళ్ళు, దుకాణాలు, స్థలాలు పోయాయి. దీనికి పరిహారం మ్రాం అందరికీ చెల్లించపోవడంతో, చాలా మంది బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఆవేదనను స్థానిక ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, జిల్లా మంత్రి భూమా అఖిలప్రియ పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి, సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళ్ళారు. సుదీర్ఘ కాలం పోరాటం అనంతరం, శుక్రవారం ఏపీ మంత్రి వర్గ సమావేశంలో దీనిపై చర్చించి మిగిలిన బాధితులకూ పరిహారం చెల్లించాలని తీర్మానించారు. దాదావు 150 మంది బాధితులకు 53 కోట్ల రూపాయల పరిహారం చెల్లించేందుకు అంగీకరించారు. దీనితో దీనిపై శుక్రవారం ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రారంభించారని, బాధితులకు త్వరలో పరిహారం చెక్కులు అందజేస్తామని, ఏపీ టూరిజం మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. బాధితుల తరవున నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అలుపెరుగని పోరాటం చేశారని, ఆయన కషికి ఫలితంగా బాధితులకు నేడు పరిహారం అందుతోందని కొనియాడారు.

4కు సమాధానాలు అన్ని సిద్ధం చేయండి

• ఉన్నతాధికారులకు సీఎస్ ఆదేశాలు

వెలగపూడి సచివాలయప్రతినిధి :శాసనసభ, శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను ఈ నెల 4వ తేదీ నాటికి సిద్ధం చేయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనీల్ చంద్ర వునీఠా సంబంధిత శాఖల ఉన్నతాధికారులను అదేశించారు. సచివాలయం 1వ బ్లాక్ మొదటి అంతస్తులోని సీఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల విద్య, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పట్టణ పరిపాలన, పట్టణ అభివృాఎద్ధి, ఉన్నత విద్య శాఖలలో అందజేయవలసిన సమాధానాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన అన్ని శాఖల వారు పెండింగ్ లో ఉన్న అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వమని సీఎస్ సూచించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వూనం మాలకొండయ్య, పాఠశాల విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్, ముఖ్య కార్యదర్శులు కె.దమయంతి, కెఎస్ జవహర రెడ్డి, ఏఆర్ అనురాధ, మునిసిపల్, పట్టణాభివృాఎద్ధి శాఖ డైరెక్టర్ కె.కన్నబాబు తదితరులు తమతమ శాఖల తరవున ఈ శాసనసభ సమావేశాలకు అందించిన సమాధానాల వివరాలను తెలియజేశారు. 4వ తేదీ నాటికి పెండింగ్ లో ఉన్న అన్ని సమాధానాలను అందజేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మన్మోహన్ సింగ్, నీరబ్ కుమార్ ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు కె.ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, ముఖేష్ కుమార్ మీనా, కాలేజీ విద్యా శాఖ ప్రత్యేక కమిషనర్ సుజాత శర్మ తదితరులు పాల్గొన్నారు.




మధ్యంతర బడ్జెట్ ముఖ్యాంశాలు



- ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహిస్తాం.
- గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికీకరణకు సమయం ఆసన్నమైంది.




- మేకిన్ ఇండియాలో భాగంగా గ్రామాలకు భారీ పరిశ్రమలను దగ్గర చేస్తాం.
- గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా ఇప్పటికే మారిపోయిన ఇండియా.
- గంగా నదిని కాలుష్య రహితంగా మార్చి చూపుతాం.
- ఇందు కోసం పంచసూత్ర ప్రణాళికను అమలు చేయనున్నాం.
- అంతరిక్ష కార్యక్రమాలకు మరిన్ని నిధులను కేటాయిస్తాం.




- ప్రపంచ దేశాల శాటిలైట్లను నింగిలోకి చేర్చడంలో మనమే ముందు ఉన్నాం.
- ఆహార ఉత్పత్తులను మరింత సేంద్రీకరిస్తాం.
- పురుగు మందులు వాడని పంటతో మరింత ఆరోగ్యం.
- 2025 నాటికి ప్రతి దేశ పౌరుడికీ ఆరోగ్య బీమా ఉంటుంది.



- వైద్య ఖర్చులకు ఒక్క రూపాయి కూడా పెట్టని పరిస్థితిని తీసుకువస్తాం.
- ఇళ్ల కొనుగోలుదారులకు జీఎస్టీ మినహాయింపుపై అతి త్వరలోనే నిర్ణయం.
- మంత్రివర్గ ఉప సంఘం నివేదికను జీఎస్టీ మండలి ముందు ప్రవేశపెట్టి చర్చించనున్నాం.
- జాతీయ విద్యా మిషన్‌కు రూ. 38572 కోట్లు.
- చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్‌కు రూ.27584 కోట్లు.
- ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి రూ. 76 వేల కోట్లు.
- నెలకు వసూలవుతున్న పన్ను మొత్తం రూ. 97100 కోట్లు.
- గడచిన ఐదేళ్లలో రాష్ట్రాల పన్ను వసూళ్లు సాలీనా 14 శాతం మేరకు పెరిగాయి.




- జీఎస్టీ అమలుతో వినియోగదారులపై రూ. 80 వేల కోట్ల భారం తగ్గింది.
- చాలా నిత్యావసర వస్తువులు 5 శాతం లోపు పన్ను పరిధిలోనే ఉన్నాయి.
- రూ. 5 లక్షల లోపు సంవత్సరాదాయం ఉన్న వారికి ఫుల్ టాక్స్ రిబేట్. వారు కేవలం రిటర్న్‌లు దాఖలు చేస్తే సరిపోతుంది.



- మూడు కోట్ల మంది టాక్స్ పేయర్లకు లబ్ది.
- పోస్టల్, బ్యాంకు డిపాజిట్లపై టీడీఎస్ పరిమితి పెంపు.
- టీడీఎస్ పరిమితి రూ. 10 వేల నుంచి రూ. 40 వేలకు పెంపు.
- స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ. 40 వేల నుంచి రూ. 50 వేలకు పెంపు.
- ఇంటి అద్దెలపై టీడీఎస్ రూ. 1.80 లక్షల నుంచి రూ. 2.40 లక్షలకు పెంపు.
- కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ. 3.27 లక్షల కోట్లు.
- ప్రణాళికా వ్యయం రూ. 3.36 లక్షల కోట్లు.
- గత సంవత్సరంతో పోలిస్తే 13.3 శాతం పెరిగిన ప్రభుత్వ ఖర్చు.

సహనం పూర్తిగా నశించింది

●కక్ష సాధింపే విశాల దృక్పథమా?
●అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటాం
●శాంతియుతంగా నిరసనలు తెలపండి
●సీఎం టెలీకాన్ఫరెన్స్



అమరావతి, సూర్య బ్యూరో : నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర స్థాయిలో నిరసనలు చేపట్టాలని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు జాతీయపార్టీలతో కలిసి దిల్లీలో ధర్మపోరాటం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రపతికి వినతి ప్రం సమర్పిస్తామని వివరించారు. ఎలక్షన్ మిషన్ 2019లో భాగంగా టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం రాష్ట్రానికి న్యాయం చేస్తుందని ఆఖరి బడ్జెట్ వరకు ఎదురు చూశామని, తమలో సహనం పూర్తిగా నశించిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చివరి సమావేశాలు కూడా ప్రారంభం అయ్యాయని, 5ఏళ్లు ఎదురు చూసినా ప్రధాని మోదీ చేసిందేమీ లేదని మండిపడ్డారు. విశాల దక్పథం గురించి మోదీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు బీజేపీకు విశాల దక్పథం ఎక్కడుందని సీఎం ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌పై కక్ష సాధించడం విశాల దక్పథమా అని నిలదీశారు. బీజేపీయేతర పార్టీలే లక్ష్యంగా వేధింపులు జరుపుతున్నారని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే తాజాగా యూపీలో అఖిలేశ్‌యాదవ్, మాయావతిపై ఐటీ దాడులు చేశారన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని నేతలకు సూచించారు. కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా ఉద్యమంలో, సమైక్యాంధ్ర ఆందోళనల్లో పాల్గొన్నవారిపై కేసులు ఎత్తివేశామని గుర్తుచేశారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడేవారికి అండగా ఉంటామని వునరుద్ఘాటించారు. ఈ రోజు శాంతియుతంగా నిరసనలు తెలపాలని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చెప్పారు. హైకోర్టులో రూ.250 కోట్లు డిపాజిట్ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని చెప్పారు. అగ్రిగోల్డ్ వైఎస్ హయాంలో జరిగిన కుంభకోణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ నిందితులను అరెస్ట్ చేశామని.. అగ్రిగోల్డ్ ను ప్రోత్సహించిన వారే తెదేపాపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.

భూమా కుటుంబ కృషి ఫలితం



● నంద్యాల రోడ్డు వెడల్పు బాధితులకు నష్ట పరిహారం
●150 మంది బాధితులకు 53 కోట్ల నష్టపరిహారం
● క్యాబినెట్ ఆమోదంతో కార్యాచరణ ప్రారంభం
● నంద్యాల ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి, మంత్రి భూమా అఖిల ప్రియ చొరవతో బాధితులకు ఎట్టకేలకు న్యాయం

నంద్యాల: కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో రోడ్డు విస్తరణ బాధితులకు ఎట్టకేలకు నష్టపరిహారం అందనుంది. పట్టణంలో రోడ్ల వెడల్పు వల్ల నష్టపోయిన 150 మంది బాధితులకు, 53 కోట్ల రూపాయల పరిహారం అందించేందుకు అధికారులు కార్యాచరణ ప్రారంభిం చారు. నంద్యాల ఉప ఎన్నికల సమయంలో రోడ్ల వెడల్పు పనులతో చాలా మందికి ఇళ్ళు, దుకాణాలు, స్థలాలు పోయాయి. దీనికి పరిహారం మాత్రం అందరికీ చెల్లించపో వడంతో, చాలా మంది బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఆవేదనను స్థానిక ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా మంత్రి భూమా అఖిల ప్రియ పలు మార్లు ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి, సంబంధిత శాఖ ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. సుదీర్ఘకాలం పోరాటం అనంతరం, శుక్రవారం ఏపీ మంత్రి వర్గ సమావేశంలో దీనిపై చర్చించి మిగిలిన బాధితులకూ పరిహారం చెల్లించాలని తీర్మానించారు. దాదావు 150 మంది బాధితులకు 53 కోట్ల రూపాయల పరిహారం చెల్లించేందుకు అంగీకరించారు. దీనితో దీనిపై శుక్రవారం ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రారంభించారని, బాధితులకు త్వరలో పరి హారం చెక్కులు అందజేస్తామని, ఏపీ టూరిజం మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. బాధితుల తరవున నం ద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అలుపెరుగని పో రాటం చేశారని, ఆయన కృషికి ఫలితంగా బాధితులకు నేడు పరిహారం అందుతోందని కొనియాడారు.

పెథాయ్ నష్టంపై కేంద్రానికి సానుకూల నివేదిక ఇవ్వండి



కేంద్ర బృందానికి సిఎస్ అనిల్ చంద్ర పునేఠ విజ్ఞప్తి

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి:గత డిశంబరు 15వతేదీన రాష్ట్రంలో సంభవించిన పెథాయ్ తుఫాను వల్ల జరిగిన నష్టంపై కేంద్రానికి సకాలంలో తగిన సానుకూల నివేదికను సమర్పించి కేంద్రం నుండి అవసరమైన సహాయం అందేలా తోడ్పడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ కేంద్ర బృాఎందానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం అమరావతి సచివాలయంలో కేంద్ర బృందంతో సమావేశమై పెథాయ్ తుఫానువల్ల జరిగిన నష్టం వివరాలను వారికి తెలియ జేశారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈపెథాయ్ తుఫాను వల్ల రాష్ట్రంలోని 13శాఖలకు సంబంధించి మొత్తం 568కోట్ల రూ.లు నష్టం జరిగిందని అంచనా వేయడం జరిగిందని వివరించారు.కాగా జరిగిన నష్టంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం తాత్కాలిక వునరుద్ధరకు 161.96కోట్ల రూ.లు,శాశ్వత వునరుద్ధణ చర్యలకు 113.28కోట్ల రూ.లు అవసరం అవుతాయని అన్నారు. పెథాయ్ తుఫాను నష్టంలో ప్రధానంగా వ్యవసాయ శాఖకు 236 కోట్లు,రోడ్లు భవనాల శాఖకు 133 కోట్లు,ఉద్యానవన శాఖకు 122 కోట్లు, మున్సిపల్ పరిపాలనాశాఖకు 33కోట్లు,ఇతర శాఖలకు కొంతమేర నష్టం వాటిల్లిందని తెలిపారు.అదే విధంగా బాధితులకు తక్షణ సహాయ చర్యల్లో భాగంగా నిత్యావసర సరుకులు, వునరావాస కేంద్రాలకు 33కోట్ల రూ.లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.వీలైనంత త్వరగా కేంద్రానికి తగిన సానుకూల నివేదికను అందించి పెథాయ్ తుఫాన్ నష్ట పరిహారం కేంద్రం నుండి అందేలా చూడాలని సిఎస్ అనిల్ చంద్ర వునేఠ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత నాలుగున్నర సంవత్సరాలుగా తుఫాను,కరువు వంటి ఏదో ఒక ప్రకృతి సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని సిఎస్ వునేఠ కేంద్ర బృందానికి తెలిపారు.ముఖ్యంగా కోస్తాతీర జిల్లాలు తుఫానులు,వరదలకు,రాయలసీమ జిల్లాలు కరువుకు గురవుతున్నాయని అన్నారు. అయి నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందని ముఖ్యంగా పలు రైతు సంక్షేమ పథకాలు అమలుచేయడంతో గత నాలుగేళ్లలో ఎక్కడా రైతు ఆత్మహత్యలు జరగకుండా నివారించగలిగామని చెప్పారు. రైతు ఋణాల మాఫీ, రైతులకు అవసరమైన ఆర్ధిక తోడ్పాటును అందించడం తోపాటు పేదలకు గృహాలు ,ఫించన్లు అందించడం, ఉపాధిహామీ పథకం కింద పెద్ద ఎత్తున ఉపాధిని కల్పిం చడం ద్వారా వారికి జీవనోపాధిని కల్పించడం వల్ల ప్రజలు ప్రకృతి వైపరీత్యాలు,కరువు వంటి విపత్తుల నుండి నిలదొక్కుకోగలుగుతున్నారని వునేఠ పేర్కొన్నారు. అంతేగాక నదులు అనుసంధాన ప్రక్రియలో భాగంగా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు అక్కడ నుండి రాయల సీమ జిల్లాలకు తరలించడం వల్ల నేడు రాయలసీమను కరువు నుండి కాపాడేందుకు ప్రయత్నం జరుగుతోంద న్నారు.అంతేగాక తమిళనాడుకు తాగునీరు అందించాలని ఆరాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయగా కొంతమేరకు ఆరాష్ట్రా నికి నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని సిఎస్ అనిల్ చంద్ర వునేఠ చెప్పారు.కేంద్ర బృందం టీం లీడర్ కేంద్ర హోం మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్ జిందాల్ మాట్లాడుతూ పెథాయ్ తుఫానువల్ల రాష్ట్రంలో జరిగిన నష్టంపై స్వయంగా పర్యటించి ఆయా జిల్లాల కలక్టర్లు,ఇతర అధికారులతో సమావేశం కావడమేగాక రైతులతో కూడా మట్లాడి వివరాలు సేకరించామని కేంద్రానికి తగిన సానుకూల నివేదికను సమర్పిస్తామని తెలిపారు.విపత్తులను ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అంతకుముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ వరప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించారు.ఈసమావేశంలో కేంద్ర బృందం సభ్యులు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఆయిల్ సీడ్ డెవలప్మెంట్ డైరెక్టరేట్ డైరెక్టర్ డా. బికె శ్రీవాస్తవ,కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అభినవ్ కుమార్,కేంద్ర గ్రామీణాభివృాఎధి శాఖకు చెందిన శాఖ డిప్యూటీ సెక్రటరి మానిక్ చంద్ర పండిట్, డిపార్టుమెంట్ ఆఫ్ ఎక్సపండీచర్ కు చెందిన కన్సల్టెంట్ ఆర్బి.కౌల్,రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్యకార్య దర్శి బి.రాజశేఖర్,ఉద్యానవన శాఖ కమీషనర్ చిరంజీవి చౌదరి, వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ మురళీధర్ రెడ్డి,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు జ్యుడిషియల్ కాంప్లెక్సు ప్రారంభోత్సవం


● సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్షతోపాటు,శాశ్వత హైకోర్టు భవన నిర్మాణానికి శంఖుస్థాపన ● పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశం ● మీడియా చానాళ్లలో లైవ్ కవరేజికు వచ్చేలా చర్యలు ● సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ సమీక్ష



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో 3వతేదీన జుడీషియల్ కాంప్లెక్సు ప్రారంభో త్సవం తోపాటు,శాశ్వత హైకోర్టు భవన నిర్మా ణానికి శంఖుస్థాపన గావించేందుకు సు ప్రీం టకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ హాజరు కానున్నారు. ఇం దుకు సంబంధించి ఏర్పాట్లపై శుక్ర వారం అమరావతి సచివాలయంలో ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పోటు జస్టిస్ ఎన్.వి.రమణ,జస్టిస్ లావు నాగేశ్వరరావు,జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాల హైకోరు ల ప్రధాన న్యాయమూర్తులు హాజరు కానున్న నేపథ్యంలో అందుకు సంబం దించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మొత్తం ఏర్పాట్లన్నిటినీ ఒక సీనియర్ అధికారి పర్యవేక్షించాలని, అంతేగాక సంబందిక శాఖల నుండి ఒక ఉన్నతా ధికారిని ప్రత్యేకంగా ఏర్పాట్లు పరిశీలనకు నియమించాలని సిఎస్ ఆదేశించారు. సమావేశవేదికపై ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఎవరెవరు కూర్చోవాలనేది జుడీషియల్ అధికారులతో చర్చించి ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. చీఫ్ జస్టిస్ కార్యక్రమానికి సంబంధించి మీడియా చానాళ్లలో లైవ్ కవరేజి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మార్గం వెంబడి తగిన హోర్డింగ్లు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కరకట్ట మార్గం పొడవునా సభా ప్రాంగణం వరకూ పెద్ద ఎత్తున హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని సమాచారశాఖ కమీషనర్ ను ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ ఆదేశించారు.రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆర్పి.ఠాకూర్ మాట్లాడుతూ సిజెఐ పర్యటనకు సంబంధించి అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం ట్రైల్ రన్ నిర్వహించి ఈపర్యటనకు సంబంధించి ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు అందించి ఈకార్యక్రమం విజయవంతం అయ్యేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామ న్నారు. టసాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ భారత ప్రధాన న్యాయమూర్తి పర్యటనపై మాట్లాడుతూ 2వతేదీ ఆయన విజయవాడకు చేరుకుంటారని సాయంత్రం విజయ వాడ బెర్మపార్కులో డిన్నర్ మరియు సాంస్కృాఎతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.3వతేదీ ఉదయం జుడీషియల్ కాంప్లెక్సు ప్రారంభోత్సవం, శాశ్వత హైకోర్టు భవనానికి శంఖుస్థాపన, సభా కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. గుంటూర్ జిల్లా కలక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ కార్యక్రమానికి సంబంధించి సభా ప్రాంగణం వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సవివరమైన చెక్ లిస్టు సిద్ధం చేశామని ఆప్రకారం అవసర మైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సిఆర్డిఏ కమీషనర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ సభా ప్రాంగణం వద్ద 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా సభకు 1500మంది న్యాయవాదులు,500మంది వరకూ ఇతర జుడీషియల్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,మరో 1000 మంది వరకూ ఎంపిక చేసిన రైతులు పాల్గొంటారని అందుకు అనుగుణంగా అవస రమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.ప్రొటోకాల్ డైరెక్టర్ కల్నల్ అశోక్ బాబు మాట్లాడుతూ శాఖలవారీగా చేప ట్టాల్సిన ఏర్పాట్లను వివరిస్తూ సమాచార శాఖ ద్వారా లైవ్ కవరేజితోపాటు అడ్వ ర్టైజ్మెంట్లు ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఇంకా వివిధ శాఖలవారీగా వారు చేయాల్సిన ఏర్పాట్లను తెలియ జేశారు. ఈసమావేశంలో శాంతిభద్రతల అదన వు డిజి రవిశంకర్,విజయవాడ పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావు, సమాచారశాఖ కమీషనర్ ఎస్.వెంక టేశ్వర్,రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ శాఖ డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ,న్యాయశాఖ కార్యదర్శి వెంకట రమణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ అడ్మినిస్ట్రేషన్ టి.వేణుగోపాలరావు,ఆర్థిక శాఖ అదనవు కార్యదర్శి కె.సత్యనారాయణ, ఇంకా పోలీస్,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో నల్ల దుస్తులతో సీఎం నిరసన



వెలగపూడి సూర్య ప్రతినిధి : కేంద్రం తీరుకు నిరసనగా ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నల్ల చొక్కా ధరించి అసెంబ్లీకి వచ్చారు. ఏపీ హక్కుల సాధనకు కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ సీఎం కార్యాచరణ ప్రకటించారు. విభజన చట్టం అమలులో కేంద్రం మొండిచేయి చూపిస్తున్నందున, కేంద్రం పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున ఈరోజు నిరసన దినంగా పాటించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సహాయనిరాకరణకు నిరసనగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు నల్లదుస్తులు ధరించి రావాలని సీఎం సూచించారు. ఈ నేపథ్యంలో పలువురు సభ్యులు కూడా నల్లదుస్తులు ధరించి సభకు హాజరై కేంద్రంపై నిరసన తెలిపారు.

అకాల వర్షం పంట నష్టంపై స్పందించిన సీఎం



అమరావతి సూర్య ప్రతినిధి : ఇటీవల కర్నూలు జిల్లాలో అకాల వర్షంతో జరిగిన పంట నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, వెంటనే నష్టం వివరాలు సేకరిం చాలని అధికారులను ఆదేశించారు. అమరావతిలో మంత్రి వర్గ సమావేశంలో టూరిజం మంత్రి భూమా అఖిలప్రియ, కర్నూలు జిల్లాలో పంట నష్టం సీఎం దష్టికి తీసుకెళ్ళారు. ఆళ్ళగడ్డ, చాగలమర్రి, నల్లగట్ల బత్తలూరు, గూబగుండం, ఇంజేడు, రుద్రవరం, గోస్పాడు తదితర గ్రామాల్లో తాను స్వయంగా పంట నష్టాన్ని పరిశీలించానని మంత్రి సీఎంకు వివరించారు. వరి, మిరప, జొన్న, నువ్వు, పత్తి పంట నీట మునిగి రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని అఖిలప్రియ చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వెంటనే పంట నష్టం వివరాలు తెప్పించాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారని మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో ఎపికి ఏం చేశారు :మంత్రి లోకేష్



అమరావతి సూర్య ప్రతినిధి : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఏం చేశారని మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పనపై బడ్జెట్‌లో కనీస ప్రస్తావనే లేదని ఆరోపించారు. ఇక రైతులకు అందించే సాయంపై కూడా కేంద్రం వైపు నుంచి స్పష్టత కరవైందన్నారు. రైతు సాయం కింద దేశం మొత్తానికి రూ.75వేల కోట్లే కేటాయించారన్నారు. ఒక్క ఏపీకే రూ.15వేల కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. ఈ ప్రకారం కేంద్రం కేటాయించిన రూ.75వేల కోట్లు ఏం సరిపోతాయని అడిగారు. రైతు ఖాతాల వివరాలను సేకరించడం ఏపీలాంటి రాష్ట్రాల్లో అయితే సులువే కానీ, టెక్నాలజీ అందుబాటులో లేని రాష్ట్రాల్లో మాత్రం కష్టమని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు ఇచ్చే పింఛన్‌పైన క్లారిటీ లేదని చెప్పుకొచ్చారు.

వాల్మీకి, బోయలను వెంటనే ఎస్.టి. జాబితాలో చేర్చాలి



మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి : వాల్మికి బోయలను ఎస్.టి.ల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి పంపించి 14 నెలలు అయినా నేటికీ ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గ్రామీణ గృాఎహనిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విభజన సమస్యలపై రాష్ట్ర శాసనసభలో శుక్రవారం జరిగిన చర్చ సందర్భంగా మంత్రి కాలవ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని వాల్మికి, బోయలు భారతదేశం లోని అత్యంత ప్రాచీన 33 గిరిజన తెగల్లో ఒకరని, వారిని ఎస్.టి. జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానించిందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ఎన్ .చంద్రబాబు నాయుడు శాస్త్రీయమైన అధ్యయనాన్ని చేయించారని మంత్రి పేర్కొన్నారు. సుమారు 11 నెలల పాటు ప్రొఫెసర్ సత్యపాల్ అధ్యయనం చేసి సమగ్ర నివేదికను సమర్పించారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. నివేదిక పంపి నేటికి 14 నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి, బోయలను ఎందుకు ఎస్.టి. జాబితాలో చేర్చడం లేదని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపే తీర్మానాలపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే వాల్మీకి, బోయలను ఎస్.టి. జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఆంధ్ర ద్రోహులను తరిమి కొడదాం



రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు దేవినేని అవినాష్

విజ్వాడ్: కేంద్రం ఇచ్చిన విభజన హామీలను అమలు పరచాలని, పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తాం అని చేసిన ప్రకటన అమలుచేయాల్ని కోరుతూ శుక్ర్వారం రాష్ట్ర వ్యాప్తంగా చేప్టిన బంద్‌కు సంఘీభావంగా రాష్ట్ర తెలుగు యువత ఆధ్వర్యంలో విజయవాడ రామవరప్పాడు రింగ్ రోడ్ వద్ద రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో నల్ల చొక్కాలు ధరించి వినూత్న నిరసన వక్తం చేశారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగినప్పుడు నిండు పార్లమెంట్ సభలో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇస్తాం అని ప్రకటించిన నరేంద్ర మోడీ ఇచ్చిన మాట తప్పి కనీసం విభజన హామీలను కూడా అమలు చేయ్యకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చెయ్యాలని చేస్తున్న కుతంత్రాలను తిప్పి కొట్టటానికి తెలుగు యువత సిద్ధంగా ఉండాలని, కేంద్రంతో జత కట్టిన ఆంధ్రా ద్రోహులైన వై.సి.పి, జనసేన పార్టీలను యువత ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్ర నిర్మాణం కోసం కేంద్రం సహకరించకున్న పదహారు వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నా మొక్కవోని ధైర్యంతో రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలనే దీక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ దేశంలోనే ఉన్నతమైన రాష్ట్రంగా గుర్తింపు తీసుకువస్తుంటే అది సంహించలేని నరేంద్ర మోడీ తన కుటిల రాజకీయ ఎత్తుగడలతో చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం మొత్తం గమనిస్తున్నార్నారు. కార్యక్రమంలో మాజీ డివ్యూటీ మేయర్లు చెరుకూరి కృాఎష్ణకుమార్ (నాని), ఆళ్ళ చల్లారావు, టిడిపి సీనియర్ నాయకులు సుంకర చంద్రశేఖర్, గుంటుపల్లి నరసింహారావు, తెలుగు యువత నాయకులు అయిత కృాఎష్ణకిషోర్, కొరివి చైతన్య(వర), పర్వతనేని బాబీ, దండమూడి రాజేష్, జగన్ నాయుడు, గల్లా రవి, బచ్చు మురళి, సొంగా రాజ్ కమల్, పిఎంఆర్, బచ్చు మాధవి, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జన చిత్తం తెలిసిన 'విత్త' మంత్రులు





భారతావనికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎందరో ఆర్థిక మంత్రులు ఈ దేశ ప్రజల బాగోగులు కోరుకుంటూ , ఈ దేశం ఆర్థికంగానూ మరింత పరిపుష్టం కావాలని చేయని ప్రయత్నం లేదు. పేదల సంక్షేమంతో పాటు పారిశ్రామికంగా, సాంకేతికంగానూ దేశం ఎదిగేందుకు కావాల్సిన నిధులను అందించిన ఘనత అందరిదీ. ఈ దేశానికి ప్రధానులుగా పనిచేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానులుగా ఈ దేశాన్ని పాలిస్తూనే, దశ దిశ నిర్దేశించేలా బడ్జెట్లని ప్రవేశ పెట్టిన ఘనతనీ దక్కించుకున్నారు. ఈ దేశానికి విత్త మంత్రులుగా పనిచేసిన వారు తదనంతర కాలంలో దేశానికి ప్రధానులుగా, దేశ ప్రథమపౌరులుగా వెలుగొంది ఘన కీర్తిపొందిన వారూ ఉన్నారు. భారతావనిలో ఆర్థిక మంత్రులుగా పనిచేసిన వారి గురించి ఓ సారి పరిశీలిస్తే....



పీయూష్ గోయల్

కేంద్ర ఆర్థిక మంత్రి మూత్రపిండాల చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లా శస్త్ర చికిత్సలు చేయించుకుని తిరికి భారత్ వచ్చినప్పటికి గత కొంత కాలంగా తిరిగి అశ్వస్తతకు గురి కావటంతో ప్రధాని మోడీ సూచనలతో కేంద్ర రైల్వే మంత్రి పీయుష్ గోయల్ ఆర్థిక శాఖ బాధ్యతలు కూడా చేపట్టారు. శుక్రవారం ఆయన కేంద్ర తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెటిన సందర్భంగా మాట్లాడుతు ప్రస్తుతం దేశంలోఆర్థిక వ్యవస్థ అంతా సజావుగా సాగుతోంది. సామాన్యుల ఆకాంక్షలు నెరవేర్చే విదంగా, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విదంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సరైన మార్గం లో వెళుతున్న భారత్ 2022 నాటికి స్థిరమైన రూపు దాల్చుతుందని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లి అనారోగ్యం కారణంగా తాను బడ్జెట్ పెడుతున్నానని చెప్పారు.దేశంలో అవినీతి తగ్గించాం. ప్రగతి వేగం పెంచాం అన్నారు.

మన్మోహన్ సింగ్

1991-92లో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఆ ఏడాది తుది, తాత్కాలిక బడ్జెట్లను రెండు పార్టీలకు చెందిన, వేర్వేరు ఆర్థిక మంత్రులు ప్రవేశపెట్టడం గమనార్హం. తాత్కాలిక బడ్జెట్‌ను బీజేపీ నేత యశ్వంత్‌సిన్హా, తుది బడ్జెట్‌ను మన్మోహన్‌సింగ్ ప్రవేశపెట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన గొప్ప ఆర్థిక సంస్కరణవేత్త దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహరావు, ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి దేశం ఆర్థికంగా నిలదొక్కుకునేల చేసిన గొప్ప మేధావి. జీవితం ప్రారంభం నుండి రాజకీయాలు ఆహ్వానిస్తున్నా కూడా రాజకీయాలకు దూరంగా ఉంటూ తనకిష్టమైన ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకున్న వ్యక్తి. సాక్షాత్తు మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్వయంగా ఆహ్వానించినా కూడా రాజకీయాల్లో అడుగు పెట్టని వ్యక్తి. మన్మోహన్ సింగ్ అధ్యాపక వృత్తిలో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూని కలవడం జరిగింది. అప్పుడు జవహర్ లాల్ నెహ్రూ మన్మోహన్ సింగ్ మేధస్సుని గుర్తించి రాజకీయాల్లోకి ఆహ్వానించాడు కానీ మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించాడు. కానీ దేశానికి తన సేవలు అవసరం అని గ్రహించి కొన్ని కీలక పదవులు చేపట్టడానికి మాత్రం అం గీకరించాడు. 1990వ దశకంలో దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం వలన మన్మో హన్ సింగ్ రాజకీయాల్లోకి రాక తప్పలేదు. 1991 లో ప్రధాని అయిన పీవీ నర్సిం హారావు ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్ అయితే దేశం సంక్షోభం నుండి బయటప డుతుందని గ్రహించి మన్మోహన్ సింగ్‌ని ఆర్థికమంత్రిగా నియమించాడు. తరువాత అంచెలంచలుగా ఎదుగుతూ దేశ ప్రధాని మంత్రి అయ్యారు మన్మోహన్ సింగ్. దశాబ్దం పాటు దేశానికి ప్రధానిగా సేవలందించి జాతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాడు.

లియాఖత్ అలీ ఖాన్



భారత దేశానికి స్వతంత్ర్యం రాక ముందు 1946 అక్టోబరు 29 నుంచి 1947 ఆగస్టు 15 వరకు ఆర్థిక మంత్రిగా లియాఖత్ అలీఖాన్ పనిచేసారు.

ఆర్‌కె షణ్ముఖం చెట్టి



స్వాతంత్ర్యానంతరం 1947 నవంబర్ 26న ఆర్‌కె షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పారలమెంట్‌కు సమర్పించారు. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి బడ్జెట్ ప్రవేశపెట్టింది అప్పటి ఆర్థిక మంత్రి ఆర్ కె షణ్ముగం చెట్టి. ఈ బడ్జెట్‌ను కేవలం ఏడున్నర నెలల కాలానికే ప్రవేశపెట్టారు. అంటే ఆగస్టు 15,1947 నుంచి మార్చి 31, 1948 కాలానికేనన్నమాట. బడ్జెట్ అంచనాల ప్రకారం అప్పటి ప్రభుత్వాదాయం (రెవిన్యూ) కేవలం రు 171 కోట్లు.ద్రవ్యలో టు (ఫిస్కల్ డెఫిషిట్) కూడా చాలా తక్కువ. అది కేవలం రు. 24.59 కోట్లే. అంతకు ముందు మార్చిలో 1947-1948 ఒక బడ్జెట్ పాసయిజ్యూ, భారత పాక్‌లలోరెండు ప్రభుత్వాలు ఉనికి లోకి రాగానే,ఈ బడ్జెట్ రద్దయింది. అవుడు ఆర్థిక మంత్రి షణ్ముగం చెట్టి నవంబర్ 26,1947న ఏడున్నర నెలలకాలానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు.ఇది పూర్తిగా దేశ విభజన వల్ల వచ్చిన సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్. ఆ తరువాత ఫిబ్రవరి చివరి పనిదినాన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 1947-49 మధ్య బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆయన నెహ్రూతో విభేదాల కారణంగా పదవి నుంచి వైదొలిగారు.

జాన్ మథాయ్




స్వతంత్ర భారతాన తొలి రైల్వే మంత్రిగా పనిచేసిన జాన్ మథాయ్ గణతంత్ర భారత దేశంలో మొట్టమొదటి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత దక్కించుకున్నారు. 1950 ఫిబ్రవరి 28న ఆయన పార్లమెంట్‌లో తన బడ్జెట ప్రవేశపెట్టి సుదీర్ఘంగా ప్రసంగించారు.

సి.డి. దేశ్‌ముఖ్




స్వతంత్ర భారత దేశవు తొలి రిజర్వు బ్యాంకు గవర్నర్ సీడీ దేశ్‌ముఖ్ 1951-52లో అనూహ్యంగా ఆర్థిక మంత్రి స్థానంలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నాటి పార్లమెంట్‌లో ఆయన బడ్జెట్ ప్రసంగం అందర్నీ ఆకర్షించింది.

టిటి కృష్ణమాచారి



1956 -1958 వరకు, తిరిగి 1964 - 1966 వరకు రెండు పర్యాయాలు భారతదేశ విత్త మంత్రిగా పనిచేశాడు. 1956లో స్థాపించబడిన స్వతంత్ర భారతదేశవు తొలి ఆర్థిక విధాన కేంద్రము, కొత్త ఢిల్లీలోని జాతీయ అనువర్తిత ఆర్థికశాస్త్ర పరిశోధనా కేంద్రానికి ఈయన వ్యవస్థాపక సభ్యుడుగా కూడా పనిచేసారు. ఫిరోజ్ గాంధీ, నెహ్రూకు వ్యతిరేకంగా గళమెత్తి అవినీతి అక్రమాలను ముఖ్యంగా ఇన్స్యూరెన్స్ కుంభకోణాన్ని బయటపెట్టాడు. తత్ఫలితంగా 1958 ఫ్రిబవరి 18న విత్తమంత్రి పదవికి రాజీనామా చేయక తప్పలేదు

జవహర్‌లాల్ నెహ్రూ



భారత ఆర్థిక రంగానికి అనువుగా సవరించిన రాజ్య ప్రణాళిక మరియు నియంత్రణ విధానానికి నెహ్రూ అధ్యక్షుడిగా ఉన్నారు. నెహ్రూ, భారత ప్రణాళికా సంఘం నెలకొల్పి, 1951 లో మొదటి పంచ-వర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచారు. 1958-59లో అప్పటి ఆర్థిక మంత్రి టిటి కృష్ణమాచారి రాజీనామాతో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బడ్జెట్‌ను సమర్పించే బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రిగా కొనసాగుతూ పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి వ్యక్తి జవహర్‌లాల్ నెహ్రూ. 1958-59లో ఆర్థికశాఖను కూడా పర్యవేక్షించిన ఆయన ఈ రికార్డు సాధించారు.

సుచీంద్ర చౌదరి



సచీంద్ర చౌధురి లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్నప్పుడు ఆపై ఇందిరాగాంధీ ప్రధాని అయ్యాక జాతీయ కేబినెట్‌లో 1965 నుంచి 1967 మార్చి 17 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసారు.

యశ్వంత్‌రావ్ చవాన్

ఇందిర గాంధీ హయాంలో 1971-75 వరకు కేంద్ర ఆర్థిక మంత్రిగా యశ్వంత్‌రావ్ చవాన్ పనిచేసారు.

చిదంబరం సుబ్రహ్మణ్యం



భారతావనిలో హరిత విప్లవానికి నాంది పలికిన చిదంబరం సుబ్రహ్మణయం ఇందిర హయాంలో 1975 నుంచి 1977 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసారు.

మురార్జీ దేశాయ్



భారత దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అతను బొంబాయి సంస్థానానికి హోం మంత్రిగా పనిచేసిన మురార్జీ దేశాయ్ స్వతంత్ర్య భారత దేశంలో జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న కేబినెట్‌లో హోం మంత్రిగా పనిచేసారు, హోం మంత్రిగా 1969 వరకు కొనసాగాడు. తరువాత ఆర్థిక శాఖా మంత్రిగా బాధ్య తలు స్వీకరించాడు. ఆ కాలంలో ఇందిరాగాంధీ 14 పెద్ద బ్యాంకుల జాతీయ కరణ జరిగింది. ఈ కారణంగా అతను ఇందిరా గాంధీ కేబినెట్‌కు రాజీనామా చేసాడు.భారతదేశంలో అత్యధిక సార్లు (8) పార్లమెంట్‌కు బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించిన మంత్రి మొరార్జీదేశాయ్. ఉపప్రధానిగా వుంటూ బడ్జెట్‌ను సమర్పించిన ఘనత కూడా ఆయనదే. తన పుట్టిన రోజు నాడు బడ్జెట్‌ను అందించిందీ ఆయనే.

హరిభాయ్ ఎం పటేల్



జనతా పార్టీ 1977లో అధికారంలోకి రాగానే మురార్జీ దేశాయ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు హరిభాయ్ ఎం పటేల్ ఆర్థిక మంత్రి అయ్యారు. ఆయన 1979 జనవరి వరకు పరిచేసారు.

చౌదరి చరణ్ సింగ్




1967-1971 మధ్యకాలంలో భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు బలమైన శక్తిగా ఉండే కాలంలో , గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆసక్తితో తన విప్లవాత్మక ఆర్థిక కార్యక్రమాలను అమలు చేయటానికి వీలు కల్పించటానికి ఉపయోగపడుతుందనీ ఆశించి ప్రధాని రేసులో నిలబడ్డాడు. మురార్జీదేశాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు 1979 జనవరిలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చరణ్ సింగ్ జూన్ వరకు మాత్రమే పనిచేసారు.

ఇందిరా గాంధీ




ఇండియాలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఒకే ఒక్క మహిళ ఇందిరా గాంధీ. మొరార్జీ దేశాయ్ రాజీనామా తరువాత ఆమె 1970లో బడ్జెట్‌ను సమర్పించారు. దేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రిగా ఇందిరా గాంధీ రికార్డు సృష్టించారు.

హేమవత్ నందన్ బహుగుణ



మురార్జీ ప్రభుత్వ పతనానంతరం ఏర్పడ చరణ్‌సింగ్ ప్రభుత్వంలో హేమవత్ నందన్ బహుగుణ 1979 జూన్ నుంచి 1980 జనవరి వరకు మాత్రమే ఆర్థిక మంత్రిగా ఉన్నారు. తదుపరి చరణ్ సింగ ప్రభుత్వం పతనమైంది.

రామస్వామి వెంకటరామన్



1980-82 మధ్య ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆర్.వెంకట్రామన్ రెండు పర్యాయాలు బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

రాజీవ్ గాంధీ



విపి సింగ్ ప్రభుత్వం పతనమైన తరువాత 1987-88 బడ్జెట్‌ను రాజీవ్ గాంధీ అందించారు. దీంతో ప్రధానిగా వుంటూ బడ్జెట్‌ను సమర్పించిన ఒకే వంశంలో నెహ్రూ, ఇందిరలతో పాటు రాజీవ్ కూడా చేరారు.

నారాయణ్ దత్ తివారీ



విపి సింగ్ రాజీనామా అనంతరం దాదాపు ఆరునెలల పాటు ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రధాని రాజీవ్ గాంధీ నిర్వహించారు. అయితే 1987 జూలై 25న ఎన్.డి. తివారిని ఆయన కొత్త మంత్రిగా నియమించారు. తివారీ ఈ పదవిలో 1988 జూన్ వరకు కొనసాగారు.

మధు దండావతే



వి.పి సింగ్ ప్రధాని కాగానే నేషనల్ ఫ్రంట్ ప్రబుత్వంలో విత్త మంత్రిగా 1989-90లలో మధుదండవతే పనిచేసారు.

యశ్వంత్ సిన్హా



విపి సింగ్ ప్రభుత్వ పతనానంతరం చరణ్ సింగ్ నేతృత్వంలో ఏర్పడిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో నవంబర్, 1990 నుంచి 1991 జూన్ వరకు యశ్వంత్ సిన్హా ఆర్థిక మంత్రిగా కొనసాగారు. అలాగే వాజ్‌పాయ్ నేతృత్వంలో ఏర్పడ్డ ఎన్‌డిఏ ప్రభుత్వంలోనూ యశ్వంత్ సిన్హా 1998- 2002 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసారు.

వీపీ సింగ్



ఇందిరాగాంధీ మంత్రివర్గంలో వాణిజ్య మంత్రిగా పనిచేసిన విపిసింగ్ రాజీవ్ గాంధీ హయాంలలో కేంద్ర విత్తమంత్రిగా పనిచేసారు. ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలో అతను బంగారంపై పన్నులు తగ్గించడం ద్వారా, జప్తు చేసిన బంగారంలో కొంత భాగాన్ని పోలీసులకు ఇవ్వడం ద్వారా బంగారం అక్రమ రవాణాను నిరోధించాడు. అతను ఆర్థికశాఖలో ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్‌కు అసాధారణ అధికారాలనిచ్చాడు. ప్రభుత్వ నియంత్రణను తగ్గించడానికి, పన్ను మోసాలను విచారించడా నికి సింగ్ చేసిన ప్రయత్నాలు విస్తృతమైన ప్రశంసలను అందుకున్నాయి. అత్యున్నత స్థానంలో ఉన్న అనుమానిత పన్ను ఎగవేతదారులపై దాడులు చేయించడంతో తన పదవిని కోల్పోయి. రక్షణ మంత్రిగా నియమించబడ్డారు.

జశ్వంత్ సింగ్



భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో వాజ్ పాయ్ ప్రధానిగా ఏర్పడ్డ ప్రభుత్వంలో కేవలం 13 రోజుల పాటు జశ్వంత్ సింగ్ ఆపై 2002లో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో విత్త మంత్రిగా బాధ్యతలు స్వీకరించి 2004 వరకు పనిచేసారు.

పళనియప్పన్ చిదంబరం



మన దేశంలో ఉన్న ఉన్నతమైన ఆర్థికవేత్తలలో పి చిదంబరం ఒకరు. తమిళనాడు రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే చిదంబరం మన దేశ ఆర్థిక మంత్రిగా ఎనలేని సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా పనిచేసిన చిదంబరం అనేక సేవలు అందించి దేశ ఆర్థిక అభివృద్ధిలో తనవంతు కృషి చేసాడు. 1996 నుండి 1998 వరకు కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

ప్రణబ్ ముఖర్జీ



1974-75లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా, ఆ తర్వాత 1982-84 మధ్య, 2009-12 మధ్య కాలంలో ప్రణబ్ ముఖర్జీ ఆర్థిక మంత్రిగా పనిచేసారు. రాజ్యసభ సభ్యుడి హోదాలో 1982 నుంచి 85 మధ్య కాలంలో మూడు సార్లు ప్రణబ్ ముఖర్జీ బడ్జెట్‌ను అందించారు.


అరుణ్ జైట్లీ



ప్రధాని మోడీ నాయకత్వంలో ఏర్పడ్డ ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో అరుణ్ జైట్లి కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేస్తున్నారు. నాలుగు పర్యాయాలు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆయన ఈ పర్యాయం మోడీ సర్కారు చివరి బడ్జెట్‌ను అనారోగ్య కారణాల వల్ల ప్రవేశ పెట్టలేక పోయారు. ఈ బాధ్యతలు పీయుష్‌గోయల్ నిర్వహించారు.

cinema@suryaa.com
సూర్య సినిమా

వైయస్ వ్యక్తిత్వం అద్దం పట్టే యాత్ర



మమ్ముట్టి.. పరిచయం చేయక్కరలేని పేరది. దాదావు నాలుగు దశాబ్దాలుగా మలయాళ సినీ ఇండస్ట్రీలో వుంటూ 375 చిత్రాలకు పైగా నటించి ఇంకా అలుపెరగని శ్రామికునిలా పని చేస్తూ సినిమానే నా ఆశ, సినిమానే నా శ్వాస అంటూ ముందుకు దూసుకుపోతున్న జాతీయ మలయాళ నటుడు మమ్ముట్టి. తాజాగా అయన వై.యస్. రాజశేఖర్ రెడ్డి బయోపిక్ యాత్ర చిత్రంలో నటిస్తున్నారు. 70 ఎం.ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహి వి.రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశి దేవ్‌రెడ్డి సంయుక్తంగా యాత్ర చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 8న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా వై.యస్.ఆర్ పాత్రలో నటించిన సీనియర్ యాక్టర్ మమ్ముట్టి హైదరాబాద్ విచ్చేసి ప్రత్యేకంగా మీడియా వారితో ముచ్చటించారు.

– తెలుగులో సినిమా చేయడానికి నిజంగానే చాలా టైమ్ పట్టింది. దానిక్ రీజన్ ఒక్కటే. తగ్గ స్క్రిప్ట్ దొరకపోవడమే. స్క్రిప్ట్ బావుంటే ఎనీ టైమ్ సినిమా చేయడానికి రెడీ.

–పాదయాత్ర అంటే జస్ట్ వాకింగ్ కాదు. జనాల్ని కలవడం, వారి గురించి తెలుసుకోవడం. ఆ జర్నీలో ఆయన అనుభవాలు, ఎమోషనల్ ఫేజ్ మీరీ యాత్రలో చూస్తారు. వై.యస్.గారిది కంప్లీట్‌గా డిఫరెంట్ పర్సనాలిటీ. ఒకవేళ నేను ఆయనలా కనిపించే ప్రయత్నం చేసినా కుదిరేది కాదు. అందుకే ఆయన కథ, వ్యక్తిత్వాన్ని మాత్రమే ఎంచుకున్నాం. హావభావాలు కాదు.

– నేను ఈ క్యారెక్టర్‌ని ప్లే చేయడానికి పెద్దగా ఏమీ కష్టపడలేదు. మహి సినిమాకి కావాల్సినంత రీసర్చ్ చేసి, స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాడు. నేను మహి రాసుకున్నది, చెప్పిందే చేశాను. దాదావు 30, 40 ఏళ్లుగా సినిమాల్లో ఉన్నాను. సినిమాలే నా ప్రపంచం, అవే నా పొలిటిక్స్. రీసెంట్‌గా రామ్ చరణ్ 'రంగస్థలం', మహేష్ బాబు 'భరత్ అనే నేను' సినిమాలు చూశాను. యూట్యూబ్‌లో తెలుగు వీడియోస్ కూడా చూస్తుంటాను. నేను చేసే ప్రతి రోల్ నా డ్రీమ్ రోలే. నాకు తెలిసి ఏ యాక్టర్ అయినా తను కంఫర్ట్‌గా ఫీలయ్యే క్యారెక్టర్‌ని చేసుకుంటూ వెళ్ళిపోతాడు. కంఫర్ట్‌గా ఫీలయ్యేవే డ్రీమ్ రోల్స్ అనే నా ఫీలింగ్.

– నన్ను వై.యస్.ఆర్ పార్టీ నుండి ఎవరూ కలవలేదు. సినిమా బిగిన్ అయినప్పటి నుండి నేను డైరెక్టర్, ప్రొడ్యూసర్‌తో టచ్‌లో ఉన్నాను అంతే!!

స్వాభిమాన శోభిత స్వయంవద



ఆదిత్య అల్లూరి, అనికా రావు జంటగా లక్ష్మి చలన చిత్ర పతాకంపై వివేక్ వర్మ దర్శకత్వంలో రాజా దూర్వాసుల నిర్మిస్తోన్న స్వయంవద సినిమా ఫస్ట్ లుక్ ను ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. స్వయంవద సినిమా టైటిల్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా వుంటుందనుకుంటున్నాను. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెసివ్ గా ఉంది. దర్శక నిర్మాతలు ఎంతో కష్టపడి ఈ సినిమాను తెరకెక్కించారు. చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను.. అన్నారు.

చిత్ర దర్శకుడు వివేక్ వర్మ మాట్లాడుతూ,.. స్వయంవద అనేది సంస్కృత పదం. దీనికి చాలా ప్రత్యేకత ఉంది. తన గురించి తానే సర్వస్వం అనే ఓ పాత్ర గురించి సినిమాలో చెప్పబోతున్నా. ఇందులో హీరోయిన్ మొత్తం 6 గెటప్స్‌లో కనిపిస్తుంది. అన్ని గెటప్స్‌లోను డిఫరెంట్ వేరియేషన్స్ ఇస్తూ చాలా చక్కగా నటించింది అనికా రావు. హీరో ఆదిత్య అల్లూరి కొత్తవాడైనా చక్కగా నటించాడు. అందరికీ నచ్చే విధంగా కామెడీ, సస్పెన్స్, థ్రిల్లర్ గా తెరకెక్కించాం. టెక్నికల్ గాను సినిమా హైలైట్ గా ఉంటుంది అన్నారు.

నిర్మాత రాజా దూర్వాసుల మాట్లాడుతూ. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. టీజర్‌ను పిబ్రవరి10న రిలీజ్ చేస్తాము. సినిమాను మార్చిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్‌తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు!!

పాలకోవాల్లాంటి అమ్మాయిలకు గోవాలో ఏం జరిగింది?



బ్లాక్ అండ్ వైట్ పిక్చర్స్ పతాకంపై బాలు దర్శకత్వంలో ప్రొడక్షన్ నెంబర్ 1గా హిమబిందు వెలగపూడి ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. త్రిధా చౌదరి, ధన్య బాలక ష్ణ, సిద్ధీ ఇద్నాని, కోమలి ప్రసాద్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమా తొలి షెడ్యూల్ ఇటీవల పూర్తయింది. ఫిబ్రవరి రెండో వారంలో కీలక సన్నివేశాలు, పాటల, పోరాట దృశ్యాల చిత్రీకరణకు చిత్ర బృందం గోవా వెళ్లనుంది.

ఈ సందర్భంగా దర్శకుడు బాలు మాట్లాడుతూ... "మహానగరంలో నివసించే నలుగురు అమ్మాయిల కథే ఈ సినిమా. స్వతంత్ర భావాలున్న నలుగురి జీవితాల్లో ఏం జరిగిందనేది ఆసక్తికరం. జనవరిలో హైదరాబాద్ లో తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి చేశాం. ఈ నెల రెండో వారంలో గోవాలో మొదలు కానున్న సెకండ్ షెడ్యూల్‌లో రెండు పాటలు, కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నాం. నెలాఖరుకు గోవా షెడ్యూల్ పూర్తవుతుంది. మార్చిలో హైదరాబాదులో మూడో షెడ్యూల్ ప్లాన్ చేశాం. మే నెలలో చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం. వినోదాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కథానుగుణంగా వచ్చే మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి" అన్నారు!!

మార్చిలో మరో షెడ్యూల్



సూపర్ స్టార్ మహేష్ నటిస్తున్న 25వ చిత్రం మహర్షి ఇటీవలే పొల్లాచిలో ఒక షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. ఇక ఆ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. అందులో పచ్చని పొలాల మధ్య మహేష్ మీడియాతో మాట్లాడే సన్నివేశాల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దాంతో చిత్ర యూనిట్ అప్రమత్తం అయ్యి సెట్‌లోకి సెల్ ఫోన్‌లు తీసుకురాకుండా చూడాలని డిసైడ్ అయ్యారట.

ఇక ఈ చిత్రంలో మహేష్ బిజినెస్‌మేన్‌గా అలాగే రైతు పాత్రలో కూడా కనిపిస్తాడని వార్తలు వస్తున్నాయి.

దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వంశీ పైడిపల్లి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా అల్లరి నరేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. దిల్ రాజు, పివిపి, అశ్వినీదత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 25న విడుదల కానుంది!!

లైఫ్‌లో 4 లెటర్స్ ఇంపార్టెన్స్ ఏంటో తెలియాలంటే..



ఈశ్వర్‌ని హీరోగా పరిచయం చేస్తూ, తువా చక్రబోర్తి, అంకిత మహారణా హీరోయిన్స్‌గా ఆర్ రఘు రాజ్ దర్శకత్వంలో దొమ్మరాజు ఉదయ కుమార్, దొమ్మరాజు హేమలత నిర్మిస్తోన్న సరికొత్త ప్రేమ కథాచిత్రం చిత్రం 4 లెటర్స్. ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రఘురాజ్ పాత్రికేయులతో చిత్ర విశేషాలను పంచుకున్నారు.

4 లెటర్స్ మూవీ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ బ్యాగౌండ్‌లో రూపొందిన సినిమా. దీనిని ఇంజినీరింగ్ స్టూడెంట్స్‌కి అంకితం ఇస్తున్నాము. ఇంజినీరింగ్ స్టూడెంట్స్‌కి మా సినిమాలో ఒక మెసేజ్ కూడా ఉంటుంది. కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నాము. అందరికి నచ్చుతుంది. మా 4 లెటర్స్ యూత్‌కే కాదు పెద్దవాళ్ళకి కూడా తప్పకుండా నచ్చుతుంది.

వంద సంవత్సరాల సినిమా చరిత్రలో ఎవరు చేయని సాహసం మేము మా సినిమాలో చేశాం. అది థియేటర్‌లో చూసినప్పుడు మీకు అర్ధమవుతుంది. మేము ఈ చిత్రాన్ని రిచ్ లోకేషన్స్‌లో చిత్రికరించాం. బ్యాంకాక్‌లోని ప్రత్యేకమైన ప్రదేశాల్లో పాటలు షూట్ చేశాం. 75 రోజుల్లో ఫస్ట్ కాపీ రెడీ చేశాం. మేము చేసుకున్న ప్లానింగ్ షెడ్యుల్‌కి సహకరించిన దొమ్మరాజు భాస్కర్ రాజుగారికి థాంక్స్. మా సినిమాలో హీరో ఈశ్వర్, హీరోయిన్స్ తువా చక్రబోర్తి, అంకిత మహారాణలకు మొదటి సినిమా అయిన చాలా చక్కగా నటించారు. మార్కెట్‌లోకి వచ్చిన మా పాటలు మారుమ్రోగుతున్నాయి. దీనికి కారణం మా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో. అతనిచ్చిన మ్యూజిక్ సినిమాకే హైలెట్ అవుతుంది. మా చిట్టిబాబు గురించి ఎంత చెప్పినా తక్కువే. చిత్రంలోని పాటలను షూట్ చేసిన విధానం, మరియు సన్నివేశానికి తగ్గట్టు లైటింగ్ చేసి మా చిత్రాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో అతని తోడ్పాటు మరవలేనిది.

డే వన్ నుండి ఇప్పటి వరకు నేను ఏదడిగినా కాదనకుండా అన్ని సమకూర్చుతూ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా మమ్మల్ని ముందుకు నడిపిచ్చిన మా నిర్మాతలు దొమ్మరాజు ఉదయ కుమార్, దొమ్మరాజు హేమలత గార్లకు ప్రత్యేకంగా థాంక్స్ చెప్పుకుంటున్నాను!!

న్యూ ఏజ్ లవ్ స్టోరీ 20 : 20



మోహన్ మీడియా క్రియేషన్స్‌లో మోహన్ వడ్లపట్ల, మహేందర్ వడ్లపట్ల మరియు జో శర్మ, మెక్విన్ గ్రూప్ సహకారంతో వి.ఎస్ దర్శకత్వంలో వడ్లపట్ల సినిమాస్ సమర్పిస్తున్న కొత్త చిత్రం లవ్ 20-20. ఈ చిత్రం ద్వారా అరవింద్, మోహిని హీరోహీరోయిన్స్‌గా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరువుకుంటుంది.

బెంగుళూర్, నాగర్హోలే నేషనల్ పార్క్, కూర్గ్, కుషాల్ నగర్, ఊటీ, ఇడుక్కి (కేరళ) మరియు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రం షూటింగ్ జరువుకుంది. ఫిబ్రవరి1 నుండి 6 వరకు ముంబైలోని ముఖ్యప్రాంతాల్లో ప్యాచ్ వర్క్‌తో పాటుగా ఫైనల్ సాంగ్ మరియు షూటింగ్ కూడా పూర్తిచేసుకోనుంది. ఈ చిత్రం సెంథిల్ కుమార్ దర్శకత్వంలో కొత్త కథాంశంతో తెరకెక్కుతుంది. ఈ చిత్రానికి ప్రత్యేకంగా యూత్‌కి కనెక్ట్ అయ్యే విధంగా లవ్ 20-20 అనే టైటిల్ ఖరారు చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల అనంతరం ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రానికి మ్యూజిక్: సత్యన్, పాటలు: కిట్టూ విస్సాప్రగడ, సినిమాటోగ్రఫీ: సెంథిల్ కుమార్, ఎడిటింగ్: పొన్నవేల్, ఆర్ట్: ప్రభాకరన్, నిర్మాత: మోహన్ వడ్లపట్ల మరియు మహేందర్ వడ్లపట్ల, లైన్ ప్రొడ్యూసర్: వి. సాగర్, రచన, దర్శకత్వం: వి.ఎస్!!

సినిమా రంగంపై
మోడీ ప్రభుత్వం వరాలజల్లు



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ సినీ పరిశ్రమకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. వారిపై వరాలు కురిపించారు. ఇకపై సినీ పరిశ్రమ వర్గాలకు సింగిల్ విండో (ఏక గవాక్ష) ద్వారా అనుతులు జారీచేస్తామని తెలిపారు. అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదన్నారు. ఫిల్మ్ మేకర్లు ఇకపై సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని అన్నారు. ఇప్పటివరకూ విదేశీ ఫిల్మ్ మేకర్లకు మాత్రమే ఉన్న ఈ సౌకర్యాన్ని భారతీయులకూ వర్తింప జేస్తున్నామని గోయల్ పేర్కొన్నారు.

సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న పైరసీ సమస్యను నిర్మూలించేందుకు సినిమాటోగ్రఫి చట్టంలో కీలక మార్పులు తీసుకొస్తామని గోయల్ తెలిపారు. బాలీవుడ్ సహా వేర్వేరు సినీ పరిశ్రమల వల్ల వేలాది మందికి ఉపాధి లభిస్తోందని వ్యాఖ్యానించారు. తాను ఇటీవల ఓ థియేటర్‌లో యూరీ సినిమా చూశానని, అదే చిత్రాన్ని పైరసీలో చూస్తే మాత్రం ఆ కిక్కు దొరకదని గోయల్ స్పష్టం చేశారు. గతంలో సినిమా థియేటర్లపై 50 శాతం పన్ను భారం పడేదనీ, కానీ ఎన్డీయే ప్రభుత్వం దీన్ని 12 శాతానికి (జీఎస్టీ) తగ్గించిందన్నారు. కేంద్రం తాజా నిర్ణయం నేపథ్యంలో దేశంలోని సినిమా నిర్మాతలకు నగదు, సమయం భారీగా ఆదా కానున్నాయి. చిత్ర పరిశ్రమపై ప్రకటించిన వరాలపై పరిశ్రమ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి!!

నేటి రాజకీయాలను ప్రతిబింబించే నేనే ముఖ్యమంత్రి

డెబ్యూ డైరెక్టర్ మోహన్ రావిపాటి



అప్పట్లో కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసి కూడా.. ఆ విషయాన్ని వెల్లడించకుండా, పూర్వానుభవం ఏమీ లేకుండానే డైరెక్టర్ అయిపోయినట్లుగా ప్రచారం చేసుకున్నారు ఒకప్పటి సంచలన దర్శకులు రాంగోపాల్‌వర్మ. కానీ.. నిజంగానే దర్శకత్వ శాఖలో అనుభవం లేకుండా తాజాగా ఓ యువ ప్రతిభాశాలి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆ ప్రతిభాశాలి పేరు మోహన్ రావిపాటి. అతను దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రం పేరు నేనే ముఖ్యమంత్రి.

ఆలూరి క్రియేషన్స్ పతాకంపై ఆలూరి సాంబశివరావు-అట్లూరి నారాయణరావు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సూర్య సినిమాతో ముచ్చటించారు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందించి దర్శకత్వం వహించిన మోహన్ రావిపాటి.

మా స్వస్థలం ఒంగోలు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాక, కొన్ని సంవత్సరాలు బ్యాంకింగ్ సెక్టార్‌లో పనిచేశాను. అయితే చిన్నప్పట్నుంచి నాకు సినిమాలంటే మహా ఇష్టం. మా ప్రాంతానికి చెందిన టి.కృష్ణ సినిమాల ప్రభావం నాపై చాలా ఎక్కువ. ఆయనలాగే, ఎప్పటికైనా దర్శకుడు కావాలని ఉండేది.

ఒక సినిమాకి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే సమకూర్చాను. కానీ కారణాంతరాల వల్ల అది మధ్యలోనే ఆగిపోయింది. కీచక అనే సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేశాను. నా దర్శకత్వంలో రూపొందిన నేనే ముఖ్యమంత్రి ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా ఓ అవినీతిపరుడు చేసే ప్రయత్నాలను.. ఓ సమర్ధుడైన నాయకుడు ప్రజల సహకారంతో ఎలా అడ్డుకున్నాడన్నది క్లుప్తంగా కథ. నేటి రాజకీయాలకు అద్దం పట్టే ఈ పొలిటికల్ డ్రామా అన్ని వర్గాల ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది.

కమలాకర్ సినిమాటోగ్రఫి, ఫణికళ్యాణ్ మ్యూజిక్, బస్వా పైడిరెడ్డి ఎడిటింగ్‌తోపాటు ముఖ్యపాత్రధారులు శశికుమార్ రాజేంద్రన్, వాయుతనయ్, దేవిప్రసాద్, షహీన్, శుభలేఖ సుధాకర్, రామరాజు, నళినీకాంత్‌ల నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి.

ఆమధ్య నీదీ నాదీ ఒకే కథ వంటి సూపర్‌హిట్ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసిన అట్లూరి నారాయణరావు.. ఈ చిత్రాన్ని చూసి మా నిర్మాత ఆలూరి సాంబశివరావుతో జత కలిశారు.

మన తెలుగువాళ్లకు అత్యంత ప్రీతిపాత్రమైన అంశాలు రెండే రెండు.. ఒకటి సినిమాలు, రెండు రాజకీయాలు. అలాంటిది సమకాలీన రాజకీయాలపైనే ఒక సినిమా వచ్చిందంటే.. అది ఏమాత్రం బాగున్నా పట్టం కడతారు. మా సినిమా కచ్చితంగా చాలా బాగుంటుంది. రేపు రిలీజయ్యాక అందరూ ఈ సినిమా గురించి మాట్లాడుకుంటారు. చూడమని పదిమందికి చెబుతారు!!

విజయ ప్రయాణం



ప్రియాంత్ హీరోగా యామిని భాస్కర్ హీరోయిన్‌గా రమణ మొగిలి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కొత్తగా మా ప్రయాణం. ఇటీవల విడుదలైన ఈ సినిమా మంచి టాక్‌తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేసారు. ఇందులో చిత్ర బృందం పాల్గొంది.

హీరో ప్రియాంత్ మాట్లాడుతూ... జనవరి 25న కేవలం 30 థియేటర్లలో మాత్రమే మా చిత్రం రిలీజ్ చెయ్యగలిగాము. అయినా రెండవ వారం కూడా ఇంత సక్సెస్‌గా నడుస్తుందంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజు నుంచి మరికొన్ని థియేటర్లు పెంచుతున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం చాలా బాగా నచ్చింది. అందరూ ఈ చిత్రాన్ని థియేటర్స్‌కి వెళ్ళి చూసి మమ్మల్ని బ్లెస్ చెయ్యాలని కోరుకుంటున్నాను.. అన్నారు!!

గోయల్ ప్రసంగం స్టైల్ ఇది

న్యూఢిల్లీ : 'నేను ఎన్నో శాఖలు నిర్వహించాను. కాని నా గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా నన్ను ఆర్థిక శాఖ మాజీ మంత్రి అనే అంటారు'. మాజీ క్యాబినెట్ మంత్రి ఒకరు ఒకసారి ఆ విధంగా ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయెల్ తన తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు శుక్రవారం లోక్‌సభలోకి అడుగు పెట్టినప్పుడు ఆ బాధ్యత తెస్తున్న ఒత్తిడి సుస్పష్టంగా కనిపించింది. తన సహజ ధోరణిలో మందస్మిత వదనంతో అడుగు పెట్టినా సాంప్రదాయిక మర్యాదలకు ఆయన ఏమీ లోటు చేయలేదు. తన స్థానంలో ఆశీనుడు కావడానికి ముందు ఆయన భారతీయ జనతా పార్టీ సీనియర్ సభ్యులు కొందరికి పాదాభివందనం చేశారు. ఇక ప్రధాన పత్రాలతో ఒకటి గోయల్‌కు కనిపించనప్పుడు ఒకింత అలజడి రేగింది. ఆ పత్రం కోసం తన అధికారుల బృందాన్ని ఆయన సైగలతో అడగడం కనిపించింది. ఆయన అరుణ్ జైట్లీ పేరు ప్రస్తావనతో తన ప్రసంగం ప్రారంభించారు. 'ఈరోజు అరుణ్ జైట్లీ ఇక్కడ లేరని నాకు తెలుసు, జైట్లీ శీఘ్రంగా కోలుకోవాలని, దీర్ఘ ఆయురారోగ్యాలతో దేశ సేవ చేయాలని నాతో పాటు సభ ఆకాంక్షిస్తుందని నా నమ్మకం' అని గోయల్ చెప్పారు.

ఈ తరం వ్యక్తి కావడంతో గోయెల్‌ప్రసంగం ఎక్కువగా 'హింగ్లీష్'లో సాగింది. తాను వరాల ప్రకటన చేయవలసి వచ్చినప్పుడు ఆ వర్గాన్ని ఉద్దేశించి ఇంగ్లీష్ నుంచి హిందీలోకీ, హిందీ నుంచి ఇంగ్లీష్‌లోకీ ఆయన తన మారారు. ఉదాహరణకు, రైతులకు నగదు సహాయం గురించి లేదా అసంఘటిత రంగ కార్మికులకు పింఛన్ పథకం గురించి మాట్లాడినప్పుడు ఆయన ఇదే విధానం అనుసరించారు. పన్ను ప్రతిపాదనలకు సంబంధించిన ప్రసంగం రెండవ భాగం వచ్చినప్పుడు అనవాయితీ తప్పకుండా గోయల్ జాగ్రత్త పడ్డారు. 'అనవాయితీ ప్రకారం, ప్రధాన పన్ను ప్రతిపాదనలు రెగ్యులర్ బడ్జెట్‌లో జరుగుతాయి. అయినప్పటికీ, సన్నకారు పన్ను చెల్లింపుదారులు, ముఖ్యంగా మధ్య తరగతి, వేతన జీవులు, పింఛన్‌దారులు, సీనియర్ సిటిజన్‌లు తమ పన్నుల గురించి సంవత్సరం మొదట్లో వాటి గురించి స్పష్టతను కోరుకుంటారు. అందువల్ల అటువంటి వర్గం వారికి సంబంధించిన ప్రతిపాదనలను అలస్యం చేయరాదు. కనుక, ప్రస్తుత ఆదాయపు పన్ను రేట్లు 2019-2020 ఆర్థిక సంవత్సరంలో కొనసాగుతాయి. ఈ దృష్ట్యా నేను ఈ దిగువ వాటిని ప్రతిపాదిస్తున్నాను...' అని గోయల్ ప్రసంగం సాగింది. గోయల్ ఆ ప్రకటన చేసిన మరుక్షణమే సభలోని ఆయన పార్టీ సహచరులు బల్లలు మోదుతూ పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

ఎన్నికల ఫలసాయానికి ఓట్ల ఏరువాక

కిసాన్ సమ్మాన్ పథకం.. రైతుల ఖాతాల్లోకి ఏడాదికి రూ. 6 వేలు



న్యూఢిల్లీ : వ్యవసాయాధార దేశమైన భారత్‌కు రైతే వెన్నెముక. పల్లెలే పట్టు కొమ్మలు. ఇక్కడ అత్యధిక మంది ప్రజలు వ్యవసాయం, దాని అనుబంధ పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వాల కోపాలు, ప్రకృతి ప్రకోపాలు అన్నీ రైతుపైనే. కొంత కాలంగా వ్యవసాయదారుల్లో ప్రభుత్వ విధానాల పట్ల అసంతృప్తి ఉన్న మాట కాదలేని వాస్తవం. సార్వత్రిక సమరానికి సమయం సమీపిస్తున్న వేళ రైతులను ప్రసన్నం చేసుకోవడం మోదీ ప్రభుత్వం ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. బహుశా అందుకే శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు పెద్ద పీట వేశారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఓట్ల ఏరువాకకు తెర తీశారు.

రైతులకు మేలు చేసేలా బడ్జెట్ ఉండబోతోందన్న ఆర్థిక రంగ నిపుణులకు గోయెల్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. పెట్టుబడి సాయం నేరుగా రైతులకు అందించే పథకం ప్రవేశపెడితే బాగుంటుందని మోదీ సర్కార్ కొంత కాలంగా తీవ్ర కసరత్తులు చేసింది. ఇందులో భాగంగా వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను సైతం పరిశీలించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతుకూ ప్రతి పంటకూ ఎకరాకు రూ. 4000 చొప్పున వారి ఖాతాల్లో నేరుగా జమ అయ్యేలా ప్రారంభించిన రైతు బంధు పథకాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంది. దేశవ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలంటే ఎదురయ్యే లాభ నష్టాలను సైతం బేరీజు వేసింది. ఇదే రీతిలో ఒడిశా సర్కార్ అమలు చేస్తున్న కలియా (కృషక్ అసిస్టెన్స్ ఫర్ లైవ్లిహుడ్ అండ్ ఇన్‌కమ్ ఆగ్మెంటేషన్) స్కీమ్‌ను కూడా పరిశీలించింది. దీని కింద ఒక రైతు కుటుంబానికి వార్షికంగా రూ 10 వేలు చొప్పున జమ చేస్తారు. ఎంత పొలం? ఎవరెవరు హక్కుదారులు? అన్న అంశాల జోలికి పోకుండా రైతు పేరిట జమ అయిపోతుంది. కొద్దిపాటి పొలం ఉన్న వారికీ, కౌలుదారులకు కూడా వర్తించేట్టుగా దీనిని రూపొందించారు. వీటన్నింటినీ రంగరించి తాజా బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం 'ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పేరిట సరికొత్త పథకాన్ని ప్రకటించింది. 2018 డిసెంబర్ 1నుంచే ఇది అమలులోకి వచ్చినట్లు గోయల్ చెప్పారు.

ఏమిటీ పథకం

- ★ పంట సాగుకు విత్తనాలు, ఎరువులు కొనాలన్నా రైతు అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.
- ★ అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే చిన్న, సన్నకారు రైతులను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాని లక్ష్యంగా మోదీ సర్కార్ ఈ పథకాన్ని ప్రకటించింది.
- ★ రెండు అంత కన్నా తక్కువ హెక్టార్ల (5 ఎకరాలు) భూమిని సాగు చేసుకుని జీవిస్తున్న రైతు కుటుంబాలకు ఆర్థిక అండ అందించేందుకు ఈ పథకం తీసుకువచ్చారు.

ఎప్పటి నుంచి అమలు... ప్రయోజనం ఏమిటి?

- ★ 2018 డిసెంబర్ 1నుంచి ఈ పథకం వర్తింపనుంది. దీని ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6000 నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.
- ★ మొత్తం మూడు సమాన వాయిదాల్లో రూ. 2 వేలు చొప్పున ఈ మొత్తాన్ని ప్రభుత్వం రైతు ఖాతాల్లో వేస్తుంది.

ఎంత మంది లబ్ధి పొందుతారు

- ★ దేశవ్యాప్తంగా ఉన్న 12 కోట్ల మంది సన్న, చిన్నకారు రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.
- ★ తొలి విడతలో భాగంగా 2018 డిసెంబర్ 1, 2019 మార్చి 31 మధ్య కాలానికి రూ. 2 వేలు రైతుల ఖాతాలో జమ కానున్నది.
- ★ ఈ పథకం అమలుకై ఏడాదికి రూ. 75 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనున్నది.

రాష్ట్రీయ గోకుల్ మిషన్

దేశంలో గో సంపదను పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. గోకుల్ మిషన్ పేరుతో అమలులోకి రానున్న ఈ ప్రత్యేక పథకానికి రూ. 750 కోట్లు కేటాయించారు. గో ఉత్పాదకత పెంచడమే లక్ష్యంగా 'రాష్ట్రీయ కామధేన్ ఆయోగ్' ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన ఉత్తమ జాతి ఆవుల ఉత్పత్తికి కృషి చేయనున్నారు. ఆవుల సంక్షేమాన్ని కూడా రాష్ట్రీయ కామధేన్ ఆయోగ్ పర్యవేక్షించనున్నది.



ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ 76,800 కోట్లు



న్యూఢిల్లీ : మధ్యంతర బడ్జెట్‌ను ఎన్నికల సన్నాహక బడ్జెట్‌గా కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ బడ్జెట్‌లో ప్రణాళిక వ్యయం రూ 3.36 లక్షల కోట్లుగా పేర్కొన్న ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రభుత్వం వ్యయం రూ 13.3 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ప్రధానంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించిన ప్రభుత్వం ఈ రంగానికి రూ 76.800 కోట్లు కేటాయింపులు జరిపింది. పన్ను మినహాయింపులతో పట్టణ ప్రాంత ప్రజలను, వేతన జీవులను ఆకట్టుకున్న ప్రభుత్వం గ్రామీణ రంగంలో రైతులకు ఊరట ఇచ్చేలా నగదు సాయం పథకం ప్రకటించింది. ఇక ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం రూ 76800 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిన మోదీ సర్కార్ దళితులను అత్యంత వెనుకబడిన వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.

మౌలిక రంగ వసతుల కల్పనకు ప్రాధాన్యం



న్యూఢిల్లీ : రైల్వేలకు రూ. 64587 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు పీయూష్ గోయెల్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం రూ. 19 వేల కోట్లు కేటాయించామన్నారు. ప్రస్తుతం దేశంలో రోజుకు 27 కి.మీ. రహదారిని నిర్మిస్తున్నామని, ప్రపంచంలో అత్యంత వేగంగా రహదారులను నిర్మిస్తున్న దేశంగా భారత్ నిలిచిందని ఆయన తెలిపారు. కాపలాదారులు లేని రైల్వే క్రాసింగ్‌లను తొలగించామని తెలిపారు. అత్యధిక వేగంగా ప్రయాణించే 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' త్వరలో రానుందని ప్రకటించారు. సాగర్ మాల కింద పోర్టుల ద్వారా సరుకు రవాణా సులభం చేశామన్నారు. బ్రహ్మపుత్ర నది ద్వారా ఈశాన్య రాష్ట్రాలకు సరుకు రవాణా కల్పించామని తెలిపారు. సోలార్ విద్యుదుత్పత్తిలో 10 రెట్ల వృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. మిజోరాం, మేఘాలయ రాష్ట్రాలను రైల్వేతో అనుసంధానించినట్లు తెలిపారు.

ప్రజా సేవలో తిరిగి నిమగ్నం కావాలన్న పీయూష్



న్యూఢిల్లీ : శుక్రవారం ఉదయం పార్లమెంట్‌లో 2019-20 మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టేందుకు, తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తన ప్రసంగం ప్రారంభంలోనే ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీని తలచుకున్నారు. ఆయన అమెరికాలో వైద్య చికిత్స చేయించుకుంటున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని చెప్పారు. తిరిగి ఆయన ఇండియాకు చేరి ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అప్పి తన బడ్జెట్ ప్రసంగాన్ని పీయూష్ గోయల్ ప్రారంభించగా, ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేశాయి.

కేంద్ర బడ్జెట్‌పై మండిపడ్డ మన్మోహన్ సింగ్



న్యూఢిల్లీ : పార్లమెంటులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విమర్శలు గుప్పించారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ఈ బడ్జెట్ ప్రభావం చూపుతుందని మండిపడ్డారు. ఎన్నికల తాయిలాలు ఇస్తున్నట్లుగా బడ్జెట్ ఉందని, ఇది ముమ్మాటికీ ఎన్నికల బడ్జెట్ అని దుయ్యబట్టారు. రైతులకు, మధ్య తరగతి ప్రజలకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఎన్నికలపై ప్రభావం చూపుతుందని చెప్పారు.

ఇది తాత్కాలిక బడ్జెట్ కాదు ఎన్నికల తాయిలం

చిదంబరం విమర్శలు



న్యూఢిల్లీ : కేంద్రం శుక్రవారం ప్రవేశపెట్టింది తాత్కాలిక బడ్జెట్ కాదని, ఎన్నికల తాయిలమని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి చిదంబరం విమర్శించారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ఎన్నికల సమాయత్తాన్ని తలపించిందని సెటైర్లు విసిరారు. గ్రామాల్లో ఇక్కడు విద్యుదీకరణ పూర్తి స్థాయిలో జరగలేదని, పేదలకు పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధర భారంగా మారిందని, యువతకు ముద్ర రుణాలు ఆశించిన స్థాయిలో లేవని, పేదలకు మరుగుదొడ్ల పూర్తి స్థాయిలో నిర్మించలేదని అన్నారు.

నవ భారత నిర్మాణానికి 'విజన్ 2030'

న్యూఢిల్లీ : మరి పది సంవత్సరాల తరువాత పేదరికం, నిరక్షరాస్యత, పోషకాహారం లోపం, చెత్తాచెదారం వంటి ప్రస్తావన వస్తే అవి ఒకప్పుడు మన దేశంలో ఉండేవి అని చెప్పుకునే రోజులు రావాలి. ఇదే బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయెల్ చెప్పిన మాటలు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ తాత్కాలిక బడ్జెట్‌లో రైతులు, మధ్య తరగతి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసిన మోదీ ప్రభుత్వం రానున్న దశాబ్దంపైనా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టంగా చెప్పింది. 'విజన్-2030' పేరుతో నవ భారత నిర్మాణానికి ప్రమాణాలు కూడా పెట్టుకుంది. ఈ ప్రమాణాలతో 2030 నాటికి ఆధునిక, సాంకేతిక, సమానత్వ, అభివృద్ధి భారతాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొంది. రానున్న ఐదు సంవత్సరాలలో దేశ ఆర్థిక వ్యవస్థ ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని, ఆ తరువాత 8 సంవత్సరాలకు 10 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది.

విజన్ 2030 కోసం ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రమాణాలు ఇలా..

- ★ యువతకు అవకాశాలు ఇవ్వడం, స్టార్టప్ కంపెనీలు, లక్షల ఉద్యోగాల కల్పనతో డిజిటల్ భారతాన్ని నిర్మించడం
- ★ విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనాలతో దేశాన్ని కాలుష్యరహితంగా తీర్చిదిద్దడం
- ★ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి గ్రామీణ పారిశ్రామికీకరణ దిశగా చర్యలు తీసుకోవడం
- ★ నదుల శుద్ధి, ప్రతి ఒక్కరికీ సురక్షిత మంచి నీరు అందించడం, మైక్రో ఇరిగేషన్ విధానాల ద్వారా సమర్థంగా నీటి వినియోగం
- ★ సాగర మాలను విస్తృతం చేయడం
- ★ సేంద్రియ పద్ధతిలో తగినంత ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసుకోవడం
- ★ ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో 2030 నాటికి ఆరోగ్య భారతాన్ని నిర్మించడం
- ★ బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారులతో 'కనిష్ట ప్రభుత్వం గరిష్ట పాలన' దిశగా భారతాన్ని తీర్చిదిద్దడం
- ★ సులభతర జీవనాన్ని అందించడం, మౌలిక సదుపాయాలను పెంపొందించడం
- ★ 2022 నాటికి గగన్‌యాన్‌తో రోదసిలోకి దూసుకున్న భారత్‌ను ఉపగ్రహాల ప్రయోగ వేదికగా ప్రపంచానికి పరిచయం చేయడం

ఈ ప్రమాణాలతో దేశాన్ని అభివృద్ధి భారతంగా తీర్చిదిద్దుతామని గోయెల్ ఈ సందర్భంగా తెలిపారు.

ప్రసంగం ప్రారంభంలోనే అరుణ్ జైట్లీని తలచుకున్న పీయూష్ గోయెల్

అమెరికాలో వైద్య చికిత్స చేయించుకుంటున్న అరుణ్ జైట్లీ ఆయన త్వరగా కోలుకోవాలి



మూడు లక్షల కోట్లకు పెరిగిన రక్షణ బడ్జెట్



న్యూఢిల్లీ : రక్షణ శాఖకు రూ 3 లక్షల కోట్లు కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. పార్లమెంట్‌లో శుక్రవారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ సైనికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పొన్నారు. ఇప్పటికే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ కోసం రూ 35 వేల కోట్లు కేటాయించామన్నారు. సైనికులకు అలవెన్సులు, వేతన పెంపు చేపట్టామన్నారు. సైనికులే దేశానికి గర్వకారణమని, 40 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వన్ ర్యాంక్ వన్ పెన్షన్‌ను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసిందన్నారు. ప్రభుత్వం త్వరలో నేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పోర్టల్‌ను అభివృద్ధి చేస్తుందన్నారు.

రైతు బంధు పథకం తరహాలో కొత్త పథకం



న్యూఢిల్లీ : 2019-20 మధ్యంతర బడ్జెట్‌లో చిన్న, సన్నకారు రైతులకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రకటించింది. తెలంగాణలో అమలవుతున్న రైతు బంధు పథకం మాదిరి 'కిసాన్ సమ్మాన్ నిధి' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఏడాదికి రూ. 6 వేలు చొప్పున అందజేయనున్నారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో అందజేస్తారు. ఈ పథకం వల్ల 12 కోట్ల మంది రైతులు ప్రయోజనం పొందుతారని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. రైతుల ఖాతాల్లోకే నేరుగా ఈ మొత్తాన్ని జమ చేస్తామని చెప్పారు. 2018 డిసెంబర్ నుంచి ఈ పథకం అమలులోకి వస్తుందని తెలిపారు. రైతులు సంతోషంగా బతకాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

మధ్య తరగతికి మోడీ వరం

- ● ఆదాయ పన్ను పరిమితి రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంపు
- ● రూ. 6.5 లక్షల వార్షిక వేతన జీవులకూ ఊరట
- ● సేవింగ్స్‌లో పెట్టుబడులు పెడితే పన్ను నుంచి మినహాయింపు
- ● లబ్ధి పొందనున్న 3 కోట్ల మంది ఉద్యోగులు



న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నికల వేళ వేతన జీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను పరిమితిని రూ. 2.50 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇకపై రూ. 5 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు పన్నును చెల్లించాల్సిన అవ“సరం లేదని స్పష్టం చేశారు. అలాగే సంవత్సరానికి రూ. 6.5 లక్షల ఆదాయం అందుకుంటున్న వ్యక్తులు ఒకవేళ ప్రావిడెంట్ ఫండ్, ప్రభుత్వ సేవింగ్స్, ఇన్సూరెన్స్ పథకాల్లో పెట్టుబడులు పెడితే ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు వస్తుందని పేర్కొన్నారు. దీని వల్ల 3 కోట్ల మంది మధ్య తరగతి వారికి ఊరట కలుగుతుందని గోయెల్ తెలిపారు. ఉద్యోగులు, సిబ్బందికి ఈ నిర్ణయం వల్ల రూ. 18500 కోట్ల లబ్ధి చేకూరుతుంద న్నారు. కాగా, మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట ప్రకటించిన నేపథ్యంలో పార్లమెంటులో బీజేపీ సభ్యులు మోడీ... మోడీ... మోడీ అంటూ నినాదాలతో, బల్లలు చరుస్తూ హోరెత్తించారు. దీంతో ప్రధాని చిరునవ్వులు చిందించారు.

అభివృద్ధి పథంలో నడిపించే బడ్జెట్ ఇది: ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. అభివృద్ధి పథంలో నడిపించే బడ్జెట్ ఇది అని, దేశాన్ని బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ ముందడుగు అని అన్నారు. అన్ని వర్గాలకు సంతృప్తి ఇచ్చిన, వ్యవసాయ రంగంతో పాటు రైతులను పరిపుష్టం చేసే బడ్జెట్ ఇది అని చెప్పారు. ఆదాయ పన్ను పరిధి రూ. 5 లక్షలకు పెంచాలన్నది ఎన్నో ఏళ్లుగా ఉన్న ప్రజల కోరిక అని, ఆ కోరికను తమ ప్రభుత్వం నెరవేర్చబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 50 కోట్ల మందికి, స్వచ్ఛ భారత్ ద్వారా 9 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరిందని అన్నారు. ఈ బడ్జెట్ 12 కోట్ల మంది రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చిందని, మూడు కోట్ల మంది పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.

అసంఘటిత రంగ కార్మికులకూ భారీ ఊరట

న్యూఢిల్లీ : దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకూ మోడీ సర్కార్ తన మధ్యంతర బడ్జెట్‌లో భారీ ఊరట ఇచ్చింది. 'ప్రధాన్ మంత్రి శ్రమయోగి బంధన్' పేరుతో అసంఘటిత కార్మికులకు పింఛన్ పథకాన్ని కేంద్రం ప్రకటించింది. 60 ఏళ్లు నిండిన వారందరికీ ప్రతి నెల రూ. 3 వేల పింఛన్ వచ్చేలా విధంగా ఈ పథకం రూపొందించారు. ఈ పథకంలో భాగంగా నెలకు రూ. 100 చొప్పున ప్రీమియం చెల్లిస్తే 60 ఏళ్లు దాటిన తరు వాత రూ. 3 వేల పింఛన్ పొందవచ్చు. అసంఘటిత రంగంలోని 10 కోట్ల మంది కార్మికులకు ఈ పథకం వర్తింపనున్నది. ఇక ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో ఈపీఎఫ్‌ఓ సభ్యులు పెరిగారని, ఈపీఎఫ్‌ఓ బోనస్ పరిమితిని 21 వేలకు పెంచుతున్నామని గోయెల్ తెలిపారు. గ్రాట్యుటీ పరిధిని 10 లక్షల నుంచి 30 లక్షలకు పెంచారు. ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కార్మికులు, ఉద్యోగులకు అందాలని ఈ సందర్భంగా గోయల్ పేర్కొన్నారు. ఎనిమిసిఎస్ విధానంలో ప్రభుత్వ వాటాను 14 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు.

అదే విధంగా 2022 నాటికి ప్రతి ఒక్కరికి ఇళ్లు, దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 150 జిల్లాలపై ప్రత్యేక దృష్టి, దేశంలో ప్రస్తుతం 21 ఎయిమ్స్, త్వరలో హర్యానాలో 22వ ఎయిమ్స్ ఏర్పాటు, అంగన్‌వాడీ టీచర్ల జీతం 50 శాతం పెంపు, ఈఎస్ఐ పరిధి 15 వేల నుంచి 21 వేలకు పెంపు తదితర ప్రతిపాదనల ద్వారా మధ్యంతర బడ్జెట్‌లో మోడీ సర్కార్ సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసినట్లు కనిపిస్తోంది. అయితే, ఇది నాటికి నూరు పాళ్లు ఎన్నికల బడ్జెట్ అని, నాలుగు సంవత్సరాలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయని మోడీ సర్కార్, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ఈ విధంగా అన్ని వర్గాల వారికీ తాయిలాలు ప్రకటించిందని, ఇది ఎన్నికల గిమ్మిక్కు అని ప్రతిపక్షాలు కొట్టిపారేస్తున్నాయి.



నెలకు రూ. 100 కడితే జీవితాంతం రూ. 3 వేల పెన్షన్

● కార్మికులకు కొత్త పథకం ప్రకటించిన కేంద్రం ● 'ప్రధాన్ మంత్రి శ్రమయోగి మాన్ ధన్'కు శ్రీకారం ● రూ. 15 వేలు, అంత కంటే తక్కువ జీతమున్నవారే అర్హులు ● పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన గోయల్

న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. 'ప్రధాన్ మంత్రి శ్రమయోగి మాన్ ధన్' పథకం కింద అసంఘటిత రంగంలోని కార్మికులకు 60 ఏళ్లు దాటిన తరువాత నెలనెలా పెన్షన్ ఇవ్వనున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తెలిపారు. ఇందు కోసం కార్మికులు ప్రతి నెల కనీస మొత్తం కడితే సరిపోతుందన్నారు. నెలకు రూ. 15 వేల అంత కంటే తక్కువ వేతనం పొందే కార్మికులు ఇందుకు అర్హులని తెలిపారు. వారంతా 60 ఏళ్ల వయసుకు చేరుకున్న తరువాత నెలకు రూ. 3,000 పెన్షన్ అందుకుంటారని వ్యాఖ్యానించారు. ఒకవేళ 29 ఏళ్ల వయసులోని వ్యక్తి ఈ పథకంలో చేరితే నెలకు రూ.100 కడితే సరిపోతుందన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకం అమలులోకి వస్తుందని, ఇందు కోసం ఇప్పటికే రూ. 500 కోట్లు మంజూరు చేశామని ఆయన తెలియజేశారు. ఈ పథకంతో దాదాపు 10 కోట్ల మంది కార్మికులు, సిబ్బంది లబ్ధి పొందుతారని చెప్పారు.



ప్రతి వర్గానికి మేలు కలగాలన్నదే మా ఆశయం



న్యూఢిల్లీ : ప్రతి వర్గానికి మేలు కలగాలన్నదే తమ ఆశయమని కేంద్ర ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయెల్ అన్నారు. లోక్ సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం, మీడియాతో ఆయన మాట్లాడుతూ, దేశ సమగ్ర వికాసమే తమ ప్రధాని మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏటా రూ. 6 వేలు చొప్పున చెల్లించాలన్న నిర్ణయం చరిత్రాత్మక మైందని, ఈ ఆర్థిక సాయం చిన్న రైతులకు గొప్ప ఊరట అని అన్నారు. రైతుల కోసం తాము తీసుకున్న నిర్ణయం ఇంత వరకు ఎవరూ తీసుకోలేదని, ఈ పథకం ద్వారా 12.5 కోట్ల మంది రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2018 డిసెంబర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు పింఛన్ అందించే పథకం కూడా చాలా గొప్పదని, దీని ద్వారా కోట్లాది మందికి ప్రయోజనం కలుగుతుందని పీయూష్ గోయెల్ అన్నారు.

కోహ్లీసేనను ఓడించడం కష్టం : ఐసీసీ సీఈవో

ముంబయి : ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టును ఓడించడం చాలా కష్టమని ఐసీసీ సీఈవో డేవిడ్ రిచర్డ్‌సన్ అన్నారు. ప్రస్తుత టీమిండియా దుర్భేద్యంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ కోసం భారత్‌కు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ జట్లు సైతం పటిష్ఠంగా కనిపిస్తున్నాయని దేవ్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్‌లో జరిగే ఈ ప్రపంచకప్‌లో 1992లో మాదిరిగా రౌండ్ రాబిన్ పద్ధతిని అనుసరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ విజేత ఎవరో ఊహించడం కష్టం. నిజం చెప్పాలంటే భారత్ అత్యద్భుతంగా ఆడుతోంది. చాలా ఏళ్ల తర్వాత ఇంగ్లాండ్ పటిష్ఠంగా కనిపిస్తోంది. దక్షిణాఫ్రికా సైతం అదరగొడుతోంది. ఈ మధ్య కాలంలో టీమిండియాలో మెరుగుదలను చూస్తుంటే ఆ జట్టును ఓడించడం చాలా కష్టంగా అనిపిస్తోంది అని రిచర్డ్‌సన్ తెలిపారు. ఆస్ట్రేలియాలో 2020లో నిర్వహించే టీ20 ప్రపంచకప్‌లో స్నేక్ పద్ధతిని అనుసరించడంతో లీగ్ దశలో భారత్, పాక్ తలపడే అవకాశం రాలేదని దేవ్ అన్నారు. ర్యాంకుల ప్రకారం వరుసగా ఒక్కో జట్టును రెండు గ్రూపుల్లో అమర్చాల్సి వచ్చిందని పేర్కొన్నారు. బహుశా ఈ 2 జట్లు సెమీస్ లేదా ఫైనల్లో తలపడే అవకాశం ఉంటుందన్నారు.

భారత్‌లోనే ప్రపంచకప్



దుబాయ్ : ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపు లేకుంటే భారత్‌లో నిర్వహించాలనుకున్న 2021 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 వన్డే ప్రపంచకప్‌లను ఇతర దేశాలకు తరలిస్తామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)ని హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ టోర్నీలు భారత్‌లోనే జరుగుతాయని ఐసీసీ ఛీఫ్ డేవ్ రిచర్డ్సన్ స్పష్టం చేశారు. పన్ను మినహాయింపులు ప్రపంచ క్రికెట్‌కు చాలా ముఖ్యం. ఎందుకంటే ఐసీసీకి వచ్చే ప్రతి రూపాయిని మళ్లీ ఆట కోసమే ఖర్చుపెడ్తాం. ఉదాహరణకు వెస్టిండీస్ వంటి జట్లు రెవెన్యూ పొందలేవు. అలాంటి జట్లకు ఐసీసీ అండగా ఉంటుంది. ఇక భారత్‌లో నిర్వహించే టోర్నీలను ఇతర దేశాలకు తరలించే ఆలోచనలైతే లేవు. ఆ సమయానికి భారత ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపు లభిస్తోందని ఆశిస్తున్నాం. అని రిచర్డ్సన్ చెప్పుకొచ్చాడు. 2016లో జరిగిన టీ20 ప్రపంచకప్‌కు భారత ప్రభుత్వం పన్నుల రూపంలో రూ.161.32 కోట్లను వసూలు చేసింది. ప్రసారకర్తగా ఉన్న సోనీ స్పోర్ట్స్ ఈ పన్నులను చెల్లించాకే, మిగిలిన మొత్తాన్ని ఐసీసీకి అందించింది. దీంతో తమకు జరిగిన నష్టాన్ని బీసీసీఐ భర్తీ చేయాలని ఐసీసీ డిమాండ్ చేసింది. ఈనేపథ్యంలోనే తమ నష్టాన్ని చెల్లించకపోతే.. భారత్‌లో జరిగే మెగాటోర్నీలను ఇతర దేశాలకు తరలిస్తామని హెచ్చరించింది.

అందుకే ఒకే గ్రూప్‌లో లేవు

ఐసీసీ ఇటీవల ప్రకటించిన 2020 టీ20 ప్రపంచకప్ షెడ్యూల్‌పై భారత్–పాకిస్తాన్ అభిమానులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రపంచ కప్‌లో దాయాదుల పోరు అంటే అభిమానులకు ఎప్పుడైనా పండగే. అలాంటి ఈ షెడ్యూల్ లీగ్ దశలో భారత్–పాక్‌ల మధ్య పోరు లేదు. ఇరు జట్లు వేర్వేరు గ్రూప్‌ల్లో ఉండటమే దీనికి కారణం. అయితే దీనిపై కూడా రిచర్డ్సన్ వివరణ ఇచ్చారు. ఈ గ్రూప్‌లను ఐసీసీ ర్యాంకుల ఆధారంగా నిర్ణయించామని అందుకే భారత్–పాక్‌లు ఒకే గ్రూప్ లేవని స్పష్టం చేశాడు. ఇరు జట్లు సెమీఫైనల్స్ లేదా ఫైనల్స్‌లో తలపడే అవకాశం తప్ప మరో మార్గం లేదన్నారు. మేం జట్ల ర్యాంకుల ఆధారంగా విశ్వసనీయతతో గ్రూప్‌లను విభజించాం. ప్రస్తుత టీ20 ర్యాంకింగ్స్‌లో పాక్ తొలి స్థానంలో, భారత్ రెండో స్థానంలో ఉంది. మా విశ్వసనీయతను పక్కన పెట్టి ఇరుజట్లను ఒకే గ్రూప్‌లో ఆడించలేం. ఇరు జట్లు సెమీస్, ఫైనల్లో తలపడతాయని ఆశిస్తున్నా అని చెప్పుకొచ్చాడు.



ఆఖరి వన్డేలో భారత్ ఓటమి



- న్యూజిలాండ్ మహిళలకు దక్కిన అలవోక విజయం
- అయినా సిరీస్ కైవసం చేసుకున్న భారత వనితలు

హామిల్టన్ : న్యూజిలాండ్ మహిళల క్రికెట్ జట్టు ఆఖరి వన్డేలో టీమిండియాపై ఆలవోక విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మిథాలీ సేన క్లీన్‌స్వీప్ చేయకుండా కివీస్ జట్టు విజయవంతంగా అడ్డుకుంది. చివరి వన్డేలో ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన కివీస్ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో అంతరాన్ని తగ్గించింది. ఇక ఇప్పటికే వన్డే సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా చివరి వన్డేలో అన్ని విభాగాల్లో పూర్తిగా విఫలమైంది. దీంతో టీమిండియా నిర్దేశించిన 150 పరుగుల సునాయస లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 29.2 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తి చేసింది. కివీస్ స్టార్ బ్యాటర్ సజై బేట్స్ (57; 64 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్సర్), సారథి సాటర్త్‌వెయిట్ (66 నాటౌట్; 74 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్సర్)లు అర్ధసెంచరీలు సాధించి విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక చివరి వన్డేలో టీమిండియాను స్వల్పస్కోర్‌కే కట్టడి చేయడంతో కీలకపాత్ర పోషించిన కివీస్ బౌలర్ పీటర్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. సిరీస్‌లో విశేషంగా రాణించిన స్మృతి మంధనాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు గెలుచుకున్నారు. అంతకముందు కివీస్ బౌలర్ అన్నా పీటర్సన్ (4/21) ధాటికి భారత జట్టు 149 పరుగులకే ఆలౌటైంది.

పిచ్ బౌలింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో టాస్ గెలిచిన కివీస్ సారథి ఏ మాత్రం ఆలోచించకుండా బౌలింగ్‌ను ఎంచుకుంది. తొలి రెండు వన్డేల్లో అదరొట్టిన స్మృతి మంధన (1), రోడ్రిగ్స్ (12), మిథాలీ (9)లు ఈ మ్యాచ్‌లో పూర్తిగా విఫలమయ్యారు. దీంతో 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. ఈ క్రమంలో దీప్తి శర్మ, హర్మన్ ప్రీత్ కౌర్ లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. నాలుగో వికెట్‌కు 48 పరుగులు జోడించిన అనంతరం హర్మన్‌ను పీటర్సన్ పెవిలియన్‌కు చేర్చింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. జట్టును దీప్తి శర్మ ఆదుకునే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఆర్ధసెంచరీ పూర్తి చేసుకున్న అనంతరం దీప్తి శర్మ (52)కూడా పీటర్సన్ బౌలింగ్‌లోనే వెనుదిరిగింది. చివర్లో హేమలత (13), గోస్వామి (12)లు రాణించడంతో టీమిండియా గౌరవప్రదమైన స్కోర్‌ను సాధించగలిగింది. కివీస్ బౌలర్లలో పీటర్సన్ నాలుగు, లీ తహుహు మూడు వికెట్లతో టీమిండియా పతనాన్ని శాసించారు.

మిథాలీ డబుల్ సెంచరీ

200 వన్డేలు ఆడిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు

ప్రపంచ మహిళా క్రికెట్‌లో మిథాలీ రాజ్ మకుటం లేని మహారాణిగా ఎదిగిన విషయం తెలిసిందే. ఇప్పటికే మహిళల క్రికెట్‌లో ఎన్నో రికార్డులను తిరగరాసిన మిథాలీ.. తాజాగా తన ఖాతాలో మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 200 వన్డేలు ఆడిన తొలి క్రికెటర్‌గా మిథాలీ రాజ్ ప్రపంచ రికార్డును సృషించారు. శుక్రవారం న్యూజిలాండ్‌తో జరిగి న మూడో వన్డేలో బరిలోకి దిగడంతో ఈ మైలురాయిని అందుకుంది.



హైదరాబాద్‌కు చెందిన మిథాలీ 1999లో ఐర్లాండ్‌తో తొలి వన్డే ద్వారా తన క్రికెట్ ప్రస్థానాన్ని ప్రారంభించింది. 19 ఏళ్ల వయస్సులోనే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన మిథాలీ తన 20 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో రికార్డులను సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు 200 వన్డేలు ఆడిన ఆమె 51.66 సగటుతో 6,622 పరుగులు చేసి మహిళల క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన, అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో మ్యాచ్ అనంతరం తన మిథాలీ మాట్లాడుతూ.. భారత్ తరఫున 200 వన్డేలు ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన 20 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో ఒడిదొడుకులు, మరెన్నో మార్పులను చూశానని తన అనుభవాన్ని పంచుకున్నారు. కాగా ఇప్పటి వరకు భారత్ 263 వన్డే మ్యాచ్‌లు ఆడగా దానిలో 200 మ్యాచ్‌ల్లో మిథాలీ ప్రాతినిథ్యం ఉండటం విశేషం. ఈ సందర్భంగా బీసీసీఐ, పలువురు క్రికెటర్లును ఆమెను అభినందించారు.

సంక్షోభం దిశగా శ్రీలంక క్రికెట్

ప్రపంచకప్ లీగ్ దశలో వెనుదిరిగినా ఆశ్చర్యం లేదు : రణతుంగ



కొలంబో : శ్రీలంక క్రికెట్ సంక్షోభం దిశగా పయనిస్తోంది! ఆటగాళ్లలో బ్యాఎంద స్ఫూర్తి కొరవడింది. బోర్డు సభ్యుల్లో అవినీతి ఎక్కువైంది. మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణాలు, అనుమానాలతో ఐసీసీ వరుసగా దర్యాప్తులు నిర్వహిస్తోంది. క్రికెటర్లు బాహాటంగానే ఒకరినొకరు విమర్శించుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వన్డే ప్రపంచకప్ కోసం మేలో ఇంగ్లాండ్ వెళ్తున్న లంక ఘోర పరాభవాన్ని ఎదుర్కోనుందని మాజీ సారథి అర్జున రణతుంగ హెచ్చరించారు. బోర్డులో అవినీతి జరుగుతోంది. ఆటగాళ్లలో స్ఫూర్తి కొరవడింది. ఒకరినొకరు బాహాటంగా తిట్టుకుంటున్నారు. అని రణతుంగ అన్నారు. ప్రస్తుతం జట్టు ఘోర ప్రదర్శనలకు జాతీయ క్రికెట్ బోర్డు, కొంతమంది ఆటగాళ్లే కారణమని ఆయన తెలిపారు. ఆటగాళ్లలో క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ చూస్తుంటే ప్రపంచకప్ లీగ్‌దశలోనే శ్రీలంక వెనుదిరిగి వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏదేమైనప్పటికీ జట్టులో ప్రేరణ పెంపొందించి మానసికంగా బలవంతులను మార్చేందుకు శిక్షణ ఇవ్వాలని రణతుంగ సూచించారు. కొంతమంది ఆటగాళ్లు దేశం కోసం కాకుండా వ్యక్తిగత లాభం కోసం ఆడుతున్నారని విమర్శించారు. వారిని వెంటనే తరిమేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీలంక టీ20 సారథి లసిత్ మలింగ, తాత్కాలిక సారథి తిసారీ పెరీరా సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నారు. లంక బోర్డు వీరిని హెచ్చరించినా మారకపోవడం గమనార్హం. ప్రస్తుతం శ్రీలంక రవాణా శాఖ మంత్రిగా పనిచేస్తున్న రణతుంగ క్రికెట్ బోర్డులో పగ్గాలు చేపట్టాలని పట్టుదలతో ఉన్నారు.

ప్రపంచకప్ భారత్‌దేనన్న ఐసీసీ సీఈవో



ముంబై : త్వరలో జరగనున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్‌ను కోహ్లీ సేన ఎగరేసుకుపోవడం ఖాయమని ఐసీసీ సీఈవో డేవిడ్ రిచర్డ్‌సన్ అన్నారు. భారత జట్టు ప్రస్తుతం దుర్భేద్యంగా కనిపిస్తోందని, దానిని ఓడించడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. అయితే, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు కూడా పటిష్టంగా కనిపిస్తున్నట్టు చెప్పారు. ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ కోసం భారత్ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. నిజానికి ప్రపంచకప్ విజేత ఎవరో చెప్పడం కష్టమని పేర్కొన్న ఆయన... భారత జట్టు మాత్రం అద్భుతంగా ఆడుతోందని ప్రశంసించారు. చాలా కాలం తర్వాత ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్లు కూడా బాగా ఆడుతున్నాయన్నారు. భారత జట్టు ఇటీవల ఆడుతున్న తీరు చూస్తుంటే ఆ జట్టును ఓడించడం చాలా కష్టమని అనిపిస్తోందని డేవిడ్ అన్నారు.

డ్రాతో ముగిసిన భారత్-స్పెయిన్ హాకీ మ్యాచ్



ముర్సియా (స్పెయిన్) : తమకంటే మెరుగైన ర్యాంక్ ఉన్న స్పెయిన్ జట్టుపై వారి దేశంలోనే సిరీస్ గెలిచే అవకాశాన్ని భారత మహిళల జట్టు చేజార్చుకుంది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ భారత్ 11తో ముగించింది. సిరీస్‌లోని చివరిదైన నాలుగో మ్యాచ్ 22తో డ్రా అయ్యింది. ఆట 8వ నిమిషంలో దీప్ ఎక్కా గోల్‌తో భారత్ 10తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం 26వ నిమిషంలో నవనీత్ కౌర్ గోల్‌తో భారత ఆధిక్యం 20కు చేరింది. అయితే మూడో క్వార్టర్‌లో భారత్ నాలుగు నిమిషాల తేడాలో రెండు గోల్స్ సమర్పించుకుంది. ప్రపంచ ఏడో ర్యాంకర్ స్పెయిన్ జట్టు తరఫున 35వ నిమిషంలో లూసియా జెమినెజ్... 39వ నిమిషంలో క్లారా వైకార్ట్ ఒక్కో గోల్ చేసి స్కోరును 22తో సమం చేశారు. ఆ తర్వాత రెండు జట్లు మరో గోల్ చేసేందుకు యత్నించినా సఫలం కాలేకపోయాయి. తొలి మ్యాచ్‌లో భారత్ 23తో ఓడిపోగా... రెండో మ్యాచ్ 11తో డ్రా అయ్యింది. మూడో మ్యాచ్‌లో భారత్ 52తో గెలిచిన విషయం తెలిసిందే.

అనుష్క కళ్లలోకి కళ్లు పెట్టి...

వైరల్ అవుతున్న విరుష్క జోడీ ఫొటో



హామిల్టన్ : న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో చివరి రెండు వన్డేలు, టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటున్న టీమిండియా సారథి విరాట్ కోహ్లీ శుక్రవారం సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ ఫొటో తెగ వైరల్ అవుతోంది. భార్య అనుష్క శర్మ కళ్లలోకి కళ్లు పెట్టి చూస్తున్న ఈ ఫొటోపై కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. నెటిజన్లు పోటీ పడి మరీ కామెంట్లు పెడుతున్నారు. ఈ ఫొటోలో కోహ్లీ– అనుష్క ఒకరినొకరు ఆరాధనా భావంతో చూసుకుంటూ ప్రేమను ఆస్వాదిస్తున్నారు. కాగా, విరాట్ కోహ్లీ విశ్రాంతితో జట్టు పగ్గాలను రోహిత్ శర్మ చేపట్టాడు. రోహిత్ సారథ్యంలో గురువారం కివీస్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ట్రెంట్ బౌల్ట్ దెబ్బకు భారత్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

కేఎల్ రాహుల్ డకౌట్‌పై స్పందించిన ద్రవిడ్

తిరువనంతపురం : ఇంగ్లండ్ లయన్స్ జట్టుతో జరిగిన ఐదో వన్డేలో ఇండియా–ఎ జట్టు ఆటగాడు కేఎల్ రాహుల్ గోల్డెన్ డక్ అవడంపై కోచ్ రాహుల్ ద్రవిడ్ స్పందించాడు. రాహుల్ ఫామ్‌పై మరీ అంతగా ఆలోచించాల్సిన పనిలేదన్నాడు. అతడో నాణ్యమైన ఆటగాడని, అతడిలో కావాల్సినంత సామర్థ్యముందని అన్నాడు. అతడు ఇప్పటికే తానేంటో నిరూపించుకున్నాడని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో ఆడిన మూడు వన్డేల్లో రాహుల్ 55 పరుగులు మాత్రమే చేశాడు. ఇటీవల ఓ టీవీషోలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై క్రికెట్ పాలకమండలి నిషేధం విధించింది. అయితే, ఆ తర్వాత బీసీసీఐ అభ్యర్థనతో నిషేధాన్ని ఎత్తివేసింది. నిషేధం ఎత్తివేయడంతో హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్ వెళ్లి భారత జట్టుతో కలవగా, కేఎల్ రాహుల్ ఇంగ్లండ్ లయన్స్‌తో ఆడుతున్నాడు. కాగా, ఇప్పటి వరకు మూడు వన్డేలు ఆడిన రాహుల్ వరుసగా 13, 42, 0 పరుగులు చేశాడు. రాహుల్ గోల్డెన్ డక్‌పై ద్రవిడ్ మాట్లాడుతూ... అతడికి అండగా నిలిచాడు. రాహుల్ ఫామ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. టీ20, వన్డే, టెస్టు.. ఇలా మూడు ఫార్మాట్లలోనూ రాహుల్ సెంచరీ చేశాడని, చాలామందికి ఇది సాధ్యం కాలేదని ద్రవిడ్ పేర్కొన్నాడు. అతడి ఫామ్ విషయంలో తానేమీ ఆందోళన చెందడం లేదని ఇండియా–ఎ కోచ్ ద్రవిడ్ తేల్చి చెప్పాడు.


క్రీడా పద్దుపై కేంద్రం మక్కువ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఈ సారి క్రీడా పద్దుపై కాస్త కనికరం చూపించింది. 2019–2020కిగాను రూ. 214.20 కోట్లను అదనంగా కేటాయించింది. క్రీడాకారులకు ప్రోత్సాహకాలను పెంచింది. కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్రీడలకు రూ.2216.92 కోట్లు కేటాయించారు. గతేడాది ఇది 2002.72 కోట్లు కావడం గమనార్హం. దీనివల్ల భారత క్రీడా ప్రాధికార కేంద్రాలు (సాయ్), జాతీయ క్రీడా అభివృద్ధి నిధి (ఎన్‌ఎస్‌డీఫ్)కి కేటాయింపులు పెరిగాయి. శాయ్‌కి అదనంగా రూ.55 కోట్లు కేటాయించారు. దీంతో ఈ పద్దు రూ.395 కోట్ల నుంచి రూ.450 కోట్లకు పెరిగింది. ఎన్‌డీఎస్‌ఎఫ్‌కు కేటాయింపులు రూ.2 కోట్ల నుంచి రూ.70 కోట్లకు పెంచారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలను రూ.63 కోట్ల నుంచి రూ.89 కోట్లకు పెంచారు. జాతీయ క్రీడా సమాఖ్య కేటాయింపుల్లో మార్పులేమీ లేవు. రూ.245 కోట్ల నుంచి రూ.245.13 కోట్లకు సరిపెట్టారు. క్రీడాకారులకు పురస్కారాలు ఇచ్చేందుకు అదనంగా రూ.94.07 కోట్లను ప్రకటించారు. ఈ పద్దు రూ.316.93 కోట్ల నుంచి రూ.411 కోట్లకు పెరిగింది. ఖేలో ఇండియా పద్దు సైతం రూ.50 కోట్లు పెరిగి రూ.601 కోట్లకు చేరింది.

క్రికెటర్లు ఏమైనా స్కూలు పిల్లలా?

ఐసీసీపై మండిపడిన పాక్ క్రికెట్ బోర్డు



ఇస్లామాబాద్ : దక్షిణాఫ్రికా క్రికెటర్ ఆండిలే పెహ్లుక్వాయోపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌పై ఐసీసీ నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ విధించడాన్ని పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా తప్పుబట్టింది. సర్ఫరాజ్ విషయంలో ఐసీసీ అతి చేసినట్టు అనిపిస్తోందని పీసీబీ చైర్మన్ ఇషాన్ మణి అభిప్రాయపడ్డాడు. తప్పు చేసినట్టు సర్ఫరాజ్ అంగీకరించాడని, పెహ్లుక్వాయోను వ్యక్తిగతంగా కలిసి మరీ క్షమాపణ చెప్పాడని గుర్తు చేశాడు. అయినప్పటికీ సర్ఫరాజ్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం విధించడంలో అర్థం లేదని విమర్శించాడు. ఐసీసీ అనాలోచిత చర్యకు ఇది నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. వివాదాస్పద వ్యాఖ్యలపై సర్ఫరాజ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడని, దానిని అందరూ అంగీకరించారని మణి అన్నాడు. సర్ఫరాజ్ వ్యాఖ్యలతో పెహ్లుక్వాయో బాధపడ్డాడని ఐసీసీ భ్రమించి వివాదం మధ్యలో తలదూర్చిందని మండిపడ్డాడు. పరిస్థితులు చక్కబడుతున్న తరుణంలో ఐసీసీ మధ్యలో దూరి సస్పెన్షన్ వేటు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్రికెటర్లు ఏమీ స్కూలు పిల్లలు కాదన్న విషయాన్ని ఐసీసీ గుర్తు పెట్టుకుంటే మంచిదని మణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·